శ్రీరామా.

పీఠిక

ఈ చూడామణి నాపదునెనిమిదవ నాటకము. నన్నుఁ బోషించుచున్న శ్రీపీఠికాపురాస్థానమహారాజావారు దీని నచ్చువేయించిరి. వారికి, వారికుటుంబమునకు భగవంతుఁడు సర్వశ్రేయముల నిచ్చుఁగాక.

నామిత్రులగు బ్రహ్మశ్రీ కూచి నరసింహముగారు దీనికి నాందీప్రస్తావనలను వ్రాసి యిచ్చినారు. ఆయన కనేక నమస్కారము లర్పించుచున్నాను.

పా॥ లక్ష్మీనరసింహరావు.



ఇందు వచ్చు పాత్రములు



పురుషులు.

వినయాదిత్యుడు—కాశ్మీరాధిపతి.

ఉద్భటభట్టు—సేనాధ్యక్షుఁడు.

దామోదరశర్మ—మంత్రి.



జగన్నాథుఁడు సీతారాముఁడు వికటుఁడు వామనుఁడు రాముఁడు లక్ష్మణుఁడు	విష్కంభమున వచ్చువారు.

భటులు.

స్త్రీలు.

పద్మావతి—స్త్రీరాజ్యమునకు రాణి.

మందాకిని—మంత్రి.

దుర్గ—సేనానాయిక.

చపల—దాసి.

శ్రీరామ

చూడామణి.

నాంది.

శా. స్త్రీపుంసవ్యవహారకారణవపు । శ్చేదస్థితి న్దాఁటి త
ద్వ్యాపారోత్కరకారకం బగు మనః । ప్రాకారముం దాఁటి చి
ద్రూపుండై యుభయప్రబోధనచణ । ప్రోద్దాముఁడౌ నీశ్వరుం
డాపాదించుత మీకు నిత్యశుభసౌ । ఖ్యానందసందోహముల్.

(నాంద్యంతమందు)

సూత్రధారుఁడు— బావా! పారిపార్శ్వకా!

పారి— (ప్రవేశించి) ఏమి సెలవు?

సూ— నాటకము ప్రదర్శనమునకు సిద్ధముగ నున్నదా?

పా— ఆధునికకవివరేణ్యుఁడగు పానుగంటి లక్ష్మీనరసింహారావు పంతులుగారి పదునెనిమిదవ నాటకమైన చూడామణియా?

సూ— ఔను.

— ప్రదర్శనోన్ముఖమై యున్నది. కథ యాయనదేనా?

సూ— పేరికిఁ గల్హణపండితునిది యథార్థముగాఁ గవిది.

పా— అనఁగా—

సూ— కల్హణపండితకృతరాజతరంగిణిలోని స్వల్పకథాంశముఁ గొని దానిని స్వబుద్ధిచే విపులీకరించి ప్రశస్తమైనగాఁ జేసినాఁడు. కథమాట యడిగితి వేల?

పా—ఏమియు లేదు కాని—

సీ. పద్మావతీదేవి । పృథ్వీమతల్లిక
మందాకినీకాంత । మంత్రిమాళి
చాకచక్యోజ్జ్వల । చపల సేవకురాలు
సేనాని దుర్గాఖ్య । చిగురుఁబోఁడి
ప్రాచీనపౌరస్త్య । రమ్యనామంబుల
నెనసి స్త్రీపాత్రంబు । లిందు బావ!
చతురుపాయాన్విత । శౌర్యసాహసములఁ
బ్రస్తుత పాశ్చాత్య । వనితల తలఁ

గీ. దన్నుచున్నారు వీరిచే । తలను గాంచి
పౌరుషము పురుషుల దని । పలుకు నెవఁడు?
శ్మశ్రుహీనతమాత్రాన । మగువ నబల
తన్వి యన నింక నేకవి । తాను వ్రాయు?

సూ—ఇదియా నీ కానికిఁ గారణము. పౌరుషలక్షణము ప్రాచీనప్రాచ్యవనితలది కాదని నీ వెట్లు చెప్పఁగలవు? రాజస్థానకథావళి చదువలేదా? అందెందఱు హైందవవీరకాంతామణులు స్వమానస్వదేశరక్షణార్థము ప్రాణత్యాగముఁ జేసికొనినట్లు చెప్పఁబడియున్నదో యెఱుఁగుదువా?

సీ. శౌర్యధర్మము మగవారి । సొమ్మటంచు
నల్ల పాశ్చాత్యవనితల । ముల్లె యంచుఁ
జెప్పఁ జనదందు హైందవ । స్త్రీలయందు
వారి మించిన కాంత లు । న్నారు బావ!

దేహపుష్టిఁ బట్టి । ధీరత్వ ముండదు
మనసుఁ బట్టి యట్టి । మహితగుణము
లుండుఁ జూడు పెద్ద । కొండంత యేనుఁగు
లొంగిపోవు చిన్న । సింగమునకు.

ఉ. మాయలు పన్ని యెట్టిమతిమంతుల నైనను మోసపుచ్చి గో
మాయువుఁ జీయను న్నదటి । మంచి యొనర్చి పరోపకారము
ల్సేయఁగఁ దాను-గంకణముఁ । జేతిని గట్టిన నంతరాయము ల్
వేయును గోటఁ జిమ్మి నెఱి । వేర్చుకొనుం బని మేరుధీరమై.

పా—సత్యమే. వృద్ధుఁడైనను గవి యీ ప్రపంచసత్యమును తన నాటకములోఁ జక్కగాఁ జిత్రీకరించినాఁడు.

సూ—'వృద్ధుఁడైనను' అనెదవేమి? 'వృద్ధుఁడౌటచు' అనుము.

గీ. ఒగరు పులుసు విఱిగి । యురుమధురం బగు
భక్ష్యమైన కాయ । పండుకొలఁది
కవి కవితయు నట్లె । క్రమముగా హృద్యతఁ
గాంచు వృద్ధివయసు । గడుచుకొలఁది.

పా—ఔను బావా! చూడామణి యని పేరు పెట్టిరిగదా- ఆపేరు సార్థకముఁ జేయునది యందలి యేపాత్రము?

సూ—బుద్ధిశాలినివి అదినీవే నిర్ధారణఁజేయఁ బ్రయత్నింపఁగూడదా?

పా—సీ. విజితేంద్రియుం డైన । వినయభాస్కరుఁ డేమొ?

సూ— పరరాష్ట్ర జయతృష్ణ । పాలఁబడియె

పా— నుద్భట భట్టడా । మోదరశర్మలో?

సూ— చెలువల వలలలోఁ । జిక్కిచెడిరి

పా— మందాకినీమంత్రి । మాట యేమందువో?

సూ— పసఁడైన మగమంత్రి । మరగి చసియె

పా— భీరు దుర్గను నేను । బేర్కొనఁ జపలయొ?

సూ— స్వచ్ఛానురాగవా । చాలయయ్యె

పా—గీ. నింకఁ దెలిసెను జుమీ నిష్క । లంకసత్య
శీల పద్మావతీరాజ్ఞి । స్త్రీలలామ
దివ్యనిస్తులశౌర్యయే । తెచ్చెఁ బేరు

సూ— నిజము ముమ్మాటి కీమాట । నిజము నిజము.

పా—అదిగో- మందాకినిమున్నగువారితోఁ బద్మావతీదేవి వచ్చుచు న్నట్లున్నది. మన మిఁకఁ బోవుదము రమ్ము.

(ఇద్దఱు నిష్క్రమింతురు.)



మాద్యాప్మతి

ప్రథమాంకము



ప్రవేశము:—స్త్రీరాజ్యమునఁ గోట.

[ప్రవేశము:—మందాకిని, దుర్గ.]

మందా—దుర్గా! సేనాధినాయికా! ఈ స్త్రీరాజ్యమునకు వినయాదిత్యునివలనఁ బ్రమాదము కలుగునేమో కదా!

దుర్గ—ప్రధానాగ్రణీ! వినయాదిత్యుఁడు సర్వవిధములఁ బితామహుఁడగు లలితాదిత్యుని బోలినవాఁడు. అతఁడు చేసినట్లే యీతఁడుకూడ దిగ్విజయ మొనర్చుచున్నాఁడు. ఈ ధాటి మనరాజ్యమునకుఁగూడ రావచ్చును. వచ్చినపిమ్మట నేమగునో వేఱ చెప్పనేల ?

మందా—రావచ్చును గాదు రానేవచ్చినది. వినయాదిత్యునియొద్దనుండి దూతని సభాపతియు, విద్వాంసుఁడును నగు నుద్భటభట్టుఁ డనునాతఁడు రాయబారిగా వచ్చియున్నాఁడు. ఆతని నుచితరీతిని గౌరవించి కేశవస్వామియాలయసత్రమున విడియించి రాణిగారిదర్శనము చేయింతునని చెప్పివచ్చితిని.

దుర్గ—మందాకినీ! ఈపండితుఁ డిప్పుడు వచ్చినంతమాత్రమున వినయాదిత్యుఁడు మనరాజ్యముపై దాడివెడలునని యెట్లు చెప్పవచ్చును ?

మందా—ఆ పండితునివలననే కొంత సూచనగా వింటిని.

దుర్గ—అట్లయైన మన మింక యుద్ధమునకు సిద్ధముగా నుండవలసి నట్లే తోఁచుచున్నది.

మందా—అది మహారాజ్ఞియాజ్ఞను బట్టియుండును గాదా ?

[నేపథ్యమున] జయా! ప్రమదాశిరోమణికి- జయా! జయా పద్మావతీరాజ్ఞీమణికీ జయా!

మందా—(లేచి) రాణిగారు వచ్చుచున్నారు

[పద్మావతియు, దాసి చపలయుఁ బ్రవేశింతురు.]

దుర్గ—(లేచి) ప్రభుశిఖామణీ! నమస్కారము.

పద్మా—కళ్యాణమస్తు.

మందా—అమ్మా! నమస్కారము.

పద్మా—(కూరుచుండి) కళ్యాణమస్తు- మీరిద్దఱుఁ గూరుచుండుఁడు. చపలా! నీవు లోనికిఁబొమ్ము. (చపలపోవును.) మంత్రీ! నీవు- అదేమి? నీమొగమునం దేదియో సందేహమో తొట్రుపాటో పొడకట్టుచున్నదేల? సేనానీ! నీమొగము వెలవెలలాడు చున్న దెందుచేత?

మందా—అమ్మా! వినయాదిత్యమహారాజు మనపై దాడివెడలునని తెలియుచున్నది. ఆతనిరాయబారి వచ్చి యేలినవారిదర్శన మపేక్షించుచున్నాఁడు.

పద్మా—సెబాస్! అంతకంటె మనకుఁ గావలసిన దేమి? ఇందులకై మనము మహోత్సాహ మొందవలసియుండఁగా— అయ్యయ్యో! ఇట్లు త్రొక్కులాడుచున్నారా? ఇట్లలజడి నందుచున్నారా? తప్పు కాదా?

దుర్గ—అమ్మా! వినయాదిత్యచక్రవర్తి మహాశౌర్యసంపన్నుఁడు. సపాదలక్షరథములకధికారి,

పద్మా — అందుచే మఱింత మంచిది. నీవనినట్లాతఁడు మహాసత్త్వసంపన్నుఁడే యైనచో నాతఁడు మనకెదురై పోరాడుట మన మహాభాగ్యము కాదా! లేడిపిల్లపైఁ బడఁబోవు సింహమును మెచ్చుకొందురా? సింహమున కెదుట నిల్చు లేడిపిల్లను బళీ యందురా? ప్రబలశౌర్యసంపన్నుఁడైన శత్రుఁడు దారసించినప్పుడే మనఘనత కాని మనచుట్టుప్రక్కలనున్న యెడారులలోని కొండదొరల నెందఱిఁ జంపినను మనకు ఘనతయేమున్నది? అదిగాక, ఆతఁడు మహాశౌర్యసంపన్నుఁడని నీవంటివి. ఏమీ? ఆతఁడొక్కఁడే ప్రపంచమున శూరుఁడా? జగత్తంతయు గొడ్డుపోయెనా? శూరత్వ మొకనిసొమ్మా? అవసరమును బట్టి శౌర్యము — అంతకంటె నేమున్నది? మయూర మెంత స్వల్పమగుపక్షి. అది తప్పించుకొనుట కవకాశము లేని చోటఁ దానిని సృష్టి కధికారియైన మనుజుఁ డెదుర్కొననీ. అది యాతనికనులు పీకివేయునో లేదో? అంతవఱకెందులకు — నీకాలిత్రొక్కును సహింపలేని గండుచీమ నిన్నెదుర్కొని పీకి పేయదా? దానిశౌర్యము ముందు నీశౌర్యము హెచ్చని నీవు చెప్పఁగలవా? శౌర్యప్రకటనమునఁ బెద్దపులి ఝాంకార మెట్టిదో దోమహుంకారముకూడ నట్టిదే సుమా.

సుందా — అమ్మా! అంతవఱకు సత్యమే కాని సృష్టిలోఁ బెద్దజంతువుచేఁ జిన్నజంతువు చచ్చినట్లు మన మావినయాదిత్యునిచే —

పద్మా — హే! హే! చావునకా జడియుచుంటివా? చావనివా రెవ్వరైన నున్నట్లు నీవు వినియుంటివా? జడియుటచేఁ జావెవ్వరికిఁ దప్పెనో యొక్కనిని జెప్పఁగలవా? మహాశౌర్యవంతులలో మాత్రము బ్రదికినవా రెవ్వరు? ఈవినయాదిత్యుని తాతయైన ప్రతాపాదిత్యుఁ డగు లలితాదిత్యుఁ డేదేశభ్రష్టుఁడైనో యేకొండ

పాముచేతనో యేవిసపుసాలి పురుగుచేతనో చచ్చెనని విని
యుండలేదా? ఆతని కందుచేఁ దక్కువయేమి? కావున చేఁకి
పోవుదుమని మాత్రము నన్నుఁ జెప్పవలదు. అది నీ వనుకొని
నట్లు లోపమేమైననో భగవంతునిది కాని మనదా ?

సుందా—శౌర్యము లేక కాని మరణభీతి కలిగి కాని నే నట్లనలేదు.
శౌర్యము విని యోగింపదని తెలిసియుండియు సాహసించుట
కాని చావు నిశ్చయమని తెలిసియుండియుఁ జావఁబూనుట
కాని వీరలక్షణము కాదేమో యని భయముతో మనవిచేసికొ
నుచున్నాను. సముజ్జ్వలమే శౌర్యమున కలంకారము కాదా!

గీ. మంచుకొండలు చిక్కు వర్షాగమమున
కాతరుఁడు తాఁను తల దాచఁ గడఁగువాఁడు
సింధునది పొంగి ప్రళయంబు సేయువేళ
నూరు త్యజియించినవాఁడు ధీరుఁ డగునె?

గీ. చాయశక్తి మొనకు జ్ఞానమిచ్చెడివాఁడె
శౌర్యసారి మీరాయఁ బాలవమ్మ!
శాంతిమార్గమునకుఁ బ్రీతి యిచ్చెడివేళ
మెత్త భుజబలంబు నేమి గల్గె?

పద్మా—మంత్రి! నీవు చెప్పినమాటలు నాకు నచ్చకపోయెను. ఇహ
లోకపేదలగు పదార్థాలఁ గను వారికి నీమాటలు సరిపోయినను
కావచ్చును కాని యుత్తములై సత్యవంతులైన పరలోకభావన
గలవారము కాని తుచ్ఛమైన యీ లౌకిక
బ్రతుకుటకు నమ్ముకొన్నవారము కాముకదా! రాజునకు నైతిక
విధులు—శత్రునివారణము చేయవలెను. ఈవిధులను నిర్వ
ర్తించుటలో మరణమే వచ్చునా? రానిమ్ము. మనలను భగ
వంతుఁ డిక నిందింపవలసిన పనిలేదే. మన కింక మృత్యుభయ

శ్వేతలోకనివాసము సమకూడక తప్పునా? అది మంచిదా? ఇప్పు డెట్లో యుద్ధమును దప్పించుకొని తుచ్ఛమైన బ్రదుకు బ్రదుకుట మంచిదా? నే నొక్కమాట చెప్పుచున్నాను. వినుఁడు-కాని- సేనానీ! నీ వింతవఱకు మాటలాడకుంటి వేల?

దుర్గ—మీ సెలవు కాని నే నేమి చెప్పఁగలనమ్మా?

పద్మా—నేను చెప్పఁబోవున దేమనఁగ: విజయాదిత్యుఁడు మనపై దాడివెడలు ననుకొందము. పెద్దసైన్యమే యెప్పుడు గెల్చునని ప్రకృతిపుస్తకమందు సూత్రమేదియు లేదుగదా! మనమే యేల గెలువఁగూడదు? లేడి పులిని జంపునా లేదా? అది కాక మనరాజ్యముచుట్టు నెడారులు; మంచినీరు దొరకక, వడఁగొట్టి, తాపజ్వరములచేత వారిలో ననేకు లేల చావఁ గూడదు? మనమే గెల్చినయెడల మనఖ్యాతికిఁ ద్రిభువనములు చాలునా? అందఱను గెల్చినలలితాదిత్యునిపౌత్త్రిని—నాఁడు వారాలెంప నీలెంప వాయించి పంపినారని మనకుఁ గల్గఁ బోవు ఖ్యాతి యుత్తరసృష్టిలోఁగూడ నిల్చియుండుననుట యతిశయోక్తికాదే! ఒకవేళ మన మోడిపోవుద మనుకొందము. ఓడినను మనకే ఖ్యాతి సుమా! ఉచ్చింతకాయయంత స్త్రీరాజ్యముపైకి వీరాధివీరుఁడు లక్షలకొలఁది సైన్యముతో బయలుదేఱినాఁడు. అయిననేమి; అట్టిమహారాజసైన్యమును గాంచి స్త్రీలు వడఁకిరా? శరణుసొచ్చిరా? వెనుదీసిరా? కట్టకడపటి రక్తపుఁజుక్కవఱకుఁ గదన మొనర్చి వీరస్వర్గ మొందినారే! ఆహా! దేవతలు పుష్పవృష్టిఁ గుఱియఁదగినదనియు విజయాదిత్యుని జయముకంటెఁ బద్మావతి యపజయమే లక్షగుణములు శ్లాఘ్యమనియు జనులు తాత్కాలికముగనైనఁ బ్రశంసింపరా? స్త్రీలశక్తిని, బుద్ధిని, విద్యను, బ్రశంసించినయెడల

నిప్పటిపురుషులు సహింపలేరు కాని యీదినము లెల్లకాలము ముండునా? స్త్రీలకు మంచిదినములు రావా? కొన్నివందల సంవత్సరములు దాటినతరువాతనైన స్త్రీపురుషులు తత్త్వమున నొక్కటియేకాక స్త్రీయే పురుషునికంటె బుద్ధిలో, యోగ్యతలో ఘనురాలని జనులు నిశ్చయింపకుందురా? ఆ దినములలో నెవఁడైన నొకకవి బయలుదేఱి చరిత్రములలో నే మూలనో యొక్కచిన్నపంక్తిలో విధిలేక యిముడ్పఁబడఁబోవు మన శాస్త్రికథను విపులపఱచి నాటకముగాఁ జేసి విద్యాపోషకులైన యేమహారాజమార్తాండునెదుటనో దానిని బ్రదర్శింప నప్పటిసభ్యులు ప్రశంసాపూర్వకముగా మనకుఁ గరతాళము లీయరా? కావున మనకు జయాపజయములు రెండును సౌఖ్యములే. ఈసంగతి నిర్ధారణ మొనర్చుట కితఃపూర్వము చెప్పవలసివచ్చినది. మంత్రీ! ఇఁక రాయబారిని బిలిపింపుము.

మంం దా—ఎవఁడురా! అక్కడ.

[నేపథ్యమున] చిత్తము. ఏమిసెలవు?

ప—చపలచే నాతని బిలిపింపుము.

మంం దా—భటుఁడా! నీవు పోయి చపల నిటకుఁ బంపుము.

[నేపథ్యమున] చిత్తము.

ప—సేనానీ! యుద్ధమునకుఁ గావలసిన దంతయు సిద్ధపఱుపుము. నీవు పొమ్ము. ఒక్కనిముసమైన జాగుసేయకుండ సమస్త ప్రయత్నములను జేయుట కాజ్ఞాపింపుము. నీతోఁ దరువాత మాటలాడి వివరములన్నియుఁ దెలిపెదను.

దుర్గ—చిత్తము. (పోవును.)

[నేపథ్యమున] చపల వచ్చుచున్నది.

[చపల ప్రవేశించును.]

చపల—అమ్మా ! ఏమిసెలవు ?

మందా—చపలా ! నీవు కేశవదేవాలయసత్రమునకుఁ బోయి యచ్చట విడిసియున్న యుద్భటభట్టను కాశ్మీరదేశపండితుని రాణిగారి దర్శనమునకు వేగఁ దీసికొని రమ్ము.

చపల—చిత్తము. (నిష్క్రమించును.)

ప—వినయాదిత్యుని.దేశవిశేషములు, బలవిశేషములు మొదలగునవి యీరాయబారి నడిగి తెలిసికొనుము. ఇతరాంశములఁ గూర్చి నేను మాటలాడెదను.

మందా—చిత్తము.

[నేపథ్యమున] అయ్యా ! ఇటు; ఇటు.

మందా—రాయబారిని దీసికొని చపల వచ్చుచున్నది.

[చపలయు, నుద్భటభట్టుఁడు ప్రవేశింతురు.]

మందా—(లేచి) అయ్యా! పండితోత్తమా ! దయచేసి యీపీఠమునఁ గూరుచుండుఁడు. నమస్కారము.

ప—అయ్యా ! వినయాదిత్యుని దూతవైన నీకు స్వాగత మర్పించుచు న్నాను. చపలా ! నీవు పొమ్ము.

(చపల నిష్క్రమించును.)

ఉ—రాజ్ఞీమణీ ! మా మహారాజుగారి సందేశము వినఁ బ్రార్థించు చున్నాను.

మందా—పండితవర్యా ! మీ మహారాజుగారి సందేశము మీ రెంతసేపు చెప్పవలయునో మే మెంతసేపు వినవలయును. అది రవంతసేపైనతరువాత మీరు మనవిచేయవచ్చును. మే మీ మొడారులనడుమ నాగిరకప్రపంచమునకు దూరము గ ను న్నాము. ఇక్కడకు విద్వాంసు లెవరువచ్చెదరు ? మీ మహా

రాజుగారికి నేఁటికి మాయందు దయకలిగినది కావున మిమ్మి టకుఁ బంపినారు. మీరాష్ట్రమునందలి విశేషము లేమైన మాకు బోధించి మమ్ముఁ గృతార్థులను జేయవలయును.

ఉ—(తనలో) మా రాజ్యరహస్యముల నపేక్షించుచున్నారు. (ప్రకాశముగా) మంత్రిశిఖామణీ! నాగరకులలో నేమి, యనాగరకులలో నేమి, మేడారులనడుమ నున్నవారిలో నేమి, చెఱుకుతోఁటలనడుమ నున్నవారిలో నేమి, కోఁటలలో నున్నవారిలో నేమి, గుడిసెలలో నున్నవారిలో నేమి, సోమపాన మొనర్చువారిలో నేమి, రక్తపాన మొనర్చువారిలో నేమి, పౌర్వాత్యదేశములం దేమి, పాశ్చాత్యదేశములం దేమి, దక్షిణధ్రువమం దేమి, యుత్తరధ్రువమందేమి, మింట నేమి, గాలిలో నేమి, సముద్రములో నేమి, యెల్లయెడలఁ బ్రకృతిసామాన్యముగ నొక్కరీతిగా నున్నది. ఒకచోటి విశేషములు, రెండవచోటి వారు వినఁదగిన వేమియు లేవు. అన్నిచోట్ల నొక్కటే విశేషములు. ప్రకృతి యెంతకాలము పాడినను నొక్కటే పాట; యెంతకాల మాడినను నొక్కటే యాట.

సీ. ఎగసిపోయిన యంబువు । లెగసిపోవ
వెలితి కాసంతయును లేక । వెలయునబ్ధి;
రాలిపోయిన చుక్కలు । రాలిపోవ
సూది కెడమైన లేకుండఁ । జుక్కలలరు;
వెడలిపోయిన ప్రాణులు । వెడలిపోవ
నిఱుకటపుబాధ నొందెద । రింకఁ బ్రజలు;
మీఁదఁబడు కోటి యుగములు । మీఁదఁబడఁగఁ
బడుచుఁదనమునఁ బసఁ జెందుఁ । బ్రకృతికాంత;
దాని నిది లాఁగి యయ్యది । దీని లాఁగి

యొకటి యొకదాని యాశ్రయ । మొంది తిరుగు
గ్రహము లట్టులు మనుజు లొ । క్కనిని నొక్క
రంటి తిరుగుదు రషియాస । లావరింప;
నింట బంగారుబొమ్మయగా । నింతి యుండ
సొట్టదాసికై నరుఁ డట్టె । లొట్టవేయుఁ
దనదుసుఖ మేదొ తనలోనఁ । దనరియుండఁ
బరుసిపాధాలపైఁ బడి । ప్రాకులాడు;
కన్నె యాటలలో బిడ్డఁ । గాంచుచుండ
వృద్ధ మొగలిపూవుల జడఁ । బెట్టి కులుకు
తండ్రి తలపాగయాసతోఁ । దనయుఁ డుండ
ముదుకఁ డగుతండ్రి మీసాలఁ । బులుము రంగు;
మానిసికి నున్న దేదైన । లేని దగును
లేనిదే యుండఁ దగినది । లేనిదాని
కేడ్వఁదగినది యుండి లే । కేడ్వలేక
లేక యేడుపె బ్రదుకగు । లోకమందు
అన్నమున్న యాతనికి మం । దాగ్ని బాధ
అశనశూన్యున కాఁకలి । యపరిమితము
బ్రహ్మచారికి స్త్రీవాంఛ । భైరవంబు
మహితగృహమేధి కద్ది సం । శయము సుమ్ము;
ఒక్కమాధుకరపుజోలి । నున్నకూడు
భ్రాతలును దల్లితిని సుఖ । పడుదు రెలమిఁ
బ్రబలతమరాష్ట్రమందలి । ప్రభువు లిద్ద
ఱట్టె తలగొట్టికొని చత్తు । రాహవమున.

మందా—అయ్యా! మా కీప్రకృతిగొడవయంతయు నెందులకు ?
కడుపునొప్పికి మందనుగ వైద్యశాస్త్రోపన్యాస మిచ్చుట

తగునా ? మీ రాష్ట్రప్రజలు సుఖముగ నున్నారా? మీ మహారాజు సుఖముగ నున్నాఁడా ? మీపంట లెట్లున్నవి ? మీమహారాజు విద్యలను బోషించునా ? ఇట్టివేమేము కోరగ—

ఉ—పంటలు బాగుగానుండుటచేతనే మారాష్ట్రప్రజలు సుఖులై యున్నారు. ప్రజలు సుఖముగా నుండుటచేతనే మహారాజు సుఖముగా నున్నాఁడు. మా మహారాజు విద్యాపోషకుఁడు— మహావిద్వాంసుఁడు.

మందా—అతని విద్యాపోషణమును గూర్చి కాని పాండిత్యమును గూర్చి కాని మేము వినలేదు. కాని యత్యసాధారణమైన యాతని దిగ్విజయోన్మాదమును గూర్చిమాత్రమే వినియున్నాము. తన దేశమును బంధుఁ డాక్రమించుకొని పరిపాలించుచుండఁ దాను పరరాష్ట్రపరిగ్రహణప్రయత్నమున నుండుట యున్మాదముకంటె భిన్నమా! తనకాంతను దా నేలుకొనుచు సుఖమున నుండువాఁడు సంసారి. తనకాంతను దా నేలుకొనుచుండియుఁ బైకాంతల నపేక్షించువాఁడు దుష్టుఁడు. తనకాంతను బరార్పణమొనర్చి తాను బరకాంతలవెంటఁ దిరుగువాఁ డెట్టివాఁడో మాకుఁ దెలియునా ? విద్వాంసుఁ డనఁగ వాఁడే కాఁబోలు.

ఉ—(తనలో) మా మహారాజు విద్యాపోషణమునఁ జేసిన సత్కార్యము లెన్నెన్నియో? గొప్పగొప్ప పండితులను రావించి విచ్ఛిన్నమైన పతంజలిభాష్యమును బూర్తిచేయించినాఁడు. మనోరథ, శంఖదత్త ఘటకసంధిమత్యాదికవీంద్రుల నెందఱనో పోషించుచున్నాఁడు. తాను భాష్యాంతవ్యాకరణ మధ్యయనమొనర్చిన మహావిద్వాంసుఁడు. ఇవియన్నియు నీ కెంతమాత్రము నెఱుఁ

గనే యెఱుఁగరు. తాను దిగ్విజయయాత్ర బైలుదేఱినప్పుడు స్యాలకుఁడు తనరాజ్య మాక్రమించుకొనె నన్నలోపము మాత్రమే విని చెప్పిపోవుచున్నారు. నిజమే. ప్రజలజిహ్వ లందు దుష్కృతికున్నవ్యాప్తి సత్కృతికి లేదు.

గీ. విభుని సత్కార్యచయము వ్యా । పింపఁజాల
దెమురుగాలిని సుమరజ । మెక్కనట్లు
లతని దుష్కృతి వ్యాపించు । నన్నిదిశల
శీఘ్రతమముగఁ బెనుగాలి । చిమ్మువోలె ;
మెల్లగను మల్లెపూఁదీఁగె । యల్లుకొనును
శీఘ్రముగ వ్యాప్తి గనుబొమ్మ । జెముడుకంప
మేటిగుణమున కెపుడు తాఁ । బేటినడక
దుర్గుణమునకు మిడినాగు । దుముకులాట ;
త్యాగి యగు రాజునకు దంభుఁ । డనెడుతిట్లు
క్రూరుఁ డనుతిట్లు శాంతుఁడా । క్షోణిపతికిఁ
బిఱికి యనుతిట్లు సాధుఁడౌ । పృథ్విపతికి
విరసుఁ డనుతిట్లు పరవధూ । విముఖపతికి ;
ప్రభుని మంచినే చేష్టగాఁ । బ్రజలు తలఁపఁ
జెట్ట నెటుచూతురో యింకఁ । జెప్పవలెనె ?
జెడ్డిపోతుగ జెడ్డని । జెప్పుచుంద్రు
జిహ్వ నంటినవెండ్రిక । జేరుబొందు ;
సత్కృతికి దుష్కృతికిఁ గూడ । జనులనిండఁ
బొంది క్రిమిఁబోయు ప్రసంప్రగాఁ । బుట్టువెంట
నేమిచేసిన నెవ్వరు । నెంచనట్టి
నామరహితుఁడై పుట్టుట । నయము మిగుల.

మందా—అయ్యో! ఏమి యోజించుచున్నారు? మీ మహారాజును గూర్చి విన్నమాట లేవియో చెప్పినాను. అసత్యములైన మన్నింపవలయును.

ఈ—లేనిపోనిమాట లింక నెందులకు? నాయందేశ మేదియో నిర్వర్తించెదను. రాజ్ఞీమణీ! మామహారాజుగారు దిగ్విజయయాత్రకై బైలుదేఱి నేపాళ, కన్యాకుబ్జాధీశప్రముఖుల నెందఱనో యోడించినారు. మఱియు—

ప—అయ్యో! సంతోషమే కాని మన్నించి యూఱకుండుము. మీరాజు మహావిద్వాంసుఁడని చెప్పితివి గదా; పరోపకారముకంటెఁ బుణ్యమును పరపీడకంటెఁ బాపమును లేవని తా నెఱుఁగఁడా? అందులో బౌద్ధమతస్థుఁడనికూడ వింటిమి. తనవంటి యితర రాజులను దాను బీడించు టెందులకు? ఇప్పుడు తన కీదిగ్విజయయాత్రలో నేమిపని? ఇదియేమి కృతయుగ మనుకొనెనా? త్రేతాయుగ మనుకొనెనా? తాను మాంధాత యనుకొనెనా? రావణాసురుఁ డనుకొనెనా? ఇప్పటి కాలము వేఱు ఇప్పటి నాగరకత వేఱు. భుజబలప్రధానమగు కాలము గతించినదని తా నెఱుఁగఁడా? రాష్ట్రీయన్యాయమును జూడనక్కఱలేదా? ఎవరిమానమున వారు వారిరాజ్యముల నేలుకొనుచు సుఖముగా నుండఁగ వారియందఱపైఁ దన కిప్పుడు దండయాత్ర యెందులకో? తనకు మహాబల మున్నదనియా? ఇతరరాజులలో నైక్యము లేకపోయెనుగాని మేము నల్వురముకలసి యాతని రూపుమాప లేకపోవుదుమా? ఇంతకు నెవ్వఁడో విద్యావిహీనుఁ డనుకొందమన్న నట్లుకాదే. మహావిద్వాంసుఁడని చెప్పితివే. ఎందులకు తనకీ కీర్తికాంక్ష?

ఉ—అమ్మా! క్షాత్రధర్మము ననుసరించి యాయన దిగ్విజయము నర్పుచున్నారు కాఁబోలును. ఆసంగతి మీ కెందులకు? కాని ఇదివఱకే నే ననావశ్యకముగ మాటలాడి మీకు శ్రమ మిచ్చియుంటిని. ఇఁక మీరు న న్నేమియు నడుగకుఁడు. మామహారాజుసందేశమును వినుఁడు. ఆయనమాట లివి. "రాజ్ఞీవతంసమా! ఏచిన్నదైనను మీదికూడ నొకరాజ్యము. నే నన్నిరాజ్యముల జయింపనెంచి యనేకరాజ్యముల జయిం చితిని. ఇప్పుడు ప్రాగ్జ్యోతిషప్రాంతమున నున్నాను. మీరా ష్ట్రమునుగూడ జయింపనెంచితిని. మీరు మాయొద్దకు రాన క్కఱ లేదు. మే మోడిపోయితిమని మీ రనునెడల నేను మఱి యొకరాజ్యముమీఁదికిఁ బోయెదను." ఇవి వారిమాటలు. మీ రేమందురు?

ప—ఏమిచిత్రముగనున్నది! మే మాతనితో యుద్ధమొనర్పకుండ "నోడిపోయితి" మని యెట్లనఁగలమయ్యా! మా కీవార్తమా త్ర మెందులకు? మ మ్మాతఁడు గెల్చెనని చాటించుకొనలేక పోయినాఁడా?

ఉ—ఆతఁ డంతశౌర్యహీనుఁడా, సత్యహీనుఁడా?

ప—శౌర్యహీనలము సత్యహీనలము మేమేనా? ఏటిమాటలయ్యా! మ మ్మింతయగౌరవపఱచుచు రాయబార మంపునా? మేము లోకువయగు నాఁడువారమగుటచే నోడిపోయితిమని యొప్పు కొనవలసినదా? తానే గెల్చెనని సిద్ధాంత మెక్కడిదో? అది గాక ఆఁడుదానిని గౌరవించినవాఁడు వీరుఁడు కాని యవమా నించినవాఁడు వీరుఁడా? నే నిట్లంటినని మీరాతనితోఁ జెప్పుఁడు.

ఉ—చిత్తము. (అని లేచుచున్నాఁడు).

ప—రవంతసేపు కూరుచుండుము. మఱి యిట్లు నామాటలుగాఁ జెప్పు
ము. "ఓరాజా ! నీ వనినట్లు మాది చిన్న రాజ్యము. మేము
శక్తిహీనలము. నామరూపము లిదివఱకు మాకు లేవు. ఇఁక
ముందుకూడ రావేమో యని జడిసినాము. కాని మాపుణ్యవ
శమునఁ బ్రతిష్ఠాసంపాదనమునకు శాశ్వతజీవనమునకు మాకు
నీగర్వాలాపములమూలమున మహావకాశము గలిగినది.
మహాబలసంపన్నుఁడ వైన నిన్ను యుద్ధమున నెదిరించి మే
మందఱము రూపుమాసిపోయినను మాచిన్నరాజ్యమే నీపెద్ద
రాజ్యముకంటెఁ బెద్ద దను పేరొందఁగలదు. శక్తిహీనలమైన
మేము నీకంటె శౌర్యసంపన్నత గలవారమని ప్రతిష్ఠఁ గాంచఁ
గలము. మాపరాజయమే మాకలంకారము. నీగెలుపే నీవం
శములోఁ జెఱగనిమచ్చ. మమ్ము గెల్చి మాకుఁ బ్రతిష్ఠనీయఁ
దలఁచిన నిన్ను మేము రావలదందుమా ? శీఘ్రముగ సేనా
సమేతుఁడవై దయచేయుము." ఉద్భటభట్టారా ! నీ విమాట
లాతనితోఁ జెప్పెదవు కాదా ?

ఉ—చిత్తము.

ప—పెండ్లి వేడుకను నిరీక్షించిన ట్లాతనిరాక నిరీక్షించుచున్నామని
చెప్పవలయును జుమా.

ఉ—అవశ్యము చెప్పెదను.

ప—వీరితోఁ బోరాడుట కెందులకని యాతఁడు మమ్ముపేక్షించును.
నేనొ నాతఁ డెక్కడనున్నాఁడో కనుఁగొని యక్కడకు స్సై
న్యముగ వచ్చి యాతనితో యుద్ధ మొనర్చి చచ్చుటయు కాని
మానేదల్చుకొనలేదని యాతనితోఁ జెప్పెదవు కాదా ?

ఉ—తప్పకుండఁ జెప్పెదను. కాని యాతఁ డట్లుపేక్షించువాఁడైన
నే నిక్కడకు వచ్చుటయే తటస్థించియుండదు.

ప:—మహాసంతోషము. మా రాజ్యమునకు వచ్చి మమ్ము గౌరవింపఁదలఁచుకొనినందులకుఁ జాల సంతోషించితినని చెప్పుము. కాని గోడిన ట్లొప్పుకొనుమని యాతఁ డన్నమాటమాత్రము తనకుఁ దగదు నాకుఁ దగదని చెప్పెదవుగాదా! ఆమాట శల్యమువలె నాహృదయములోఁ బొడుచుచున్నదని చెప్పవలయును జుమా! ప్రాణము 'హరీ' యని విడుచులోపల మాత్రము నే నాతనిపైఁ బగఁ దీర్చుకొనక మాననని చెప్పవలయును జుమా! చెప్పవలయును జుమా!

ఉ—అలాగుననే చెప్పెదను. (తనలో) అహా! ఈమె యెంత యాఁడుదియో!

ప—మందాకినీ! చపలను బిలిపింపుము.

మందా—చిత్తము. ఎవరక్కడ?

[నేపథ్యమున] అమ్మా! ఏమిసెలవు?

మందా—చపల నిటకుఁ బంపుము.

ప—పండితోత్తమా తిరుగ మీదర్శనము మా కెన్నిదినముల కగును?

ఉ—దైవసంకల్పమువలన సాధ్యమగునంతత్వరలో నే వచ్చెదను.

[చపల ప్రవేశించును]

ప—చపలా! పండితవర్యునకుఁ దాంబూలమును బన్నీటిని దెమ్ము.

చపల—చిత్తము. (నిష్క్రమించును).

ప—మందాకినీ! ఈయనకుఁ బ్రయాణము శుభముగా జరుగుటకుఁ దగినయేర్పాటుల నొనర్పుము.

మం—చిత్తము.

[చపల పన్నీటిబుడ్డితోఁ, దమలపాకులపళ్లెరముతోఁ బ్రవేశించును].

ప—మంత్రీ! ఆయనకుఁ దాంబూలము నిమ్ము.

మం—చిత్తము. (లేచి యట్లొనర్చును).

ఉ—అమ్మా! సెలవుతీసికొందును.

ప—మంచిది. నీ వాయనతో నాలుగడుగు లేగి సెలవుపుచ్చుకొని యింటికిఁ బొమ్ము.

మందా—చిత్తము. (మందాకినీ, ఉద్భటభట్టు నిష్క్రమింతురు).

ప—చపలా! స్నానపుగదిలోనికి వచ్చెదము. నీవు పోయి యన్నియు సిద్ధపఱుపుము.

చపల—చిత్తము. (నిష్క్రమించును)

ప—కాని యేది యొందులకువచ్చునో యెవ్వఁ డెఱుఁగును? ఏదివచ్చినను సిద్ధమే. కిరీటము తలపైఁబడినప్పుడు తల యెట్లొగ్గితినో పిడుగుపడునప్పుడుఁగూడ నట్లే యొగ్గెదను. బ్రదుకిచ్చువాఁడు భగవంతుఁడే. పరమపదమిచ్చువాఁడుకూడ భగవంతుఁడే. కాని యెంతదైవవిశ్వాసమున్నను రవంతయైన ప్రయత్న మావశ్యకము కాన దుర్గామందాకినులలో నాలోచించి వారి యభిప్రాయము ననుసరించి నడువవలసియున్నది.

[నేపథ్యమున] అమ్మా! దయచేయవచ్చును.

ప—ఇదిగో వచ్చుచున్నాను. (నిష్క్రమించును).

ఇది షష్ఠమాంకము.

శ్రీ

చూడామణి.

ద్వితీయాంకము.

ప్రదేశము:— ప్రాగ్జ్యోతిషప్రాంతారణ్యము- బుద్ధవిహారములో బుద్ధ విగ్రహము నెదుట.

[ప్రవేశము:— బుద్ధసన్యాసివేషముల మందాకిని, దుర్గ, చపల.]

(అందఱును గలసి పాడుచున్నారు.)

గీతము.

భక్తులార బుద్ధదేవు భజనసేయరే
పరమ శాశ్వతంబు ని-ర్వాణపదవిఁ నొందుటకును॥ భక్త॥
ప్రేమసుధల జగతినంత-వెల్లిఁ బెరియఁ జేసినట్టి
కోమలస్వభావునకును-కోటికోటినతులొనర్చి॥ భక్త॥
జనులసోదరతను దెలిపి-జాతిభేదములను మాపి
ఘనతమిందు పరమపురుష్ణ-కాలిగోళ్ళ కనులనంటి॥ భక్త॥

నేపథ్యమున] మంత్రీ! అడవిలో బుద్ధదేవప్రార్థనము వినఁబడు చున్నది. పక్షులు బాడుచున్నవో వృక్షములే పాడుచున్నవో. ఆగానరవ మెటనుండివచ్చెనో కనుఁగొనుము. అచటికిఁ బోయి కృతార్థుల మగుదము.

[దామోదరగుప్తుడు ప్రవేశించును.]

దా:—ఆమధురారవ మీవైపునుండియే వచ్చినట్లు నే నను కొందును వినయాదిత్యమహారాజా! ఇటు దయచేయుఁడు.

[వినయాదిత్యుఁడు ప్రవేశించును.]

విన—మంత్రి దామోదరశర్మా! ఎక్కడ ఎక్కడ?

దా—ఎక్కడనో యింక స్పష్టముగఁ దెలియకున్నది.

సతిని విడిచి సుతుని విడిచి - సర్వరాష్ట్రమును త్యజించి
యతులలుంగిఁ దాల్చి ప్రేమ-మతము బోధచేసె నతఁడు॥భక్తు॥
జయా బుద్ధాచార్యవర్యా!

దామో & విన—జయా బుద్ధాచార్యవర్యా!

గీ. అల్లిబిల్లిగ వల్లిమ । తల్లు లల్లు
కొనిన పసుపుపేకలసందు । గొందులందు
మిణుగుర్టులు దీపంబు । మెఱసి యాగు
పత్రములచాటుపండుసం । పంగి వోలె.

విన—సరే, మన మాదీపమునొద్దకుఁ బోవుదము రమ్ము.

దా—మహారాజా! ఇటు, ఇటు.

విన—ఏమియుఁ దోఁపక వెన్నెలలో నాలుగడుగులు తిరుగుదమని పనిలేక మన మిటకు రాఁగ నట్టిపుణ్యాత్ముల దర్శనము మనకుఁ గానున్నదో చూతము.

గీ. కార్యములు యత్నమునఁగాని । కావటంచుఁ
గొంప అందరు నాకడి । స్తందియంబు
పట్టుదలను జేసినపని । భంగ మొందు
నిష్టసిద్ధించు నూరక । యెపుడొయదియె;
భాగ్యమో భాగ్యమో యంచుఁ । బ్రాకులాడు
నంతకాలము సిద్ధింప । దది యథార్థ;
మూరక తటస్థతగ జనుఁ । డున్నయపుడె
భాగ్యదేవతనుదిటిపైఁ । బ్రజ్వలించు;
అడుగనట్టివానికె దాత । యధిక మిచ్చు

వేఁడుకొనువానికి విదుర్చు । విసుఁగుకొనుచు
వలదు వల దనువానికే । కలుగుచుండు
వలయు ననువాని కేడుపే । ఫలము తుదకు
కవిత గానము చిత్రిలే । ఖనము సుఖము
యశము భక్తదర్శనము భాగ్యంబువంటి
వప్రియత్నము లైనచో । నలరు మిగుల
నటకుఁ జేడ్చిన యేడ్పులో । నాడె మేమి?

మంత్రీ! మనము డేరాలనువిడిచి యెంతదూరము వచ్చితిమో?

దా.—అర్ధక్రోశమైన రాలేదు. సంతచప్పుడువలె నింక సేనారవ మస్పష్టముగా వినఁబడుచునే యున్నది.

[అందఱు బాడుదురు]

దుఃఖమయము దుఃఖమయము- దుఃఖమయము సృష్టియంతు
దుఃఖశాంతికొఱకు మనకుఁ- దోడుపడిన పుణ్యమూర్తి॥భక్తు॥

దా.—మహారాజా! అదిగో! అక్కడ బుద్ధవిహార మున్నది. దానిలో బుద్ధసన్యాసు లున్నట్లున్నది.

విన.—సరే. నేనును జూచియుంటిని. నే నిటనుందును. నీవు ముందుగఁ బోయి నారాకను వారికి నివేదింపుము.

దో.—చిత్తము. (ముందుపోవును.)

విన.—సన్యాసియాజ్ఞకొఱ కిట నిలువఁబడితిని.

గీ. ఎవఁడు ప్రాపంచికసుఖంబు । నీసడించి
ముక్తివాఁ జానో యాతఁడే । భూవిభుండు
పృథ్వీనాథు లాత్మనిముందు । బిచ్చగాండ్రు
విడుపుపట్టులలో నంత । భేద ముండు
ప్రథితమూర్ధాభిషిక్తులౌ । రాజవరులు
నాయనుజ్ఞకుఁ బడిగాపుఁ । గాయుచుండు

రట్టి రాజరాజేంద్రుఁడ । నైన నేని
నధమదాసుఁడ నైతి స । న్న్యాసియెదుట.
కాగడకుఁ జెకుముకిస్ఫులిం । గమున కున్న
భేదము విభావసునిదీప్తి । విరిసిపోవు
గాద్రిశిఖరస్థుఁడగు నరు । కంటికిందఁ
బొట్టిపొడుగుల భేదవి । స్ఫూర్తి పోవు
భూరమణదాసజనమధ్య । తారతమ్య
మిట్టె నశియించు సన్న్యాసి । దృష్టియందు
నవని నేలుట కొక్క స । న్న్యాసి తగును
గాని యాతని కద్ది య । క్కఱకు రాదు.

చ—ఇంతసేపటినుండియు మాటలాడ కక్కడ నిలువఁబడియుంటివి. నీ వేలవచ్చితివి?

దా—బుద్ధసన్న్యాసులకు నమస్కారములు. మీ రెవ్వరు నావంక నింతవఱకుఁ జూచియుండనట్లు నే ననుకొనుటచేత నేమియు మనవి చేసికొనలేదు.

చ—సరే. ఇప్పుడు చెప్పరాదా?

దా—కాశ్మీరాధిపతియైన వినయాదిత్యమహారాజు మీదర్శనమునకు వచ్చెదనని మనవిచేయుమన్నాఁడు. నే నాతనిమంత్రిని.

చ—జ్ఞానసింధూ! వినయాదిత్యమహారాజు మీదర్శన మపేక్షించుచున్నాఁడఁట.

మందా—కాశ్మీరాధిపతి ప్రాగ్జ్యోతిషారణ్యమున నుండనేల? సన్న్యసించినాఁడా యేమి?

దా—మహారాజు జైత్రయాత్రకు బయలుదేఱినాఁడు.

మందా—సరే. ఇప్పుడు మే మెందులకు? మమ్ముఁగూడఁ గొట్టునా యేమి?

దా—మహాత్మా! అంతమాట సెలవీయదగునా? మీకు నమస్కరించి యాశీర్వాద మొందుటకు వచ్చెను.

మందా—అట్లయిన రావచ్చును. ఇదేమి మా సొంతయిల్లా? మా యనుజ్ఞ యెందులకు? మే మిక్కడ నుండఁగా నెన్నిలే ళ్లాశ్రమమునకు వచ్చుచున్నవి కావు? ఎన్నిపోలుగలు నెన్నిచిలుకలు వచ్చుచున్నవి కావు? వాని కెవరు సెలవిచ్చినారు? ఒకరు సెలవీయనక్కఱలేదయ్యా! మే మిక్కడ బుద్ధదేవుని ధ్యానించుచున్నాము సర్వప్రాణిశోకము నిచ్చుటకు వచ్చి స్వేచ్ఛగా వినవచ్చును. మాతోఁగూడఁ బ్రార్థింపవచ్చును. మా కిక్కడఁ గాంతలా? అంతఃపురములా? పశుకగములా? ఎవ్వరువచ్చుటకు సందేహింపవలసిన పని యేమున్నది?

దా—మహాత్మా! పెద్దలదర్శనమునకై వచ్చునప్పుడు ముందుగ రవంతవార్త నంపుట యాచారము కావున—

దుర్గ—మాటకుమాట యటు తేల పెంచెదవయ్యా? పోయి మీరాజును దీసికొనిరమ్ము.

(దామోదరశర్మ పరిక్రమించును).

మందా—మీ రెవ్వరు తఱచుగ మాటలాడకుఁడు. మీమాటలకు నామాటలకు వ్యత్యాసమున్నయెడలఁ బట్టుపడిపోవుదుము. నేను జ్ఞానసిద్ధుఁడను. చపలా! నీపేరు బుద్ధదాసుఁడు దుర్గా! నీపేరు నీతినిధి. మఱచిపోకుఁడు.

[దామోదరశర్మ వినయాదిత్యునితో నాశ్రమమునకు వచ్చెను.]

చప—(తనలో) ఆహా! ఏమి తేజము—మనసులో మెఱపుమెఱసినట్లయినదే

విన—మహాత్ములారా! నమస్కారము.

మందా—మాకు నమస్కరించుట కాదయ్యా! అదిగో! ముం దట్లుపోయి బుద్ధదేవునకు నమస్కరింపుము.

విన—బుద్ధదేవా! నమస్తే.

మందా, దుర్గ, చప—బుద్ధదేవునకు జయా! బుద్ధదేవునకు జయా!

మందా—రాజా! కూరుచుండుము. మంత్రీ! నీవుకూడఁ గూరుచుండుము.

(అట్లు కూరుచుందురు.)

విన—మహాత్ములారా! మిమ్ము దర్శించి కృతార్థుఁడ నైతిని.

ఆ. వె. కమ్మటిండ్ల దుష్టగంధవాహుని పీల్చి
నాతఁ డబ్ధితీర మందినట్లు,
కుటిలభవమునందు గుడుగుడుగుంచము
లాడు నేను మిమ్ము నలరఁ గంటి;
కంటిగ్రింతతోడ గానుగె ద్దట్టులు
పరబలరాజ్యతంత్ర బంధ మొంది
తిరుగుచుంటి నొక్క తీరుగా విశ్రాంతి
ముదము గనక పుణ్యమూర్తులార!

మందా—మహారాజా! ఇప్పుడు జైత్రయాత్ర బయలుదేఱితివా?

విన—చిత్తము.

మం—ఇక్కడనుండి మఱి యే రాజ్యమునకుఁ బోవుదువు?

విన—స్త్రీరాజ్యమునకుఁ బోవలయు నని వెళ్లుచు సైన్యముతో సమీపముననే విడిసితిని.

మం—బుద్ధదాసా! స్త్రీరాజ్య మిక్కడ కెంతదూరమయ్యా?

చ—దాడెత్తు సైన్యమునకుఁ బండ్రెండుక్రోశములు. పాఱిపోవు సైన్యమునకు ముప్పదిక్రోశములు.

దు—ఇరువదిక్రోశములకంటె హెచ్చుదూరము లేదు.

మం—మహారాజా ! నీసేన గొప్పది కాఁబోలు నేమి ?

విన—ఎనుబదివేల కాల్బలము ఇరువదివేల యశ్వబలము మాత్రమే యిప్పటి కున్నవి.

మం—స్త్రీరాజ్యమున కేమాత్రము సైన్య మున్నదో ?

విన—పదివేలకుఁ దక్కువగా నుండు నని వింటిని.

మం—మొదలే స్త్రీలు కదా, అందుపై నల్పసైన్యవతులు కదా. నీవు వారిపై దాడి వెడలనేల ?

దు—తగినబల మున్నది కావున బయలుదేఱినాఁడు.

విన—అట్లు కాదయ్యా—మాతాతగా రగు లలితాదిత్యుఁడు స్త్రీ రాజ్యమును దన జైత్రయాత్రలో గెలిచినాఁడు. ఆయాచారము నే నేల మానవలయు నని.—

చప—(నవ్వుచున్నది)

దు—ఏమి బుద్ధదాసా ! నవ్వుచున్నావు ?

చప—నీతినిధీ ! నా కొక్కసందేహము తోఁచినది.

గీ. తాత సత్రంబు గట్టింపఁ । దానుగూడ
సత్రనిర్మాణ మొనరింపఁ । జనును గాని,
తాత యొవనినో గొట్టఁగఁ । దానుగూడ
నతనిమనుమని గొట్టుట । యర్హ మగునె ?
తాత సత్కవికృతు లందఁ । దానుగూడ
సత్కవులచేతఁ గృతు లందఁ । జనును గాని,
తాత చెడఁదాగి నడువీథిఁ । దాండవింప
దానుగూడను దాగుట । తప్పు దొక్కొ ?

దు—బుద్ధదాసా ! రాజులకు జైత్రయాత్ర తప్పుపనులలోనిది కాదు లే—నీ వట్లనఁగూడదు.

విన—బుద్ధదాసా ! నాజైత్రయాత్ర నిట్లధిక్షేపించుట తగునా !

మందా—మహారాజా ! నీ వేమియు ననుకొనకుము. ప్రపంచము విడ
లిన మాకు మీచర్య లన్నియు వెల్లిగాఁ దోఁపక మానవు.
మీచర్యలు నీకుఁగూడ వల్లె యుండవచ్చును. మీకు మాకు
దృష్టిపథములే వేఱు. మీ వైత్రయాత్ర యధిక్షేపణార్హ
మేల కాదో నేను గొంతసేపటిలోఁ జెప్పెదను. మీతాత చేసిన
మహాకార్యములు నీకంటె నా కెక్కువ తెలియును కాని చెప్పె
దను. ముక్తకేశవస్వామి యనుపేర స్వర్ణవిష్ణువిగ్రహమును
స్థాపించినాఁడు గోవర్ధనుఁ డనుపేర నొక రజతవిష్ణువిగ్రహమును
బ్రతిష్ఠించినాఁడు. ఏఁబదినాలుగుహస్తములుగల యేకశిలాస్తంభ
మును స్థాపించినాఁడు. పెద్ద చతుశ్శాలయు గొప్ప జినవిగ్ర
హమును గల రాజవిహార మను నొక్క మహాపట్టణమును ని
ర్మించినాఁడు. ఎనుబదినాలుగువేలతులముల బంగారుతో ముక్త
కేశవస్వామి విగ్రహమును, నెనుబదినాలుగువేల రజతముతోఁ
బరిహాసకేశవస్వామి విగ్రహమును, నెనుబదినాలుగువేల ప్రస్థ
ముల యిత్తడితో మిన్నంటు బుద్ధవిగ్రహమును స్థాపించినాఁడు.
ఈపనులలో నీవు దేని ననుకరించితివి? బుద్ధమతాభిమానములో
నీతాతకంటె నీ వధికుఁడవు కదా, బంగారు వలదు, ఇత్తడి వలదు,
పాషాణముతోఁ బదియంగుళముల బుద్ధవిగ్రహమునైన నీవు ని
ర్మింపఁగలిగితివా?

విన—లేదని చెప్పుటకు నేను లజ్జపడుచున్నాను. కాని ప్రయా
గలోఁ లక్ష కొక్కటి తక్కువయగు నశ్వములను దాన
మొసఁగి, లక్షగుఱ్ఱములను దానమొసఁగినవాఁడు నాకంటె
ఘనుఁడని గంగలో శిలాశాసనము చేయించితిని.

మందా—వినయాదిత్యా! నీవు యోగ్యుఁడవు కావని, దాతవు కావని,
బుద్ధమతాభిమానివి కావని నేనంటినఁటయ్యా? శాశ్వతములైన

విగ్రహావిహారనిర్మాణములను నీవుపేక్షించి యశాశ్వతమైన జైత్రయాత్రకు బయలుదేఱితివి. నీతాత గెలిచిన రాజులను దిరిగి నీవు గెలువవలసివచ్చినదా లేదా? నీతాత జయమెంత యశాశ్వతమో నీజయముకూడ నంతయే యశాశ్వతము కాదా? ముందు జైత్రయాత్రాకార్య మేల యారంభించితి వోయీ నాయనా?

చపల—ఒడలశక్తి యున్నది. చేత సైన్య మున్నది. సులభముగా నితరులను జావఁగొట్టవచ్చును గదా యని—

మందా—బుద్ధదాసా! నీ ప్రారకుంఠము.

విన—ముందు జైత్రయాత్రలో ధనసంపాదన మొనర్చి తరువాత మహాకార్యములను జేయవచ్చునని యెంచి దీనిని దలపెట్టితిని.

మందా—నీవు ప్రయత్నించి ధనము సేకరించి మహాకార్యములు చేయుటకు బ్రదుకుదువని యేమినమ్మకము? జైత్రయాత్రలోనప్పు రాజల కషాయము నీడవలె నెల్లప్పుడుఁగూడఁ దిరుగుచునేయుండును గాదా? నీపరిజల యదృష్టమున బ్రదికితివి కాని యన్యథా జరుగవలసినదేనా? ధనముకొఱకు నీవు దండయాత్రలకు బయలుదేఱితివని నేను నమ్మను. నీతాతగా రొనర్చిన మతవిషయకమహాకార్యముల ననుకరించుటకు నీరాజ్యములోని ధనమే నీకుఁ జాలును. నాయనా! సత్కార్యరచన యెప్పటికో యట్టిపెట్టి యుంచెదరా? ఎప్పటికోకాదు జేపటికి—నీ విచ్చట—ఈస్వేచ్ఛతో, ఈబుద్ధితో—ఈవిరుపదవిపతలో నుందువని చెప్పఁగలవా? రాజేంద్రా! నీవు నీమంత్రివంశజులు మమన్నా వెందులకు? ఆలస్యమయినది కావున శిబిరమునకుఁ బోవ నెంచుచున్నావా? సంతోషమే దయచేయుఁడు

విన—మహాత్మా! నాయభిప్రాయ మది కాదు. మంత్రి! చంద్రాస్తమయము కావచ్చినది. ఈయడవిలోఁ జీఁకటిని నీ వొక్కఁడవు పోలేవు కావున నిప్పుడే పొమ్ము. నీవు లేకుండ సైన్య మచ్చట నుండఁ దగదు.

దా—మీరుగూడ దయచేయరా?

విన—దొరకక దొరకక పుణ్యమూర్తులసన్నిధి సంభవించినది. నేను రాను. ఎన్నియో సందేహములు వీరివలనఁ దెలిసికొనవలసి యున్నవి. నే నీరాత్రి రాను. ఉదయమున నీవు నాకొఱకు రావలయును.

దా—మీరొక్కరు నిట నుండఁ దగదు.

విన—త్రిపీఠకమువలెఁ బ్రకాశించు ముగ్గురుమూర్తులసన్నిధి నుందును. నా కొంటరితన మేమున్నది.

దా—నేను పోయి కాగడాల నిచ్చి కొందఱుభటులను బంపుదును.

మందా—మహారాజా! మీమంత్రి చెప్పినమాట బాగుగా నున్నది. కొందఱుభటుల నిక్కడకుఁ బంపుట కంగీకరింపవలయును.

విన—భటులు నారక్షకొఱకా?

మందా—సర్వప్రజారక్షకుఁడవైన నీ కొకరిరక్షతోఁ బని యేమున్నది? భటులు కొందఱుగూడ నుండుట రాజమర్యాద. దాని నతిక్రమించు టేల?

విన—మా రాజత్వము, మా రాజమర్యాదలు, మా భటపరివేష్టనములు, —మా శిబిరములలో, మా కోటలలోఁ గాని మహానుభావుల పవిత్రవిహారములందుఁ గూడనా? తప్పు కాదా? ఇచ్చట మేమే మీభటులము.

మందా—నీతినిధీ! ఏమిదొడ్డమహారాజోయి! వినయాదిత్యుఁ డనుపేరికిఁ దగుమాన్యయ్యా.

దౌ—అట్లయిన నేను పోవలసినదేనా?

విన—అవశ్యము నీవు నాకొఱకై యెవరినిగూడఁ బంపవలదు. మంత్రీ! నీవు వారకులకొఱకు నాందోళన పడుచున్నావు కాఁబోలును. లోకరక్షకుఁడగు బుద్ధదేవుఁ డదిగో—ఆతఁడే రక్షకుఁడు.

మంత్రా—
దుర్గ—
చపల—
} జయా! బుద్ధదేవా! జయా! బుద్ధదేవా!

దౌ—మహారాజా! నమస్కారము. మహాత్ములారా! నమస్కారము. కోటిప్రాణములు శ్రీమహారాజుల ప్రాణములలో నిమిడియున్నవి. కనిపెట్టి యుండుఁడు.

విన—మంత్రీ! నీకేటివెఱ్ఱి—మాపుత్త్రప్రసంగమున కవకాశ మీకఁ బొమ్ము. ఈ యొక్కరాత్రియైన నేనీసన్న్యాసులలోఁ బాత్రాలినసన్న్యాసినై బుద్ధదేవప్రార్థన మొనర్చుచు సత్కాలక్షేప మొనర్తును. పుట్టినది మొదలు చచ్చువఱకు నొక్కటే రాజకీయాందోళనమా? ఒక్కటే ధనసంపాదనప్రయత్నమా? ఒక్కటే యధికారార్జనాభిసంధియా? ఒక్కరాత్రియైన నేను వాని నన్నిటిని మఱువఁదగదా? తిరిగి తెల్లవాఱదా? తిరిగి కాడికిందికి మెడ దూర్చ నేరకుందునా? తిరిగి మీరు 'చో, చో' యని పొడిచి నన్ను నడపింపకుందురా? ఈరాత్రికి నన్ను వదలిపెట్టుము. ఈరాత్రి నేను కాశ్మీరాధిపతిని గానని యనుకొమ్ము. పొమ్ము.

దౌ—చిత్తము. (నిష్క్రమించును)

దుర్గ—(తనలో) ఆహా! ఒక్కఁడున్నాఁడు. కైజారుతో నొక్కపోటు పొడిచి యాతని నంతమొందింపఁదగినది. ఈతనితో మా రాష్ట్రమునకు సర్వభయనాశన మగుచు కాని యీతని క్రి

హించి తీసికొనిరావలసిన దని రాణిగారి యాజ్ఞ యగుటచేత ఖైజారు మొలలోనే యుండవలసివచ్చినది. ఈతఁడు ప్రాణములతోనే యుండవలసివచ్చినది. మే మింక భయముతోడనే యుండవలసివచ్చినది. ఇట్టులైన నీతని బట్టుటకు మహాబలాత్కారమున నొప్పుకొనినది కాని యామె కెంతమాత్ర మిష్టము లేదు. మోసము వల దని తోఁచివైచినయెడల రాజకార్య మగునా?

వినయ—మహాత్మా! జ్ఞానసింధూ! బుద్ధమతసారమంత నాల్గుమాటల లోఁ జెప్పఁగలరా?

మందా—భవము సర్వదుఃఖపూర్ణము. అట్టి దుఃఖమునకుఁ దృష్ణయే మూలకారణము. తృష్ణానిర్మూలమున దుఃఖనిర్మూల మగును. అష్టాంగశీలాదులవలనఁ దృష్ణనిర్మూలన మగును.

దుర్గ—(అపవారించి) మంత్రీ! లేనిపోనిమాటలు పెంచవలదు. శీఘ్రముగఁ దెమల్పవలయును. ఈతని మంత్రి యెవ్వరికైనఁ బంపునేమో యని సందేహ మున్నది.

మందా—మఱేమియు భయము లేదు. ఈతనిమంత్రి పంపునెడలఁ బదిమందిని బంపును. ఇరువదిమందిని బంపును. ఈమామిడి తోపుప్రక్కనే మనకు నూర్గురుభటు లుండ మన కేమిభయము?

దుర్గ—(అప) అంతవఱకుమాత్రము రానిచ్చు టెందులకు?

మందా—(అప) నే నెఱుఁగుదును. చూచితివా? మన మేమో యాలోచించుకొనుచున్నామని మహారాజు జప్పుడే సందేహపడుచున్నట్లున్నాఁడు. (నవ్వుచు) మహారాజా! ఏమి యాలోచించుచున్నారు?

వినయ—మీ రేదో యోజించుచున్నారని నే నూరకొంటిని.

మందా — మహారాజా! మా కేమి ప్రయోజన ముండును! ధనము సంపాదింపవలయుననియా? రాష్ట్రము సంపాదింపవలయుననియా? కాంతను సంపాదింపవలయుననియా? కీర్తిని సంపాదింపవలయుననియా? ఒక్క నిర్వాణచింత తక్క మఱియే చింతయు మాకు లేదయ్యా. ఏదియో రావలయునను దేవులాట మా కెన్నఁడు లేదు. ఉన్న దేదో పోయినదాఁక మా కొక్కటే తహతహ. మహారాజా! మఱి యేదైన ప్రశ్న మడుగుదువా?

విశ — జ్ఞానసింధూ! యుద్ధమునుగూర్చి బుద్ధదేవుని యభిప్రాయ మేమి?

మందా — సీ. "ఒకలు విఱుమనుఁ జఱుమను । దొంతలఁ గయ్య
మునకుఁ బని లేక కాల్దువ్వఁ । జనదు గాని
యన్నివిధముల పోరాట । మాఁగనప్డు
నాత్మరక్షకై తగునంతె । యాహవమ్ము."

అని బుద్ధదేవుఁ డానతిచ్చినాఁడు.

విశ — కావున జైత్రయాత్ర నిషిద్ధ మన్నమాట.

మందా — నాయనా! అహింసయే ప్రధాన మైనమతమునందు జైత్రయాత్ర నిషిద్ధ మనుమాట వేఱె చెప్పవలయునా? జైత్రయాత్ర నిషేధించినంతమాత్రమున నీ కెంతయో యిబ్బందిగా నున్నట్లగపడుచున్నదికదా మాబ్రదు కెంతకష్టభూయిష్టమో నీ వాలోచించుకొంటివా?

"తీఁగపైఁ గాయఫలములఁ । దెంపుకొంటెఁ
దనదుకను లూడఁదీసికోఁ । దగును యతికి;
ధరణిలో నుండు మూలముల్ । త్రవ్వుకొంటెఁ
దనదు నెముకలు పెఱికికోఁ । దగును, యతికి.

అని మమ్ముఁగూర్చి బుద్ధదేవుఁడు బోధించినాఁడు. ఇంతయడవి యున్న
దా ? ఒక్కకందు మేము కోసి తినఁదగదు. ఎవఁడైన నీయవ
లయును. అప్పుడు తినవలయును. అడవిలో మా కిచ్చువాఁ
డెవ్వఁడుండును? ఏగోరువంకయో, యేచిలుకయో కొట్టి
ప్రమాదమునఁ గ్రిందఁ బడవైచిన కాయలనో గాని రాల్చివైచి
న యాకులనో దిని బ్రదుకుచున్నాము. బొమ్మజెముడుపండు
దినుటలోఁ గాకున్న స్వాతంత్ర్య మనుష్యులమైన మాకు లే
దు. ఎందు కింతపడుచున్నాము. సన్యాసము నిర్వాణమునకు
దగ్గఱదారి యని యామహాత్ముఁ డానతిచ్చినాఁడు.

వన.— ఆహాహా! మీ కీచిన్నతనములో నెంత వైరాగ్యము కలిగినది!

మందా.— మేము చిన్నవారమే యగుదుము. మాయందఱిలోను
మిగులఁ జిన్నవాఁ డీబుద్ధదాసుఁడు.

చక.— (తనలో) నిజమే. పదునాల్గేండ్లదానను కన్నెకనైనఁ
గాలేదు.

వన.— మీ కిద్దఱకుఁగూడఁ బెండ్లి కాలేదా ?

మందా.— లేదు. మా కీచిన్నతనములో నింత వైరాగ్య మెట్లు కలిగినద
ని నీ వాశ్చర్య మొందుచున్నావు. చిన్నతనమే వైరాగ్యమున
కుఁ దగినకాలము. ఎదిగినకొలఁది వృద్ధియగునది వైరాగ్యము
కాదు. లాంపట్యము.

ఆ. వె. అగ్ని రాజుచుండ । నట్టె యార్పఁగవచ్చు
నాశ లంటుమంట । లార్పఁ దరమె ?
పురిటిబిడ్డవాలు । కర నట్టె సరిచేయ
వచ్చు ముదురుతలకు । వంక చెడునె
బ్రహ్మపుత్ర నష్టు । పటుపంగవల నన్నఁ
బుట్టుచోట దానిఁ । గట్టవలయు,

నంతేకాని నడుమ । నష్టకట్టను గట్ట
కట్ట తెగును నదికి । గతియు హెచ్చు.
అనుభవించుకొలఁది । నత్యాశయే కాని
సంతయైన మదికి । శాంతి లేదు
గాన ననుభవంబు । గలుగకపూర్వమే
భవమునుండి వెలికిఁ । బడుట సులువు.

విన—సులువని మీరు సులభముగాఁ జెప్పుచున్నారు కాని యబ్బా! పరిపంచత్యాగముకంటెఁ గష్టము వేఱొకటి లేదు. కాని మీ రొనర్చినవారు కావున మీకు సులువుగా నున్నది. ఎప్పుడోకాని మీకు భోజనమే దొరకదు కదా. మీ రిట్లు పుష్టిగ నున్నా రెందుచేత? వికసించినపద్మములవలె నిండుగఁ, గంటి కింపుగఁ, బత్తమున కాహ్లాదకరముగ నున్నారే?

మందా—నాయనా! తపస్తేజ మనఁగ నదియే.

ఆ. వె. అశననియమ మున్న । యతనికిఁ గాయస్థ
దోషసమితి యంత । తొలఁగిపోవ
స్ఫటికతుల్యమైన । శాశ్వతదేహంబు
నిల్చి వెలుఁగుచుండు । నిర్మలముగ.

గీ. పుటము లొందినబంగారు । పొలుపుఁగాంచు
సానబట్టిన హీరము । శస్తమగును
బులుగడిగినట్టి ముత్యంబు । వెలయు మిగుల
మనుజుఁ డుపవాసదీక్షచే । మహిమఁ గాంచు
నిండుకడుపున గుఱకతో । నిద్ర పొంగ
మండుకడుపున బుద్ధినాళమంబు వెలుఁగు
నీటితో నున్నకలశంబు । నీట మునుఁగు
గాలిమాత్రమే కలయది । తేలియాడు.

దుర్గ—జ్ఞానసింధూ! మనకు బుద్ధదేవప్రార్థన మాలస్య మగుచున్నది.

మందా—నీతినిధీ! నిజమే. మహారాజా! బుద్ధదేవుని ప్రార్థింతమా?

విన—అవశ్యము మీతో బుద్ధదేవప్రార్థన మొనర్చుటకే కదా యిక్కడ నిల్చితిని.

మందా—అటులైన నదిగో యావసారాలో నీరున్నది పాదప్రక్షాళన మొనర్చుకొని రమ్ము.

(వినయాదిత్యుఁ డట్లుచేసి వచ్చును.)

బుద్ధదాసా! బుద్ధదేవుని కిదమ్మునైపునఁ గలశములోఁ దీర్థమున్నది. ఆకలశ మిటకుఁ దెమ్ము. (కలశ మిచ్చియిచ్చును.)

వినయాదిత్యా! ఇదిగో యీబుద్ధాభిషేకతీర్థముసు బుద్ధదేవుని దలంచుకొని త్రావుము. (కలశ మిచ్చును.)

విన—(త్రాగి కొంత వెగటు నటించి) మహాత్మా! మరేమియు లేదు. అడవినీరగుటచే వెగటుగ నున్నది. కృతార్థుండ నైతిని.

మందా—లెమ్ము. దేవుని ప్రార్థింతము.

గీతిక.

భక్తులార బుద్ధదేవు-భజనసేయరే
పరమశాశ్వతంబు ని-ర్వాణపదవి పొందుటకును॥ భక్తు॥
మంచిదృష్టి మంచియూహ - మంచివాక్కు మంచిపనియు
మంచివైన యెనిమిదియుగ-మంచితముగ గలుగునట్లు॥ భక్తు॥
పరమపురుష భక్తిపాప-భంజన ప్రశస్తబోధ
పరమశాంతియుతమనస్క-భవ్యచరిత దేవదేవ॥ భ॥

విన—(అంతని వడకుచు పాడుచున్నాడు)

మందా—మహారాజా! వడఁకుచున్నావు. ఏకముగ నిలువఁజాలవు.

విన—శిరము తిరుగుచున్నది.

మందా—మహారాజా ! ఎంతయదృష్టవంతుఁడవయ్యా ! రవంతిసే పటిలో నెంతభక్త్యావేశ మొందితివయ్యా ! సంతతము ధ్యానించు మాకు నీయావేశములో సహస్రాంశమైన నెన్నఁడు సిద్ధింపలేదయ్యా ! నీ వెంతపుణ్యజన్మమయ్యా ! బుద్ధదేవునికి నీయం దెంతవాత్సల్యమయ్యా !

విన—ఇది-ఇది- నిజముగా భక్తి-భక్తి-వలన కలిగినదేనా-నేను-నేను దాగినదానిలో మత్తు-మత్తు-ఏమియు లేదు-లేదు గదా-తీర్థము రవంత వెగటు-వెగటు— (తూలుచున్నాఁడు.)

మందా—బుద్ధదాసా ! తూలుచున్నాఁడు. క్రిందఁ బడకుండఁ బట్టుకొనుము.

చప—(దగ్గఱఁదీసి పట్టుకొనును.)

విన—నీవు-నా-నా-భార్యవైన-క-కల్యాణివేనా ! నా-నా - నాకు సన్యాసులు విషము-విషము-పెట్టి-మంత్రి-మంత్రి—

(మూర్ఛావశుఁ డగును.)

దుర్గ—ఇతని కెంతలో మత్తు తల కెక్కినది. ఈమత్తులోఁ గూడ నాఁడుదానిస్పర్శ మిట్టె గ్రహించినాఁడు.

చపల—(తనలో) ఇతనితలకు మత్తెక్కుట కేమి గాని నాయొడలంతయు ప్రకము జలజల లాడుచున్నది. కాశ్మీరదేశాధిపతి నా భుజముపైఁ దల మోపి మూర్ఛావశుఁ డయ్యెను. మత్తుత్రాగుటవలన నాతనికి పారవశ్యము మగవాని తాఁకుటవలన నాకుఁ బారవశ్యము. ఆహా ! ఇది యేమి— ఈయనుభవ మనిర్వాచ్యమగుచున్నదే.

ఆ. వె. మనసు పెరిగి పెరిగి తనువీన మయ్యెనో
దేహ మెఁటికి యెఁటికి తేలి కరఁగుచు

మనసుతోడఁ బైకి । మాయమై పోయెనో
చిన్నదాన నేమి । చెప్పఁగలను.

(రాజును గద్దెపైఁ బండుకొనఁజేయును.)

దుర్గ—ఆహా ! ఎంతదృఢశరీరుఁ డింతశీఘ్రముగఁ బారవశ్య మొం
దెనో ?

మందా—దుర్గా !

గీ. శక్తిహీనుని కబలపై । సందియంబు
కుటిలవిభునకుఁ బ్రజలపైఁ । గొండెములును
మహితబలునకుఁ గిణ్వపా । మగ్రిమత్తు
త్వరగఁ దల కెక్కు మఱియు నె । త్తటికి దిగవు.

గీ. సర్పముఖజంతువిషము దో । షజ్వరంబు
వివిధసాంక్రామికామయ । వితతి మఱియు
మదపదార్థంబు దిక్కు స । మ్యగ్బలాఢ్యుఁ
ద్వరగ వేధించు దుర్బల । నరునికంటె.

కావలసినపని యేదియో కొంత యైనది. ఇఁక నాలస్యము సేయఁదగ
దు. చపలా ! ఈలతో సంజ్ఞ చేయుము.

చ—(ఈల యూఁదును.)

[ఇద్దఱుభటులు ప్రవేశింతురు.]

మందా—ఏమిరా! గుఱ్ఱములు బండ్లకు సిద్ధముగఁ గూర్చియున్నవా?

భటులు—చిత్తము.

మందా—మీ రితనిని భద్రముగఁ దీసికొనిపోయి బండిలో నుంపుఁ
డు. మేముకూడ వచ్చుచున్నాము.

భటులు—చిత్తము. (వారు రాజు నెత్తుకొనిపోవుదురు.)

మందా—ఆహా ! రా జెంతవ్యర్థుఁడైయున్నాఁడో

గీ. పడుగఅకు నస్వావశా శాత్రి । బలము కలదు
ప్రాణికోట్లను రక్షించు । ప్రాణ ముంపు
గేది యొటు లుండినను లాభ । మేమి కలుగు
నుండవలసిన మతి చెడి । యుండునపుడు ;
ఒక్కశంకువో తిరుగుడో । య్యూడిపోవ
నీటియంత్రము తిరుగక । నిల్చిపోవు
నొక్కమెట్టో తెగమొ జాతి । యుండునపుడు
మోతకే కాని పేశియు । మోఁత కగునె ?
ఎన్నికోర్కులు తంత్రంబు । లెన్ని యెన్ని
యెన్ని పన్నాగములు మన । సున్నవేళ
నది రవంత స్తంభింపఁగ । నన్నిబందు;
అఖిలసృష్టికి కారణ । మగును మనసె.


దుర్గ — మనమింకఁ ద్వరగఁ బోవుదము రండు. ఇఁక ముం దేమి జరుగునో పరమాత్మునకే యెఱుక.

చప — (తనలో) ఏమున్నది? నే నీమహారాజుచేతఁ గన్నచెఱఁ దీర్పించుకొనుటకుఁ బ్రయత్నింతును. ఇంతచక్రవర్తి మాకోటలో నున్నప్పుడే నా కీయుపకారము జరుగనియెడల మఱెప్పుడు జరుగును ?

దుర్గ — మనమే యీమాయాకృత్య మొనర్చితి మని శ్రీపురాత్రి మన కోటఁ గాశ్మీరసేనాధిపతి ముట్టడించును.

మంధో — నా కది నమ్మకము లేదు. (ముగ్గురు నిష్క్రమింతురు.)

ఇది ద్వితీయాంకము.



శ్రీ

చూడామణి

తృతీయాంకము.



ప్రదేశము:—కోటలో భాగము.

[ప్రవేశము:—కారాగృహమున వినయాంపత్యుఁడు; చపల స్త్రీరూపమున]

చ:—చూచినతోడనే బుద్ధిపుట్టినట్లే, బుద్ధిపుట్టినవెంటనే ప్రయత్నించినట్లే, ప్రయత్నించువెంటనే ఫలము కలుగునట్టుల నాహా! ఇఁకఁ గావలసిన దేమి? నాయత్న మేమగునో యని గుండె కొట్టుకొనుచున్నది. ఈసంగతి రాణిగారికిఁ దెలియునేమో యని మఱింతఁ గొట్టుకొనుచున్నది. అతనిపై ననురాగమున నంతకంటెఁ గొట్టుకొనుచున్నది. సందేహమును భయమును మించిపోయినరాగము నన్నిటకు వెంటఁబట్టి గెంటుచున్నది నే నేమి చేయఁగలను? మహారాజు నిరసించిన సరే-రాణిగారు నన్ను హింసించినసరే, నేను నాప్రియునిఁజూచి మాటలాడకమానను. బుద్ధాశ్రమమున నాతని గౌఁగిలించినప్పు డది మూర్ఛయా, స్వప్నమా? వెఱ్ఱియా, మాయయా? యేమియో యిప్పటికిని దెలిసినది కాదుకదా! అటుపైని మఱియొకమాఱు రతియనుభవము గలిగినపిమ్మట ప్రాణ మెగిరిపోయిన సరే; ప్రపంచము భస్మమైన సరే.

విని—(లోనుండి) బుద్ధదేవా ! బుద్ధదేవా ! బుద్ధదేవా !

చప—ఇంకను బుద్ధాశ్రమమందున్నట్లు భ్రమించుచున్నాఁడా యేమి? కాదనుకొందును. ఇంకేమిపలుకునోకూడ.వినవలయును.

విన—తిరుగఁ గారాబంధమా ? బుద్ధసన్యాసులమూలముననే కారాబంధమా ? బుద్ధప్రార్థనమందే కారాబంధమా ? బుద్ధతీర్థపానముననే కారాబంధమా ? దయ లేదా మహాత్మా! నిన్ను భక్తితో సేవించుచున్న నన్నే యిట్లుచేసెదవా? నేనెట్లువిడుదలయగుదును? నే నెచ్చట బంధింపఁబడియుంటినో నేనే యెఱుఁగనప్పుడు నామంత్రులెట్లెఱుఁగఁగలరు? కావున విముక్తికవకాశ మేదియుఁ గానఁబడదు. నాసేవకు నే నెంతదూరముననుంటినో—మంత్రు లేప్రయత్నమున నున్నారో—ఏమియుఁ దెలియదు. కళ్యాణీ ! ప్రాణప్రియా ! నీదర్శనము నా కీజన్మమునఁ దిరుగఁ గలుగునా ?

(చపల ముందునకు వచ్చును.)

చ—మహారాజా ! నమస్కారము.

విన—(తేఱిపాఱఁజూచి యూరకుండును.)

చ—మహారాజా ! మఱియొక నమస్కారము.

విన—దీర్ఘాయుష్మతివి కమ్ము ! కాని నేను మహారాజనని నీ వెట్లెఱుఁగుదువు ?

చ—నేను మి మ్మొకసారి చూచియుంటిని.

విన—ఆలాగా ! ఔనుసుమా ! ఇదేరంగు- ఇదేపొడుగు- ఇదేవయస్సు—ఔను జ్ఞప్తికి వచ్చుచున్నది. ఇదేముఖవైఖరి—ఇదే కంఠధ్వని—చూడ నిన్నుఁగూడ నేను జూచినట్లున్నది.

చ—చూచినారు. మి మ్మిక్కడకుఁ దెచ్చిన బుద్ధసన్యాసులలో నేనుగూడ నుంటిని.

విన—ఆఁ, ఆఁ, ఆ! (సందేహించుచు) ఆఁడుదానవై వెనుక బుద్ధసన్యాసివేషము వైచితివా? వెనుక బుద్ధసన్యాసివై యిప్పుడాఁడువేసము వేసితివా?

చ—ఆఁడు దేకారణముననైన బుద్ధసన్యాసివేషము వేసియుండవచ్చును గాని యన్నియు వదలుకొనిన బుద్ధసన్యాసి యాఁడువేసమేల స్వీకరించునయ్యా!

విన—నన్ను బుద్ధదేవుఁడు క్షమించును గాక! నాకు బుద్ధసన్యాసులందు విశ్వాసము తగ్గినది.

చ—అటులైన నేను మగవాఁడనై స్త్రీవేషధారణ మొనర్చితిననియే మీ సందేహమా? అట్లు తలవంచుకొని మాటలాడుదు రేల? నావంక బాగుగఁ జూడుఁడు. నేను శైలూషకాంతనో, జన్మకాంతనో మీరు గ్రహింపనేలేరా? సారంగసన్నిభములై సహజములైన యీముంగురులు మగవాఁడు నాటకములో నెత్తిని గట్టుకొన్న సవరమువలె నున్నవా? నాముఖమందుఁ గల సహజలావణ్యము రంగులో నైగనిగ్యము జీవకళలో స్త్రీత్వసంస్కారము మోటమొగముగల మగముండకొడుకు హరితాళపుఁబూఁతచేత నభ్రికపుడాకుచేతఁ గలిగించుకొనినవే యని మీరు భ్రమపడుటకంటె వింత యున్నదా?

(గుండెలపైఁ జేయివైచుకొనును.)

విన—ఇఁకఁ జాలు. ఇఁకఁ జాలు. నీవు యథార్థముగఁ గాంతవే యైయుండవచ్చును. ఈతత్త్వపరీక్ష నాకిప్పు డక్కఱలేదు. నేను కొన్ని సంగతు లడిగెదను. నీవు దయయుంచి చెప్పఁగలవా?

చ—అడుగుఁడు.

విన—నీతో వచ్చిన బుద్ధసన్యాసు లిద్దఱెవరు?

చ—మంత్రి యొకతె. సేనాధినాయిక యొకతె.

విన—ఇది స్త్రీరాజ్యమా ?

చ—ఔను.

విన—నీ వెవతెవు ?

చ—నేను పద్మావతిరాజ్ఞీమణి దాసిని. నీటిలో మత్తుపదార్థమును గలిపి మీచేఁ ద్రావించి బండిపై మి మ్మిటకుఁ దెచ్చి కారలో నుంచితిమి.

విన—అది చెప్పనక్కఱలేదు కాని న న్నీకారలో నెంతకాల ముంతు రో యెఱుఁగుదువా ?

చ—విడుదల యగువఱకు.

విన—విడుదల యెప్పు డగును ?

చ—మంచిదినములు వచ్చినప్పుడు.

విన—అవి యెప్పుడు వచ్చునో ?

చ—నేను జ్యోతిష మెఱుఁగనయ్యా!

విన—జ్యోతిష మక్కఱలేదు. మీరాణిగారితో నీవు చనవుగా నుందువు కదా ; ఆమెయభిప్రాయము నీకుఁ గొంతయైనఁ దెలియకుండునా ?

చ—మారాణిగా రెవ్వరికిఁగూడఁ జన వీయదు. ఆమెవంటిస్త్రీ లోకమున నే లేదని నానమ్మకము.

విన—అయియుండవచ్చును. సంతోషమే కాని నీవు నాకు శత్రుపక్షపుదాసవు కదా యిక్కడకు వచ్చి నీవు నాతో నీరహస్యము లేల చెప్పితివి ?

చఫ—ఇంతకుముందే యీప్రశ్న మడుగవలసినది కదా? ఇప్పు డడిగితి వేల ? ఇప్పుడైన మీరు నామనస్సును దెలిసికొనుటకుఁ బ్రయత్నించినందులకు సంతసించితిని. అంతమహారాజుగనా! ఎందఱొ ఎందఱు రాజులనో పాదాక్రాంతులుగఁ జేసికొనినవారు

కదా! అట్టిమహారాజునకు నేఁ డట్టిస్థితి సంభవించినది! ఏమి చేయుచున్నారో యని యొకసారి చూడవచ్చితిని.

విన — బద్ధుఁడనై నందుల కెంతవిచారించుచుంటినో చూచి సంతోషించుటకేనా వచ్చితివి?

చప — క్రోధముచే సంతోషించుటకు వచ్చిన దేవతవో? సానుభూతిచే విచారించుటకు వచ్చిన దేవతవో ముఖవైఖరిచేఁ గంఠధ్వనిచేఁ గనిపట్టనేలేకపోయితివా? మీప్రకృతిజ్ఞాన మింతప్రశస్తముగ నున్నదేమి? మహారాజులే — అందులో విద్వాంసులే — అటుపై మహాకవులఁటే — ఆఁడుదాని తలవెంట్రుకేఁ జూచి దాని మొగము కోలమొగమో గుండ్రమొగమో, దానిరంగు బాదముపప్పురంగో పటికబెల్లపురంగో, అది కొంగవలెఁ బొడుగుకాళ్ళదో బాతువలెఁ బొట్టికాళ్ళదో, దానిహృదయ మెండుపిడుకవలె రసహీనమో నేతిపనసవలె రసవంతమో, ఒక్కనిముసములోఁ దెలిసికొనఁదగిన స్థితియే కాదా మీది? అంతచాకచక్యము లేదు సరేకదా! నేను చెప్పినను దెలిసికొనలేకపోవలయునా? ఇఁక మీవ్యాకరణపాండిత్యము వాదములో గుద్దులాటకా? ఇఁక మీకవిత్వము గ్రంథాలు ధ్వస్తమొనర్చుటకా? మగువహృదయ మెఱుఁగలేకపోయిన తరువాత మీమహారాజత్వ మెందులకు? విద్యలన్నిటిలో నాఁడుదానిహృదయము చదువఁగలిగినవిద్యయే విద్య — ఆఁడుదానిహృదయమంతగ్రంథము ప్రపంచమున లేదు. మీశాస్త్రకములు మీవిద్యారణ్యములు దానిముందు గిరగిరఁ ద్రిప్పి యావల పాఱవేయవలసినదే. మీరు తెలిసికొనలేకుంటిరి కావున నేను చెప్పుచున్నాను. నేను మీమైత్రిని గోరి వచ్చితిని. నమ్మవలయును.

విన—నాంత్రో ప్రీతి నీకేల? విగతరాజ్యుఁడనై, వ్యర్థుఁడనై, బద్ధుఁడనైన నేను నీకేమిచేయఁగలనని నీవు నాసఖ్యము గోరుచున్నావు. నేను నిన్ను నమ్మను. తిరుగ నట్లో మోసముఁజేయుటకే నీవు వచ్చియుంటివో, నీరాణిచేఁ బంపఁబడితివో! నిన్న నీవేళ నేకదా బుద్ధాశ్రమమున నీవు సంపూర్ణస్వతంత్రుఁడనైన నన్ను నిర్లక్ష్యముగ నధిక్షేపించితివి! మాదకద్రవ్యపాత్రను జ్ఞాన సింధువున కందించినది నీవే కదా?

చప—ఔను. నేనే! నీవు తూలి క్రిందఁబడిపోవుదువేమో యని నాజన్మము తరించునట్లు నిన్ను గట్టిగఁ గాఁగిలించినదానను నేనే. దీని కేమిచెప్పెదవు?

విన—అసత్యమాడకు. నేనది యెఱుఁగను. నిన్న నేను నీకుఁ బ్రబల శత్రువను; ఈదినమునఁ బ్రాణమిత్రమునా? నీమాట కేమైన నర్థమున్నదా? నీమాట నాకుఁ దృప్తికరముగ నుండనక్కఱ లేదు. నీకైన నున్నదేమో నీయంతరాత్మ నడుగుము. నిన్న నానోటిలో విసముఁ బెట్టిన నీవీదినమున నా మొగమునకు మంగళ పుటారతి నిచ్చుటకు వచ్చితివా? నేను నిన్ను నమ్మను. నిన్న ను నాయందు నీకున్న క్రోధ మిష్టముగా నిప్పు డేలమాఱవలయును.

చప—ఆహా! ఇందుకుఁగూడఁ గారణము చెప్పవలసివచ్చినదా? మహారాజా! నే నేమిచెప్పగలను? ప్రకృతిలో నిష్టానిష్టతలకుఁ గారణ మెవఁడు చెప్పఁగలఁడు.

విన—నే నడిగిన దొకటి నీవు చెప్పినదొకటి. నాయందున్న యనిష్టత యిష్టతగా నేలమాఱవలయునని యడిగితిని..

చప—మీయందు నాకెప్పుడుఁగూడ ననిష్టత లేదు. మిమ్ముఁజూడనంతవఱకు నే నెఱుఁగ నేయెఱుఁగను గదా! చూచిన వెంటనే నాకు

మీయందేదో నేను చెప్పలేనిది—అదివఱ కెఱుఁగనిది—అట్టిమనస్థితి నాకుఁ గలిగినది. నాప్రాణ మిచ్చినైన మిమ్ము మదద్రివ్యపానమునుండి తప్పింపవలయునని యెంచితిని. చెట్లనకు నల్వైరువంతున నాశ్రమమునకు వెనుకనే నూర్గురుభటులు కత్తులతో దాఁగియున్నారు. నేను చచ్చిపోయినను నాయూహము మీకు లాభింపకపోవుటయే కాక, మీఁదుమిక్కిలి మీ ప్రాణములమీఁదికిఁ దెచ్చునని నేను నోరు మూసికొని యూరకుండవలసివచ్చినది. ఇక్కడకు మీరు వచ్చెదరుగదా అన్ని యంశములు మీతో మనవిచేయవచ్చునని యప్పటికి మీకు శత్రువస్లె నటించితిని. ఇప్పుడు నాయథార్థరూపమున మీయెదుటఁ బడితిని.

విన—నీ పేరేది?

చప—ఎంతసేపటి కడిగితివయ్యా! చపల.

విన—చపలా! నీమనస్సు దుర్గ్రహముగ నున్నది. నన్ను రక్షించుటకు నీ వెట్లేల సాహసింపవలయును? నేనెవఁడను; నీవెవ తెవు? నీపూర్వులెవ్వరైన నాపూర్వులయొద్ద నుండిరా? నీకు నాయెడల విశ్వాసమునకుఁ గారణ మేమియు లేదే! నామంత్రి నాకొఱకుఁ బ్రాణమిచ్చినాఁ డనఁగ నాతనికట్టివిశ్వాసమునకుఁ గారణము న్నది, నీ కట్టికారణ మేది? ఒక్కసారియేకదా నీవు నన్నుఁ జూచితివి. నావలన నొక్కపాటిశ్రేయోభిలాషిక మైన నీవు తీసికొనలేదే?

చప—మొదటిసారి చూచినప్పుడు కలిగిన యనురాగమే యనురాగము. అదియే శాశ్వతము. పదిసారులు చూచుటచేత, నాశ్రయించుటచేత, మొగమోటముచేత, నలవాటుచేత, నిఁకఁ దప్పదుగదా యని యనుకొనుటచేతఁ గలిగిన యనురాగ మొకయనురాగమా? వస్తుదర్శనమున నెంతశీఘ్రముగ ననురాగము

కలుగునో యంత శ్రేష్ఠము. అంతదివ్యము. ఆకాశమున నింద్ర
ధనువు ప్రకాశించుచున్నది. దానిఁ జూచినవెంటనే మన స్సట్టె
యింద్రధనుస్సురంగులతో వికసించి, యుబికి యింద్రధనుస్సుపై
కెగిరి దానిలో నైక్యమైపోవుట యున్నదే అది ప్రశస్తానురాగ
ము. అంతేకాని రాయఁగరాయఁగఁ బుట్టినవేడి తోమఁగఁదో
మఁగఁ బుట్టినశుద్ధి యెంతకాల ముండును?

విన—(తలవంచుకొని మాటలాడక యూరకుండును)

చప—మహారాజా! ఊరకుంటి వేల? నాయభిప్రాయ మెఱిఁగియుండి
యు నెఱుఁగనట్లు కనఁబడుచున్నావా? యథార్థముగ నెఱుఁగక
యే యున్నావా? ఓభగవంతుఁడా! సర్వహృదయాంతర్వర్తీ!
నాప్రార్థన నాలకింపుము. తండ్రీ! ఈమహారాజును నేను గా
ఢముగా వలచి నాహృదయ మాతని కెఱిఁగింపలేకున్నాను.
ఒకవేళ నాయభిప్రాయ మాతఁ డెఱిఁగియుండియు ధనప్రధాన
మైనదాసి కావున దీనివలపు దొంగవలపని భ్రాంతిపడుచు
న్నాఁడేమో? ఓభగవానుఁడా! నీవు నానుదుటనువ్రాసినలేఖన
మున్నదే—దానిలో "నిది వినయాదిత్యమహారాజును యథా
ర్థముగా వలచు" నన్నపంక్తిని నీజ్ఞానస్ఫులింగలేశ మాతని
కిచ్చి చదువుకొనునట్లు చేయరాదా? అప్పుడుకాని యాతని
తిక్క తీరున ట్లగపడదు. ఓభగవానుఁడా! నామొఱ్ఱ నాలకిం
పవా?

విన—చపలా! ఇఁకఁ జాలు. నీ వాప్రసంగ మింకఁ జేయకుము. నీయను
రాగము యథార్థమైనదే కావచ్చును. నీదయకు సంతసించితిని.
ఆతలపింక మానుకొనుము.

చప—ఇదేమి మహారాజా! నిన్ను నేను వలచితిని. నీకిష్టముండునా
సరే యనుము. లేదా నన్ను నిరాకరింపవచ్చును. అంతేకాని

నిన్ను నేను ప్రేమింపకుండ నడ్డుపెట్టుటకు నీ కేమియధికార మున్నది. ఆఁడుది మగవానిని వలచును. ఇది సృష్టిసూత్రము. ప్రపంచవ్యాకరణమునందున్న యీనిత్యసంధిసూత్రము నే యీడ్చివేయఁ దలఁచితివా? కాశ్మీరదేశము నీతీరున నేలి పాలించుచుంటివా? నీవే సృష్టి కర్తృకారిణివైనయెడల మాఁకుఁ బూఁటలఁగో—

విన—చపలా! నాయభిప్రాయమును గ్రహింపకుండ మాటలాడకుము. నావంటివానిని గోరినయెడల నీ కడియాసయే కాని నీకోర్కె నెఱవేఱునది కాదు కావున వృథాశ్రమ మొందవలదని చెప్పితిని.

చప—నీవు నన్ను నిరాకరించినను నాకు శ్రమము లేదు. నీయందలి యనురాగమూలమున నామనస్సులో నిలువలేని వజ్రములగని పడినది. ఈవజ్రము లన్నియు జీఁబ్బలమని మనస్సునకు దివ్యశోభ నిచ్చుచున్నవి. కార్తికపూర్ణిమాచంద్రిక కంటె సహస్రగుణము లధికమైన పండువెన్నెల మనస్సునందుఁ గాయుచున్నది. ఈయనురాగమే నన్ను శాశ్వతప్రవురాలిని జేయునని నావిశ్వాసము.

విన—చపలా! నీవు చెప్పిన దేదో నాకు నచ్చకున్నది.

చప—మహారాజా! మీకు నచ్చునని నే ననుకొనలేదు. నచ్చదని యెఱిఁగియుండియే చెప్పితిని. మీ కేల నచ్చును? మీయనురాగము నిష్కల్మషమైనదై యథార్థమైనదై మొట్టమొదటి దైనయెడల మీకు నచ్చియుండును. మీ కట్టియనుభవము లేదు. మీరు మహారాజులు. ఎంతసేపు వానిభండారము కొట్టి ధనము దోఁచుట—వీనితలఁ గొట్టి రాజ్యము దోఁచుట—ఒకని నొకనిపై నెక్కించుట. ఇంకొకని గ్రిందికిఁ దింపుట—. మఱి

యొకన్నిని గిరగిరఁద్రిప్పి నేలఁగొట్టుట—ఎంతమే లొనర్చిన వానినైన మెచ్చకుండుట—గోరంతతప్పును గొండంతచేసి శిక్షింపఁబూనుట- తుట్టతుద కెవ్వనినిగూడ నమ్మకుండుట- ఇంతేకాదా మీరాజ్యతంత్రమర్యాద? మీహృదయము నెన్నఁడైనఁ బరీక్షించుకొంటిరా? అనురాగతత్త్వ మేమో మీ రెఱుఁగుదురా? నిన్నను మీతల నాయెడముబుజమున వైచినారు. ఈస్థల మంతయు నెట్లు హేమించిపోయినదో పరీక్షింపుఁడు. ఇటు చూడక యటు చూచెద రేల?

విన—నా కేపరీక్షయు నక్కఱలేదు. కాలవైపరీత్యముచే నేను దుస్థితిలో నున్నాను. ఈసమయమున నీశృంగారాలాపములచే మఱింత బాధగా నున్నది. నన్ను మన్నింపుము.

చప—ఇంతేకద! ఇంతేకద! మీకుఁ గారాగారవిముక్తి నే నొక్క పదినిముసములలోఁ జేయఁగలను. నాకోర్కె మీరు తీర్తురా? ఊఁ అన్న యెడలఁ జాలును. ఈరాత్రియే తీర్పనక్కఱలేదు. ఇవిగో తాళములు—ఈతాళ మీకొట్టుది- ఈతాళము సింహద్వారపుది—మహారాజా! ఈవలికి రండు. నేను మిమ్ముఁ గోట గుమ్మము దాఁటింతును. మీతోఁగూడ రమ్మన్న వచ్చెదను. లేదా మీ రొక్కరే పొండు. నాలుగుమాసములలో నేను మీకడకు వచ్చెదను. నన్ను మీ రప్పుడు చేపట్టవలయును. ఏమందురు మహారాజా!

విన—చపలా! నీసాహసము మెచ్చఁదగినది—కాని నే నేకపత్నీవ్రతుఁడ నగుటచే నిన్నంటఁజాలను. నేను కారాగృహముననే నివసింతును.

చప—అంతే? అంతే?

విన—నాదృఢసంకల్ప మంతే.

చప—సెబాస్! మహారాజా! కాని ని న్నెంతకాలము. కారాగృహమందుంతురో నీకుఁ దెలియునా?

విన—ఎంతకాల ముంచిన సరే.

గీ. గడియ కారాగృహావాప్తి । ఘనత కాదు
పదియునాల్గబ్దము లది లో।పంబు కాదు
ఒకయసత్యం బసత్యవా।దికి విశేష
మింకఁ బదునాల్గసత్యముల్ । హేయ మగునె?
ఒడల శ్వేతంపుమచ్చలు । పొడమినప్పు
డెన్ని యెంతకాలపు వని । యెన్న నేల?
నరుఁడు చెడఁద్రాగి పెనమొలఁ । దిరుగుచుండ
నెంతసేపటినుండియో । యెన్న నేల?
ప్రభుఁ డొసఁగునీవి యెంతని । పలుకవచ్చు
నతఁ డొసఁగుతిన్ను లెన్నని । యరయ నేల?
జనునిబహుమానమున మాన।సరణి కాని
పరిభవమునందుఁ బరిమాణ।కరణ మేల?

చప—నీతో నొక్కమాట చెప్పుట కింతవఱకు నోరురాక చెప్పలేదు. నీసాహసము చూడ నాకుఁ జెప్పక తప్పదు. నీస్మృతితో నింక యుద్ధవార్తయే యుండదుకదా యని యెంచి మాసేనానాయికయగు దుర్గ నిన్నుఁ గారాగృహమందుఁ జంపవలసినదని మారాణిగారిని బ్రోత్సహించుచున్నది. ఆమె యిప్పటివఱ కంగీకరింపలేదు. ముం దేమగునో తెలియదు. కావున నామనవిని విని కారాగృహమును వదలిపొమ్ము.

విన—కారాగృహవాసముకంటెఁ గాలగతిఁజెందుట కష్టమా?

సీ. అమ్మయొడిలోనిపిల్లవాఁ । డట్టె యాత్ర
లించి నవ్వుచుఁ బరలోక । మేగుచుండ,

ఘాతుకుఁడు కరీషుతోఁ బరాజయప్రసిద్ధ
వత్సనాభిని దిగమ్రింగి వైచుకొనఁగ,
భర్తతోఁ గల్గు కాసంత పట్టుచేత
కాంత తనువును గంగలోః గలుపుకొనఁగ,
హేయమగు జంతు వెడిదైన నిసుకరేణు
వంతయలజడి తను విచ్చి యడఁచుకొనఁగ,
భ్రష్టరాజ్యపరీభావ భారమునను
బ్రాణకాంతావిరహజన్య బాధవలన
బంధసంబంధదుఃఖదుర్భరతవలన
సచివసేనావిసర్జన శ్రమమువలన
నిలువునిల్వ్వన నీకాయఁ గలఁగు నేను
మృతి యనఁగ నేల జడియుదు నెంతమాట!
నత్తవీఁపుపైఁగుల్లయు నాథుతలను
మకుట మొకరీతిఁ బగులుచు మహిని బడవె?

చప—సెబాస్! మహారాజా! నీయేకపత్నీవ్రతమున కెక్కడ భంగము కలిగిపోవునో యని కారాగృహమందే యుండ నిశ్చయించితివి మరణమునకైన సిద్ధపడియుంటివి. మగవారిలో నీవే మగవాఁడవు ఆఁడువారిలో నీ స్పర్శమున ధన్యయైన నీరాణియే యాఁడుది. కాని నీవ్రతమున కెంతమాత్రమును భంగము జేసికొననక్కఱలేదు. నాకోర్కె తీర్పుమని నిన్ను నే నడుగను. తీర్పనక్కఱలేదు. ఈవలకు రమ్ము. అర్ధనిమిషములలో నిన్ను వీధిగోనికి సాగనంపి నేను తిరిగివచ్చి మా రాణిని సేవింపఁబోదును. ఇంకను సందేహ మెందులకు?

విన—నీవు నాకుఁ జేయనున్న సాహాయ్యమునకై చాల సంతసించితిని. నీ కాతాళము లెట్లువచ్చినవి?

చప— మా రాణిగారి పడుకగదిలోఁ జిలుకకొయ్యనున్నపీనిని రాణి గారు నిద్రించుచుండఁగా సంగ్రహించితిని.

విన— నీరాణియందు నీవంత విశ్వాసద్రోహముగ వర్తించుట తగునా? రాజ్ఞీసేవలో నీవుచేసిన యీపని మహాపాపము. నేను నీవంటిదానివలన నుపకార మొందను.

చప— ఆహా! త్రవ్విన్నకొలఁది నీయూరువన్నుల, నీతో మాటలాడినకొలఁది నీసుగుణగణము వృద్ధిఁబొందుచున్నదే— కాని మహారాజా! యోగ్యతకుఁ గూడ హద్దున్నది కాని లేకపోలేదు. మహారాజా! ఇంతమడికట్టుకొన్నయెడల నింకఁ జెప్పవలయునా? నిన్ను మా రాణి మోసముచే నిటకుఁ దెచ్చినది. నీవు తిరిగి మోసముచే వెడలిపోక యింతతొట్రుపాటు పడుచుంటి వేల? రాజనీతి యిటులే నిర్వహించుచుంటివా?

విన— నన్నామె మోసముచేఁ దెచ్చినది సత్యమే త్రిప్పగ నే నామెను మోసముచేయవచ్చునని యే యనుకొనను. కాని యీ మోసము— నీసాహాయ్యమున— విశ్వాసహీనవై ప్రవర్తించిన నీసాహాయ్యముచేత మాత్రము— చేయుట నాకుఁ దప్పుగాఁ గనఁబడుచున్నది. విశ్వాసహీనత నెవరియందైన నే నేను ప్రోత్సహింపను.

చ— నాయందు నిజమైన నమ్మకము లేకపోవుటచే నిట్లు కష్ట దాటులు వైచుచున్నావు.

విన— శాంతమ్ పాపమ్- నీవు తప్పుమాట లాడితివి!

చప— అడిగినయెడల క్షమింపఁదగును కాని మహారాజా! ఇంత బుద్ధిస్వభావుఁడవు- ఇంతశాంతియుతుఁడవుకదా— పని లేక కాని స్త్రీ రాజ్యముపై దండయాత్రకై మలకు వచ్చితివయ్యా! అశ్వబలముతోఁ గొబ్బలముతో ఫిరంగులతోఁ గత్తులతో రానేల?

నేర్పుగా నొక్కపూవు విసరినయెడల నాఁడుది చచ్చును గాని ఫిరంగిదెబ్బ కెన్నఁడైనఁ జచ్చునా? బుద్ధిచాకచక్యముచేత మాయలమారితనముచేతఁ గనుకట్టుచేత నాఁడుదానిని జయింపవచ్చునుగాని, మొండి మోటబలముచేత నీవుకావుకదా బ్రహ్మదేవుఁడైన వశపఱచుకొనఁగలఁడా? అట్టిబుద్ధిని నీ వింటియొద్దఁ బెట్టివచ్చితివి. ఇఁక నీకుఁ గారాగృహబాధ మాశ్చర్య మేమున్నది? నిన్ను వలచిన నేను నీకు విముక్తి నిచ్చెదను రావయ్యా యని యాచింప వలపువలదు విముక్తియు వల దంటివి. కారణ మేమి? ఏకపత్నీవ్రతత్వము. మహారాజా! వెఱ్ఱి యింతకంటె భిన్నముగా నుండునా? పెద్దలమని తల త్రిప్పుకొని తిరుగువారి కందఱకు వేపకాయయంతో వెలఁగకాయయంతో వెఱ్ఱియున్నది కాని లేకపోలేదు — ఏకపత్నీవ్రతము వదలుకోనక్కఱ లేదయ్యా కోటతలుపులు తెఱచెదను మాయూరు పోవయ్యా యని నే నెంత యేడ్చినను వినక యందుల కొక పనికిమాలిన వంక పెట్టితివి ఇంతకంటె నీ కింకఁ జెప్పవలసిన దేమున్నది. నా యాస లన్నియు నడుగంటినవి కావున నన్నుఁగూర్చి రన్నంత చెప్పెదను విందువా ?

విశ — అభ్యంతర మేమి?

చోప — నే నేకపత్నీవ్రతుఁడనని మీరు గర్వపడనక్కఱలేదు. నే నేకభర్తృవ్రతదీక్ష నీక్షణమున నే పూనినాను. నీకు భర్త యెవరని మీ రడుగుదు రేమో — మీరే — ప్రాణము హరియింప విడుచు వఱకుఁ బరపురుషుఁ దలఁపనైనఁ దలఁపను. నా సాహసము నా నియమము చూచుకో! దాసిదాని కేమి యీనియమ మేమని మీరు వెకవెక లాడవచ్చును — దాసిదాని నాక్షేపించుటలో నందము ఘనులే — తలపైఁ గట్టెమో పున్నవాఁడే ఘనుఁడైనప్పుడు కిరీటమున్నవానిమాట చెప్పవలయునా? తొంబది

వ్యాపృతులుగల మగవాఁ డేకపత్నీవ్రతుఁడైనాఁడనఁగ విశే
ష మేమియు లేదమ్మా. కాని పురుషానురాగమే జీవనమునకు
జీవనమైన యాఁడుది యేకభర్తృవ్రతదీక్ష నెఱపినయెడల నెంత
విశేషమో చెప్పవలయునా? అందులో దాసి—ప్రక్కనిండే
కడుపునిండైన దాసి—విటులవృద్ధినిబట్టి గౌరవవృద్ధిగల దాసి
యేకభర్తృవ్రతదీక్షయే నెఱపినయెడల నప్సరస లంతరిక్ష
మునఁ దాండవ మాడవలసినదే-దేవతలు నాతపస్సునకుఁ దహ
తహలాడి తిరుగ విష్ణువు నవతరింపఁజేయవలసినదే—అదిగో
నవ్వుచున్నావు. నేను గర్వాలాపనే యగుదును, మాటలవడిగల
దాననే యగుదును- ఇది చూచి నీవు నవ్వుచున్నావు కాని-
ప్రాలేయాచలమువలెఁ జలింపనిదీక్ష గలదాననని—

విన—చపలా! క్షమింపుము. నిన్నధిక్షేపించుటకు నేను నవ్వలేదు.
ప్రకృతిలో సర్వజాతులందును సామాన్యమైన సత్యమును
నీవు కప్పిపుచ్చి తద్వ్యతిరేకమును గూడ నుపన్యసించుచున్న
నీసాహసమును జూచి నాకు నవ్వువచ్చినది. ఆఁడుది స్వభావ
సిద్ధముగ స్థిరచిత్త మగవాఁడు చపలుఁడు. ఇది ప్రకృతిస
త్యము. అందుచే మగవాఁ డేకపత్నీవ్రతుఁడైనాఁడనఁగ విశేష
ము కాదా! అందులో స్వైరవిహారమునకు సహస్రావకాశము
లున్నరాజు స్థిరచిత్తుఁడైనయెడల మఱింతవిశేషము కాదని
యెవరైన ననఁగలరా?

చప—సరే- ఎవరివిశేషములువారు చెప్పుకొని సంతోషించుచున్నారే
కాని ప్రకృతిసత్యము ననుసరించి నడుచుచున్నవారెవ్వరు? పోనీ
నీవే గొప్పవాఁడవు. నీవే సర్వవిధముల శ్లాఘ్యచరిత్రుఁడవు. అ
యిననేమి? ఇక్కడ బద్ధుఁడైయుంటివే. అదిగాక యిక్కడ నీకుఁ
ప్రాణముమీఁదివఱకు వచ్చును గాని రాకపోదు. అప్పుడు

నా ప్రాణ మిచ్చియైన నీ ప్రాణమును గాపాడుట నిశ్చయము. నిశ్చయము. ఇది నా శపథము. మీఁదఁ జేవైచుటకైనఁ గన్నుపూర్తిగా విప్పి చూచుటకైన నొల్లనిభర్తప్రాణములు కాపాడిన యీదాసియె యాచక్రవర్తికంటె ఘనురాలని లోకముచేఁ గొనియాడఁబడుదును. ఇఁక నట్టె మాటలాడను. నేను నారాణిని సేవింపఁబోవుదును. నమస్కారము.

(నిష్క్రమించును.)


విన — అహో! ఎంతటిదాసియో! దీనియనురాగము యథార్థమనుటకు సందియము లేదు. మంచికట్టుదిట్టమైన మనస్సుగలదివలెఁ గూడఁ గనఁబడుచున్నది — పాప మాశాభంగమునొందిపోయినది; ఏమిచేయవచ్చును? ఇంతమహాదురవస్థలో నున్న నాకెంతయో మేలుచేయుటకు వచ్చియున్నది. అయిననేమి? నే నట్టి యవకాశ మొందఁదగను. కారాగృహముననే యుండెదను.

గీ. అస్మదీయదిగ్జయపరి । వ్యాప్తి కింత
భరతఖండమె మిగుల స్వ । ల్పం బటంచుఁ
గొట్టకొన్నాడ నిప్పుడీ । కొట్టె నాకు
నతిపరీణాహసంపన్న । మయ్యె నహహ!
కాలికున్నను బల్లతోఁ । గలిచిపట్టి
గ్రీవములపైకి దుముకుచు । వనమునంత
అంకెలిడి దద్దరించుచు । వృక్షశాఖ
మెలుకఁబోనులో నిముడంగ । వలసె నేఁడు;
నేఁడు భాగ్యాధికత మఱి । నాఁడు ముష్టి
నేఁడు రాష్ట్రపాలన మఱి । నాఁడు కార
నేఁడు శక్రభోగము మఱి । నాఁడు చావు
జనవరున కిట్టి లీపప్రపం । చంబు దొరల్పె.


ఆ. మొలను గోచితోనో । తలపైఁ దురాతోనో
యేకరీతి దినము । లేఁగ మంచి
మొగుడుడిగుడుబాధ । మృతిని మించినమృతి
విషమగతియె సృష్టి । విధము కట్టా!

ఆహా! ఎంతటురవస్థ సిద్ధించెను! నేను లేకపోవుటచే సైన్యము చెల్లా చెదరయిపోయినదేమో! మంత్రులేమియాలోచించుచున్నారో? దామోదరశర్మ నన్నాశ్రమమునవదలి యేఁగుట కెంతియో సందేహించినాఁడు. నేను స్త్రీరాజ్యమున బద్ధుఁడనైతినని యాతఁడు గ్రహింపలేకుండునా? ఏమో? ఇక్కడ కాతఁడు సైన్యముతో వచ్చి కోటను ముట్టడించునా? నాప్రాణము లీ రాణి చేతిలో నుండఁగాఁ దా నంతపని చేయునా? ఓ కరో యిద్దరో, ప్రచ్ఛన్నముగనో బహిరంగముగనో వచ్చి యిచ్చటివ్యవహారము లన్నియుఁ దెలిసికొని తరువాతఁ జేయఁ దగినది చేయుఁగలరని యనుకొందును. నిద్ర వచ్చుచున్నది. ఆప్రక్కను బండుకొందును.

(నిద్రించును.)



ఇది తృతీయాంకము.



శ్రీ

చూడామణి.

చతుర్థాంకము.



ప్రదేశము :—స్త్రీరాజ్యమునఁ గోట.

[ప్రవేశము—కోటబురుజులనడుమ జగన్నాథుఁడు, సీతారాముఁడు]

జగ—సీతారాముఁడా ! ఏదో పెద్దసేన కోటను ముట్టడించు నని సేనాధిపతమ్మ చెప్పినదఁట. ఏదియుఁ గనఁబడదేమిరా?

సీతా—సేనాధిపతమ్మకుఁ బిఱికితన మెక్కువరా? ఆమెకుఁ దలకాయ చిన్న గుండెకాయ పెద్ద- చూడలేదఁటరా? మొన్నరాత్రినుండి కోటతలుపులు బిగించుకొని సైన్యమునంతను లోపల నమర్చుకొని రాణిగారితోఁగూడ లోన నందఱుఁ గూరుచుండి గుసగుస లాడుచున్నారు.

జగ—మన మింతలో యుద్ధానికి సిద్ధపడి యుండనక్కఱలేదని మంత్రి మందాకినమ్మ చెప్పినదఁట కాదా?

సీతా—మంత్రి రవంత నామనస్సునకు నచ్చినదిరా. ఆయమ్మకుఁ బిఱికితనము లేదనలేను గాని యంతో యింతో తెలివి యున్నది. ఈసేనాపతమ్మ పట్టిమట్టిముద్ద. తెలివితేటలు లేకపోయినఁ బోనీ—ఏవో నాల్గుమాటలైన నాడవలయునా? అదిగూడ సున్నయే. ఇంక ధైర్యము చూడఁబోయిన నీసొగసుగా నున్నది.

మొత్తముమీఁదమాత్రమేమాఁడుదానికి మగవానిచేయిగెలువఁ గాని గుండెనిబ్బరము కలుగుటమాత్రము వట్టిది.

జగ—ఛీ- ఛీ- అదేమిమాటరా? మనరాణిగారంత పౌరుషము మఱెవ్వరైన నున్నారంటరా?

సీతా—రాణిగారిమాట వేఱురా? రాణిగారైనప్పు డాఁడుదా మగదా యని చూడనక్కఱలేదు. రాణిగా రనఁగ మగ దన్న మాటయే. ఎందుచేతనో యడుగవేమి? కిరీటము నెత్తిమీఁది కెప్పుడువచ్చినదో గుండెలలోని కప్పుడే పౌరుషము వచ్చిన దన్నమాట- దీనిలో నున్నకిటుకిది రా.

జగ—సరి- దీని కేమి కాని, నే నడిగినమాట కేమి చెప్పితివి?

సీతా—ఏమడిగితివి?

జగ—రాణిగారితరువాత మనకు మంత్రియేకదా- మంత్రి యింతలో యుద్ధ మక్కఱలే దన్నప్పుడు సేనాపతమ్మ యింత యుద్ధప్రయత్న మేలచేయవలయును?- రాష్ట్రములో మంత్రి పెత్తనమా సేనాపతమ్మ పెత్తనమా?

సీతా—రాష్ట్రములో నొకని పెత్తనమన్నమాట యేమి? ఒకప్పు డొకనిపెత్తనము ఇంకొకప్పు డింకొకనిపెత్తనము. కోటలో ధనముండి యందఱు సుఖముగా నుండినప్పుడు మంత్రిపెత్తనము—గుద్దులాటవఱకు వచ్చినప్పుడు సేనాధిపతి పెత్తనము. రోగాలు వచ్చినప్పుడు వైద్యుని పెత్తనము- శుభకార్యమైనప్పుడు దాసిదాని పెత్తనము—ఎవఁడైన గుటుక్కుమన్న యెడలఁ బురోహితుని పెత్తనము—తుట్టతుదకుఁ గొత్తవాఁ డెవఁడైనఁ గోటలోకి వచ్చినప్పుడు నాది నీది పెత్తనము- ఈ పెత్తనాలకు హద్దేమి?

జగ—ఇఁకఁ బ్రభువుగారి పెత్తన మెక్కడ?

గి—పుచ్చుకొన్నవారివలనను బుచ్చుకొనివారి వలనను దిట్లు తినుటలో—

పృభువును దిట్టినవాఁ డెన్నటికి బాగుపడఁడనుకో. పాపము మూటకట్టుకొనుటకుఁగాని రాణిగారిని దిట్టుట యెందులకు? రాణిగారియంత యమ్మగారి నీసృష్టియంతలోను మఱియొకరిని జూపుము. చెవి గోయించుకొందును. అంతే? నిద్రలేచి యామెకు మ్రొక్కుకో. అన్నిపాపా లెగ్గిరిపోవునో లేదో. పుచ్చుకొన్నవాఁడు తిట్లే. పుచ్చుకొననివాఁడు తిట్లే యంటివి. మనసా మ్మామెయొద్ద దాఁపఁబెట్టితిమా యేమి? అ. అ. చూడు సీతారామన్నా! ఎవనినో తెచ్చి కోటలో దాఁచివారఁట. ఊరిలో నొక్కటేగోలగాఁ జెప్పుకొనుచున్నా రేమిరా?

సీతా—చచ్చుచుండకొడుకులు కాకపోవునెడల నీమాత్రమున కింత గోల యెందులకు? చపలకుఁ దగినమగనిని—తగిన యనఁగా నేమితెలియునా? చిన్నవాఁడు రోగము రొచ్చులేని వాఁడు అట్టె యాసలేను. రెండమూఁడులక్షల రాఁబడికల రవంతరాజ్య మున్నవాఁడు బుద్ధిమంతుఁడు సొగసరి రాణిగారి చెప్పుచేఁతలలో నుండువాఁడు—అట్టిమగనిని దీసికొని రావలసినదని శీనాపతమ్మగారితో రాణిగారు సెలవిచ్చినారు—అందుపై నాయమ్మ తిరిగి తిరిగి యొక్కనిఁ దెచ్చి కోటలో దాఁచి పెట్టినది.

జగ—బుద్ధసన్యాసమ్మవంటి రాణిగా రేమి? అట్టిమాట చెప్పుట యేమి? నేను నమ్మను. పోసీ. తెచ్చినమగనిని దాఁచిపెట్టు టెందులకు?

సీతా—ఆపిల్లవానితల్లిదండ్రిల కీలోపల తెలిసినయెడల వా రాతనిఁ దీసికొనిపోవుదురు. అదిగాక చపల శూర్పణఖను మించిన

రాకాసిముండ—దీనినిగ్గాంచి యాతఁడెక్కడఁ బుంజాలుగ్రాం పుకొని పాఱిపోవునో యని యాతనిని యజ్ఞపశువుకిందఁ బం ధింపవలసివచ్చినది.

జగ—నీవు చెప్పినమాట నాకేమియు నచ్చలేదు. సరే అతనిని దాఁచిపెట్టినారు—కోటలోతలుపుల, కారాత్రినుండియే తాళ ములువైచు టెందులకు?

సీతా—ఇంతమతిమాలినపెద్దమ్మ వేమిరా ? ఆతనిసంబంధు లెవ్వరు కోటలోనికి రాకుండుట కని తెలిసికొనలేవఁటరా ?

జగ—ఎవరయ్యా-ఎవరయ్యా- దూరమున నుందుము. కోటలోనికి రా వీలులేదు.

[దామోదరశర్మ ప్రవే॥]

దా—ఉదయమునఁ బదిగంటలైన నింకఁ దలుపులు తెఱవరేలా?

జగ—ఎన్నియుదయములైన మా కేమిలెక్క. మాయిష్టమువచ్చిన ప్పుడు తెఱచెదము. నీకేగోడవ యెందులకు పోవయ్యా

దామో—(తనలో) మామహారా జిక్కడనున్నట్లు స్పష్టము. తలుపు లిట్లు బంధించుకొనుట కేవలము బుద్ధిహీనత. మా కాయువు పట్టయిన మామహారాజు వారియధీనుఁడైనప్పుడు తలుపులు తీసియున్నఁ బ్రమాద మేమి ? మేము సేనలతోఁ గోటలో బలాత్కారమునఁ బ్రవేశింతుమా ? (ప్రకా) మొన్న రాత్రి యిటకుఁ దీసికొనిరాఁబడిన పురుషుఁడు సుఖముగా నున్నాఁడా ?

సీతా— నీ వాతనితండ్రివా యేమి ?

దామో—(తనలో) ఇఁక నేమి, మామహారా జిక్కడ నున్నట్లు మఱింత స్పష్టమైనది. ఆహా ! అనుమానించినట్లే యయినది.

(పత్రికా) మీరొకరు పోయి కాశ్మీరదేశమంత్రి వచ్చినాఁడని మీరాణిగారితోఁ గాని మంత్రితోఁ గాని చెప్పెదరా?

సీతా — మీరు మంత్రులా బాబూ! దండాలు. కాశ్మీరదేశ మనఁగా రామేశ్వరముదగ్గఱదే కాదా బాబూ! ఎండుగ వచ్చుచున్నది. కొత్తపంచెలఁ గట్టుకొందును.

దామో — ఆలాగే.

సీతా — జగన్నాథా! నీ విక్కడనుండుము. నేను పోయెదను.

(నిష్క్రమించును).

దామో — జగన్నాథా! ఏదో యుద్ధప్రయత్నమున మీరాజుగారున్నారని యూర ననుకొనుచున్నారు. మీవా రెవరిమీఁదినైన యుద్ధమునకుఁ బోయెదరా? మీపై నెవరైన యుద్ధమునకు వచ్చెదరా?

జగ — మేము తక్కువభటులము. మా కీపెద్దమాట లేమి తెలియును బాబూ!

[నేపథ్యమున]

ఆమంత్రిగారిని రవంతసేపు కోటగుమ్మముప్రక్కనున్న నిరీక్షణశాలలో గూరుచుండుమని చెప్పుము. కోటతలుపులు తెఱచుటకు రాణిగారి యాత్తరువైనది. నీవు పైనుండనక్కఱలేదు. ఇఁక దిగుము.

జగ — అయ్యా! వాఁడు చెప్పినది వినఁబడినది కాదా! మీ రాప్రక్కగదిలో దయచేయుఁడు. నేను పోవుదును.

(ఇద్దఱు నిష్క్రమింతురు).

ఇది విష్కంభము.

ప్రదేశము:-కోటలోని సభాశాల.

[ప్రవేశము:-పద్మావతి, మందాకిని, దుర్గ, దామోదరశర్మ.]

మందా—మీరేల మాకు దర్శన మిచ్చితిరని రాణిగారు మిమ్మడుగుచున్నారు.

దు—వేఱె చెప్పనేల ? వారిరాజుగారి నిమ్మనియడిగి తీసికొని పోవుటకు—

దా—మా రాజుగారి నిమ్మని మిమ్ము యాచించుటకు వచ్చినవాఁడను గాను. అట్లు యాచించుట నాకుఁ దప్పని కాదు. నేను బ్రాహ్మణుఁడ నగుటచే నాకు భిక్ష జన్మస్వాతంత్ర్యమే అందులో స్వహితాభిలాషచేఁ గాక లోకహితార్థమై మాప్రభువును మాకిమ్మని యాచించుట నాకు బొత్తిగాఁ దప్పుకాదు. కాని మారాజుగారి కది లోపము కావున నేనట్లు యాచింపరాలేదయ్యా.

మం—మంచిమాటయే కాని మీ రెందులకు రాలేదో చెప్పుమని మా రాణిగారు మిమ్మడుగలేదు—ఎందులకు వచ్చినారో చెప్పుమని—

దా—మందాకినమ్మా ! ఆసంగతి యెఱుఁగకపోలేదు; కాని బుద్ధిమతియైన దుర్గమ్మ యుద్దిష్టముగాఁ జెప్పుటచే నట్లనవలసి వచ్చినది. రాజ్ఞీమణీ ! మా రాజుగారిని మీరు మోసముచేఁ దెచ్చినారు. బాహుబలము చాలకపోవుటచేఁ—బాప మట్లు చేయవలసివచ్చినది. మీస్థితి కనుగుణమైన పనిని మీరు చేసినారు. ఆమాట యిప్పు డక్కఱలేదు కాని నాదొక్క ప్రార్థన మున్నది. మా రాజుగారి మంత్రినగుటచే నాయన తరువాత నేను మీకుఁ బ్రధానశత్రుఁడను. శత్రుబంధనము కాఁదగినది. కావున నన్ను మీరు బంధింప వేఁడుచున్నాను.

ప—మిమ్ము బంధింపవలసిన యావశ్యకత మాకేమి యున్నది?

దా—మీకుఁ గేవల మావశ్యకమని నేను మనవిచేయలేదు. నాకే యది యావశ్యక మగుటచేతను మిమ్మట్లు ప్రార్థించుచున్నాను.

దు—ఇద్దఱు కలసి పాఱిపోవుటకా యీయాలోచనము?

దా—మే మట్లు పాఱిపోవువారము కాము.

దు—ఏమో! ఈమాటల కెక్కడకు?

ప—దుర్గా! అధిక్షేపింపకుము. మోసముచేఁ దేఁబడినవాఁడు పాఱిపోయినను దప్పులేదు. మనకు మోసము ఘనమై వానికిఁ బాఱిపోవుట తప్పగునా? రెండును సమానములే; కాని దామోదరశర్మా! మాచే బధింపఁబడుట నీ కావశ్యక మేలయో చెప్పకపోయితివి.

దా—వినయాదిత్యమహారాజు నేను నత్యంతమిత్రులము. ఒక్కచోఁ జన్మివృకొని, పండుకొని, యాటలాడి బాల్యమును గడపినవారము. అతఁడు నాకు బహిఃప్రాణము. అతఁ డొక్కఁడు కారాబద్ధుఁడై యుండుట నాకు బహుదుస్సహముగ నున్నది. నన్నుఁ గూడ నాతనితో బంధించి నావ్యథ మాన్పి పుణ్యము కట్టికొనుటకై ప్రార్థించుచున్నాను.

దు—ఆతనికొట్టులోనే నిన్నుఁగూడ బంధింపవలయునా?

దా—అదియే నాప్రార్థన. ఆతఁడు పరమసుఖవిహారి మహాభోగి. కారాగృహవాసమున మిగుల శ్రమ మొందుచుండును. ఆయనకు నాచేనైన యుపచారము లొనర్చుచు నాతని సేవించుచు నాతనువును సార్థక పఱచుకొందును. కటాక్షింపుము.

పద్మ—(అప) మంత్రీ! ఆయనను బహుగౌరవయుక్తముగ నాదరించుచు నాయన కుచితోపచారముల నాచరించుచు మహా-

రాజప్రవృత్తి యంతయు నిర్వహింపవలయు నని భటులకాజ్ఞాపించితివి కాదా?

మందా—(అప) ఆవిషయమున సేనానాయక పెత్తనమగుటచేత నే నేమియుఁ జేయలేదమ్మా!

ప—(అప) దుర్గా! వినయాదిత్యమహారాజునకు మహారాజార్హములైన యేర్పాటులొనర్చితివి కాదా?

దు—(అప) అమ్మా! ఆయన నట్లు గౌరవింపవలయునని మీరు సెలవీయకపోవుటచేత నే నేమియుఁ జేయలేను. రాజద్రోహకరుల నుంచుకొట్టులో నుంచితిని.

ప—(అప) నేను చెప్పకపోవుటవలన నీవూరకుంటివా? చెప్పలేదన్న తప్పు నాపై వైచితివా? నేను చెప్పనేల? ఎవరి నెట్లు గౌరవింపవలయునో నీకుఁ దెలియదా? అతనిని రాజద్రోహకరుల నుంచు నినుపబోనులో నుంచితివా? అతఁ డెట్లు రాజద్రోహుఁ డగును? అతఁడు మనభృత్యుఁడా? ఉద్యోగియా? సామంతుఁడా? అతఁడు మనతలపై హిమాలయమంత నెత్తుగ దాటిపోయిన మహాఘనుఁడే—అతఁడు రాజవిధి ననుసరించి మనకోటపై దాడివెడలుదు నని వార్తనంపినాఁడు. అది రాజద్రోహమా? నిజముగా మనమే యాతనికి ద్రోహ మొనర్చినాము. వీరాధివీరుఁ డైనయాతఁడు మనకు యుద్ధవార్త నంపఁగ మన మేమిచేసితిమి? మనకు లేని మగయంగులను దెచ్చుకొని యందుపై సన్యాసమును దెచ్చుకొని యాతని గొంతులో నుమ్మెత్తగింజలద్రావకమును బోసి యిక్కడకుఁ దెచ్చి మహాకార్యమొనర్చితిమని విఱ్ఱవీగుచుంటిమి. అంతటితో నూరకుండక గజరాజును దెచ్చి గాడిదెసాలలో నుంచితివి. ఆతని మోస

ముచే బంధింపఁగూడదని. నే నెంతచెప్పినను మీరు వినక నా కీయపత్రిత్వఁ దెచ్చినారు.

మం—(అప) అమ్మా! క్షమింపుము. మొన్న రాత్రియే కదా యీయన నిక్కడకుఁ దెచ్చినది. తగిన యేర్పాటు లొనర్చుటకు దుర్గమ్మ కింక వ్యవధి చాలదు కాఁబోలు ఈసాయంకాలములోపల నాయనకన్ని—

ప—(అప) చాలు చాలు! (ప్రకా) దామోదరశర్మా! మీ మహారాజున కింతటినుండి యుపచారలోప మేమియు జరుగకుండునట్లు మోఘములైన యేర్పాటు లొనర్తును. ఆయన మానసికశ్రమ మును మేము నివారింపలేము కాని దేహశ్రమ మేమియు నాయనను బడనీయము. నాయుద్యోగు లాతనిని బూలలోఁ బెట్టి యాదరింతురు. కావున నీ విందుకొఱకు బద్ధుఁడవు కా నక్కఱలేదు. కాని దామోదరశర్మా! ఒక్కమాట. నీరాజు బద్ధుఁడైనపుడు నీవు స్వేచ్ఛతో నుండి నీరాజునకు స్వేచ్ఛ నొసఁగుటకై భూమ్యాకాశములను గలుపుటకైనఁ బ్రయత్నింప వలయును గదా! అట్టిప్రయత్నమును బూర్తిగా వదలుకొని నీవుకూడ నాతనివలెనే కాలుసేతులు కట్టుకొని కొట్టులోఁ గూరుచుండి యాతఁ డొక్కనిశ్వాస మీయగ నీవు రెండు నిశ్వాసముల నిచ్చి, యాతఁ డొక్కబాష్పము విడువఁగ నీవు నాల్గుబాష్పములు విడిచి యొకని నొకరు చూచుకొనుచు నుండినందువలన నీకు లాభమా, ఆతనికి లాభమా? నీమిత్రులు మెత్తురా? నీశత్రులు వెత్తురా? నీ వాతని మంత్రివైనందులకు నీవు బుద్ధితో నాతని ఋణమ్మును దీర్చుకొనవలసి నదా? కన్నిటితోఁ దీర్చుకొనవలసినదా?

దామో—అమ్మా! అంతస్పష్టముగా నడిగినారు కావున నేనును

స్పష్టముగనే చెప్పెదను. మాకు మహాసైన్య మున్నది. మా దానిలో నెనిమిదవభాగమైనను మీకు లేదు. మీసేనేమి మాయెదుట సూర్యునిముందు చుక్కవంటిదైనఁ గాదు. నేను కన్ను పూర్తిగాఁ దెఱచినయెడల మీ రట్టె భస్మమగుదురు. అయిననేమి, మారాజు మీకు వశుఁడై యున్నాఁడు. నే మొక రవంతమందు బగ్గు మనిపించునది? లోకైకదీపమైన మారా జు నష్టాని మీరేకొర్పెదరు, తరువాత మీరాష్ట్రమంతయు గం ప్పి పశ్చిమసముద్రమున మేము పాఱవైచిన నైననేమి? ఇది యో గము? నే నిట్లంటినని మీ రేమియుననుకొనవలదు. మాక ము పెద్దది. మీది యణుమాత్రము. మాముందు మీరాష్ట్ర ము కాలిక్రిందకప్పయంతైనఁ గాదు. ఎంతపెద్దవారమైన నేమి? మాబల మిప్పుడు ప్రకటింపఁదగదు. మాయచే మారాజును సంగ్రహించుకొనిపోవుదమని యోజించితిని. మోసముచే దు టకు మామన మొప్పినది కాదు. ఏదియేమైన సరియే కాని మా రాష్ట్రప్రతిష్ఠపైనట్టిమచ్చఁ దగుల్చుకొనుటకు మేము సాహసిం పలేకపోయినాము. మేమేమియల్పులమా? బల శూన్యులమా? కాంతలమా? తుచ్ఛమైనజంతువులమా? కృష్ణార్జునులవంటి ఇప్పటి కశ్వత్థామప్రభృతినిసూర్చి తిట్టుచున్నారు. దుర్యోధన దినమునఁ జక్రముచే సూర్యుని రవంత మాయమొనర్చినవా లకు శ్రీకృష్ణభగవానునినే పెదవివిఱుచుచున్నారు. పాండవబలములు కొంచెము పెచ్చుతగ్గు సమానములు. మా బలముముందు మీబలము మృగేంద్రముముందు సృగాలమువంటి దైనఁ గాదే. అందుపోతుములవంటివారికొని మీయోగులను దెచ్చికొని యందుపై సన్యాసమును స్వీకరించి మీకు మమ్ము మోసపుచ్చినారు. మీ రట్లుచేసినారని మేము కష్టపడకొని

రైక దొడిగికొని జడలబట్టసింగారమును దలపై సంతరించు
కొని మిమ్ము మోసపుచ్చునంతటి హైన్యమున కంగీకరింపఁ
గలమా? మీకు మగవేసమును ధరించుట కొంతఘనత కాని
మాకు స్త్రీవేషధారణము కేవలము లాఘవము కాదా? ఆఁడు
వేసములను—

వ—అయ్యా! అంతటితో నాఁగుము. ఆ! ఎట్లు! ఆఁడుది మగవేసమూ
నుట యాఁడుదానికి ఘనతయా! మగవాఁడాఁడువేషము ధరిం
చుట మగవానికి లాఘవమా? ఆఁడుది పిఱికిపందయా? మగ
వాఁడు ధైర్యశాలియా? ఆఁడుది మోసకత్తెయా? మగవాఁడు
ధారాళవర్తనుఁడా? ఆఁడుది మగవానికంటె ధైర్యమున సత్య
మునఁ దక్కువయని నీ వెట్లు స్థిరపఱచితివో ముందు చెప్పుము.
నిన్ను బద్ధునిఁజేయుటయో మానుటయో తరువాతఁ జూడవ
చ్చును.

దా—అమ్మా! ఆ సంగతి నేను స్థిరపఱుపనక్కఱలేదు. మీరే స్థిరపఱి
చుకొన్నారు. మీది యొకరాజ్యముకదా యని యెంచి మేము
ధైర్యముగ ధారాళముగ మీపై దాడివెడలుదుమని వార్త
నంప సరే యని మాకుఁ బ్రత్యుత్తర మిచ్చి మీరేమిచేసినా
రు? అయిదామడలు మీరు ముందుకుఁబోయి దొంగమఠము
కట్టించి దొంగవేసములు వేసి దొంగపాటలచే నాతని నాక
ర్షించి దొంగభక్తిచే నాతనిమనస్సు మఱల్చి ఫలములోనో
పానీయములోనో మత్తుమందు కలిపియిచ్చి—ఏమమ్మా!
ధర్మమమ్మా! అదినిజమేనా?

దు—నిజమే. అయిన నేమి?

దా—మహారాజునకు మైకమొనర్చి చంకఁ దీకించుకొని యిక్కడ
కుఁదోయించి కొట్టులో బిగముపెట్టి సంగనాచులవలెఁ గూరు

చుండినారు. ధైర్యమున కిది లక్షణమేనా? సత్యమున కిది లాం
ఛనమేనా? మాకు ధైర్యము లేదు కావున మే మట్లుచేసితిమ
నియు, మాకు సత్యము లేదు కావున మే మట్లుచేసితిమనియు
మీసత్యధైర్యశూన్యతను మీ రేస్థిరపఱుచుకొనియున్నప్పు
డింక నే నేమిస్థిరపఱుపవలసినది?

పద్మా—(అప) మంత్రీ! సేనానీ! చూచితిరా — బల్లెము తీసికొని గుం
డెలలోఁ బొడుచుచున్నాఁడు. కొఱకచ్చుబుచ్చుకొని కన్నుల
లోఁ ద్రిప్పుచున్నాఁడు.

దు—(అప) రాజును జావునెడల నన్నిబాధలును వదలును.

మం—(అప) ఇదివఱకొనర్చినదే తప్పుగా రాణిగారు పరిగణించి
పరితపించుచున్నప్పుడు నీ విట్లనుట తగునా? పద్మా! మీ
రిట్లాతనికిఁ బ్రత్యుత్తర మిండు. (చెవిలోఁ జెప్పును)

ప—(అప) అది కొంతబాగుగనే యున్నది (ప్రకా) దామోదర
శర్మా! మీరాజునకు భయపడి మే మాతని నిటులఁ జేలేదు.
మే మోడిన ట్లొప్పుకొనవలసినదని మీరాజు తనరాయబారిచే
మాకుఁ దెలియఁబఱచినాఁడు. తనకెంతబలమున్నను స్త్రీరా
జ్యమందుఁ దన కంతయుగౌరవము తగదు. తానే గెల్చునని
తన కంత తెగనీల్గు తగదు. అట్టిపరుషములైనమాటలు తా నాడు
టచే నాతని కందులకై తగినశిక్ష యొసఁగి బుద్ధి తెప్పించుటకు
నే నట్లుచేసితిని. అంతేకాని, మేము సత్యహీనలము కాము.
ధైర్యహీనలము కాము. తప్పుమాట నాడితివి. జాగ్రత్త.
ఒకలు తెలిసికొని మాటలాడుము.

దా—నేను మీయెడఁ దప్పాడినట్లు మీరు చెప్పుచున్నారు.
కావున నన్నేల శిక్షింపఁగూడదు? ఇదిగో నాయాయుధము
ను బాఱవైచినాను. నన్ను బద్ధునిఁజేయుటకు మీ యిష్టము కా

కున్న యెడల వధింపుఁడు. మహాసంతోషముతోఁ బ్రాణములు విడుతును.

ప—నిన్నుఁ జంపవలసినంత నేరము నీయందు మా కేదియుఁ గనఁబడ లేదు.

నా—అమ్మా! అలాగా? ప్రాణముతీసికొన్నఁగాని ప్రాణముపుచ్చు కొనరు కాఁబోలు! (కత్తితీసుకొని) ఇదిగో నే నిప్పుడు మీ సేనా నీకఁడను గలిగెదను. అటుపైన నన్నుఁ జంపుఁడు. అమ్మా! మా మహారాజు ప్రాణములుమాత్రము నిరపాయముగ నుండ వలెను. (లేచును.)

దు—(తొందరతో) ఎవ డక్కడ? త్వరగ భటులు కొంద ఱిక్కడకు రావలయును. (లేచును)

ప—దుర్గా! తొందర యేమియు లేదు. కూరుచుండుము.

దు—అమ్మా! ఈతఁడు తొందరతో మాటలాడుచున్నాఁడు. ఈతనిని జంపుటకు నాజ్ఞ నీయవలయును.

దా—సేనాపతమ్మా! నేను కోరున దదియే. శత్రువయ్యును నాకు మహోపకారమును జేయుచున్నావు. రాజ్ఞీమణీ! ఇఁక సందేహింపకుము. మీకత్తికి నారక్త మంటనేలయని సందేహము మీకున్న యెడల నిదిగో నాకత్తి—

ప—నిన్నుఁ జంపిననింద మాకెందులకయ్యా?

దా—ఒక్కమాట మీ రవలీలగ సునాయాసముగఁ జక్రవర్తిని బట్టితిరే. యుద్ధమందా? ఊహు—అతఁడు వెన్నెలలో నిరాయుధుఁడై చల్లగాలికి రాత్రివేళఁ బైని నుత్తరీయమైన లేకుండఁ దిరుగుచుండఁగా మీ రాతనిని బట్టితిరే. మందులసాని కాకినిబట్టుకొనుటకంటె సులువుగ నాతని బట్టుకొంటిరే—ఇంతకాలమునుండి యుద్ధములు జరుగుచున్నవికదా! యుద్ధతంత్రమును

గూర్చి యీతశాస్త్ర ము [illegible] [illegible]
జాయునీరు కాని [illegible] [illegible]
దాపయోగి [illegible] విరిని వి [illegible]
విచిత్రకల్పనము కాదా ? [illegible]
వలను వేసి [illegible] తుక [illegible]
[illegible] యే [illegible] ?
[illegible]
మీకు బాణము [illegible]
రపుసీసాలను వజ్రశస్త్రములను [illegible]
మొనర్పు [illegible]
అకు మనకు [illegible] ? [illegible]
[illegible] మున్న మీ [illegible]
చున్నా నే—మీరు [illegible] ? [illegible]
యుచున్న దివ్యము [illegible] ?
మీవంటివాఁడేనా [illegible]
[illegible]
[illegible] తగునా? [illegible]
[illegible]
తు [illegible]
నేను [illegible] నన్నా [illegible]
[illegible]
[illegible]
[illegible] ? [illegible]
[illegible]
[illegible] ? [illegible]

[illegible]హత్య చేసికొని పాపము కట్టుకొనుటకంటె శత్రురాజు చేఁ జచ్చి పుణ్యము పొందుట శ్రేష్ఠమని భావించి మిమ్మాశ్రయించి [illegible]—రక్షింపుడు అనఁగ రక్షింపుము.

స— [illegible] అటుపైన మీసేనను మిగిలినవా [illegible]?

దా—పుణ్యాత్మురాలా! సంతోషము. మాసేన యిదివఱకే అనఁగ మారాజు కానఁబడక పోవుటచేతనే కొంత చెల్లచెదరయినది. నేఁడో రేపో మిగిలిన సైన్యము బయలుదేఱి మారాష్ట్రమును చేరుదురుగాఁబోలు.

స—[illegible] మీరు మాతో యుద్ధమునకు రానేరారా?

దా—అమ్మా! [illegible] యుద్ధమొనర్చువారితో యుద్ధము కాని [illegible] విష[illegible] [illegible] గలిపి గౌరీపాషాణమును [illegible] గలిపి[illegible] గూరుచుండి మారణకర్మమొ నర్చు[illegible] మాకు యుద్ధమెందులకు? ఇంతకును మారా [illegible] మే [illegible] యుద్ధము చేయుదుము?

స—[illegible] మీ [illegible] చేసిన మోసముల జేసెదరా!

దా—[illegible] యుద్ధమారంభించిన తరువాత యుద్ధభూమిలో [illegible] మారా[illegible] యెంత మోసము చేసినను సహింప [illegible] ముప్పదిమైళ్ళదూరములో మా [illegible] యుద్ధచింతయే లేకుండ వినోదించుచుండఁగ [illegible] ద్రోహము చేయవచ్చునా? మీరు [illegible]చుకొన్న మోసము [illegible] రాజులకు విసము పెట్టలేదుం [illegible]? [illegible] మాటయే కాని యతని ప్రాణ [illegible] పర్వతమా పాషాణమా? [illegible] యొకచిన్న గ్రామ

మిచ్చెదమని యాకర్షించుట—ఊల్లంగిపిట్టకూరలో నుల్లిపా
షాణమో స్తంభనలేహ్యములో శంఖపాషాణమో వేసి యి
ప్పించినయెడల శత్రురాజక్కడ ఢామ్—జయభేరీలతో మీ
రిక్కడ ఢామ్—

ప—పిశేషప్రసంగ మేల? మీతో యుద్ధముచేయవలయునని మా
కుం బూర్ణమైన వాంఛ యున్నది. మీరాజును మీకిచ్చెదము.
చేసెదరా ?

దా—అమ్మా! ఇప్పుడు చెప్పిన దామాటయే కాదా ?

ప—మీ రెప్పుడు యుద్ధమునకు వచ్చెదరు ?

దా—కొంతసేన సమీపముననే యున్నది కావున దానిని దీసికొని
పదిదినములలో రాంగలము.

ప—ఎంతసేనతో వచ్చెదరు?

దా—ఎంతసేనతో రమ్మందురో అంతసేనతోనే వచ్చెదము.

ప—మాకుం బదివేలకంటె నెక్కువసైన్యము లేదు మీ కెక్కువయుం
డవచ్చును. మీరు ముప్పదివేలసైన్యముతో రావచ్చును. అం
తవఱకు మేము నిగ్రహింపంగలము.

దా—మీమీంది కంతసైన్యముతో వచ్చుట మా క్షత్రియ కాదా ?
లేంగదూడమీంది కాంబోతు పోవుట లేగకుం బ్రతిష్ఠయైనను
నను నాంబోతున కపయశమే కాదా ? కావున మేము మీ
తో సమానముగం బదివేలసైన్యము తో వచ్చెదము.

ప—మీరు ముప్పదివేలతో రాకతప్పదు. తగ్గించివచ్చునెడల మీరా
జును మీకీయము మీతో మాకు యుద్ధమక్కఱలేదు.

దా—ముప్పదివేలన్న నియమ మెందులకమ్మా!

ప—ఎందులకో చెప్పనా? ఒక్కయాండుది ముగ్గురుమగవాండ్రనీడ్చి
పుచ్చుకొని చావంగొట్టగలదని లోకమునకు రుజువు చేయుట

కు—తెలిసినదా? బలిష్ఠుల మని తామే శౌర్యవంతుల మని తామే యుద్ధనైపుణ్యము కలవారమని మగవారికున్న పొగరుబోతుఁదనము తెగనీల్గుఁదనము నిప్పటి మాదెబ్బతో నెగిరిపోవలయును. పిఱికిదాన నని నన్నుఁ దిట్టుము. నేను సహింతును. మోసకత్తెనని నన్నుఁ దిట్టుము. అంతేకాని నాజాతిని దిట్టెదవా? సృష్టి శోభరణమైన స్త్రీతత్త్వమునే నిందించెదవా? స్త్రీనింద చేసినవాఁడు తనతల్లిని తాను నిందించుకొనినట్లు కాదా? తనతోఁ బుట్టువును నిందించు కొనునట్లుకాదా? తన భార్యయే తనం గెదురు తిరిగి బుద్ధిచెప్పదా? దామోదర శర్మా! శరీరాకృతియే నీతండ్రిది కాని నీయంతస్తత్త్వము నీతల్లిదే కదా—ఈమాత్రపుఁ బ్రకృతిజ్ఞానమే నీకు లేదేమి? నీవు మహాకవివఁట. మీయాస్థానములో నీవే ప్రథానకవివి కాఁబోలు. నీస్వభావజ్ఞానమే యింత చట్టుబండలై పోవఁగ మిఁగిలినవారికి స్త్రీపురుషజ్ఞానమైన నున్నట్లగపడదే—మీశౌర్యముతోనే గాని మీబుద్ధులతో మాకేమి పనియున్నది? మాశౌర్యము మీశౌర్యముకంటె ఘనమని ప్రకటించుటకే మీతో యుద్ధము. మిమ్ము నేమే గెల్చుట సిద్ధించినయెడల "స్త్రీజాతియే మిగుల శౌర్యవంతి"మని మా విజయము నీయాకాశముపై నేఁడు కల్గిన తోఁకచుక్కను సూర్యతేజస్సులో ముంచి పండ్రెండురాసులలోను బండ్రెండుదివ్యాక్షరములను వ్రాసెదము. యుద్ధమెంత శీఘ్రముగ జరుగునో నీసత్యమంత శీఘ్రముగఁ బ్రకటింపఁబడును గావున మీ రెప్పుడు యుద్ధమునకు వచ్చెదరు?

దా—ఎప్పుడో యననేల? పదిదినములలో వచ్చెదమని మనవిచేసితిని గాదా?

ప—నీవు చెప్పినమాట జ్ఞప్తియుండక నే నడుగలేదయ్యా! ఎందాల కని యప్పుడు నే నూరకుంటిని. కొండవసారినుండి నంటివి. ఇప్పుడు నీతప్పేదో చెప్పకుందువేల నాది తప్పనుచు. యుద్ధమునకు వచ్చెదనని కాని రానని కాని యనుటకు నీ కధికారమున్నదా? నీవు మంత్రివి కాని కాశ్మీరరాష్ట్రాధిపుడవు కావే! నిన్న నే నడిగినప్పుడు "అమ్మా! మామహారాజును గనుంగొనకుండ నే నెట్లు చెప్పంగల"నని నీ వనవలసినది కాదా? ఆఁ, ఎంతవాఁడవైతివి. రాజవే నీవని యనుకొనుచుంటివే. నీ మాట నీరాజు వినువాఁడే యైనను నీవు మాటవరుసకైన నాతని గౌరవమును దక్కింప నక్కఱలేదా? నీబుద్ధివలన నే ఘనకార్యము జరిగినను నది రాజువలననే జరిగినట్లుగా నీవు చెప్పవలసినదే కదా! మంత్రినని చెప్పుచున్నావే—మహావిద్వాంసుఁడవని వినుచున్నామే—మంత్రి ప్రవర్తన మిట్లే యుండవలయు నని మీరాజనీతిశాస్త్రము చెప్పుచున్నదా యేమి? మందాకినీ! మనవైపు రాజనీతి యెట్లున్నదో యాతనితోఁ జెప్పుము.

మం—చిత్తము.

దా—అమ్మా! అక్కఱలేదు. రాజనీతిశాస్త్రము. మీవైపుదొకటియు మావైపుదొకటియునా? నాది తప్పయిన క్షమింపఁదగును. మీపై యుద్ధమునకు వచ్చెదనని మామహారాజిదివఱకే వార్తనంపినాఁడు. కావున నావార్త ననుసరించి తప్పక యిప్పుడు వచ్చెనను ధైర్యముతో నే నట్లంటినే కాని నేను స్వతంత్రుండనై నను గర్వముతో నట్లనియుండలేదు. అమ్మా! నేను భటుఁడను. నా ము తెల్లవాఱి చేయుచున్నవన్నియుఁ దప్పులే. చదువుకొన్న రాజనీతిశాస్త్రము నేను పరాకుపడినఁ బడియుండవచ్చును.

బుద్ధిపూర్వకముగనైన నుల్లంఘింపవచ్చును. అట్టితప్పులోనర్చుట భటులమైన మాతలవాసిత. మీరు ప్రభువులే- ప్రజాశాసకులే- దోషశిక్షకులే- ఎప్పుడో యుద్ధమునకు రాఁబోవు రాజునకు నడిదారిలో మత్తుమందు పెట్టుమని యారాజనీతిశాస్త్రమున యుద్ధప్రకరణమందున్నదేమో మంత్రిచేఁజదివింపుఁడు.

ప ఆ- లేదనుచున్నావా? సరిగా మే మొనర్చినట్లు లేకపోవచ్చునేమో- కాని శత్రుభూపతి దారిలోపల వృక్షములు నఱికివేయవలయుననియు, గోతులు త్రవ్వింపవలయుననియు, గుఱ్ఱములకు గడ్డి దొరకకుండఁ దగులఁబెట్టింపవలయుననియు నూతులలోఁ జెఱువులలో విషక్రిములు గలపవలయుననియు మొదలైనన గతులు లేవా? అదిగాక మాపై యుద్ధమునకు వచ్చెదనని యిదివఱకే మీరాజు వార్తనంపియుండుటచే నీవు యుద్ధమునకు వచ్చెదనని స్వతంత్రించి చెప్పితివనుచున్నావు. అది తప్పు. మాదెబ్బచేఁ జావుతప్పి కన్నులొట్టబోవుస్థితిలో నిప్పుడున్న మీరాజు మాతోనిఁక యుద్ధమునకు వచ్చుటకు వెనుదీయునేమో. నీవు పోయి నేఁజెప్పినసంగతులు మీరాజుతోఁ జెప్పి ఆయనయభిప్రాయమును గనుఁగొనిరమ్ము మంత్రి! నీ వాతనితోఁగూడఁ బొమ్ము. కారాగృహపుఁదాళములు నా పడుకగదిలో నున్నవి చపల నడిగి తీసికొనుము.

(దామో-మందా-నిష్క్ర)

దా—మహారాజును వదలిపెట్టెదరా?

ప—సునయపకీర్తితోఁబాటు.

దా—మనపదివేలు వారి ముప్పదివేల నెదుర్కొనఁగలవా?

ప—నీవు సర్వకార్యములయందప్రమత్తవై యుండవలయును. మన

కోటను వారు ముట్టడించుటకు మునుమే వారి నుపేక్షించ
మున నెవరొక్కనిని మంచిపరచుకొనగాను.

చా—అమ్మా! అటు లెన్నడు వలదు అది యుపద్రవమునకుఁ
గారణము.

ప—సరే. ఆసంగతి తరువాత నాలోచింపవచ్చును.

[దామో-మందా-ప్రవేశ]

దా—అమ్మా! మహారాజును దర్శించితిని ఆతనితో సంధిసంగతులు
మనవి చేసితిని.

ప—మందాకినీ—ఆతఁ డేమనెను.

మం—ఆతఁ డన్ని యేర్పాటుల కంగీకరించినాఁడు.

ప—ముప్పదివేలసైన్యముతోడనె వచ్చునన్నా?

మం—అందుల కంగీకరించినాఁడు.

ప—దామోదరశర్మా! నీవు మీమహారాజును దీసికొనిపోవచ్చును.
మంత్రీ! ఆయనను విడుదలచేసి గౌరవపూర్వకముగ వారి శిబి
రమునొద్దకుఁ బంపుట కేర్పాటు గావింపుము పొమ్ము.

దా—అమ్మా! నాకు సెలవు దయచేయుఁడు.

ప—మీరాజుగారిని నే నిప్పుడు చూడఁజాలను మే మోడిపోయి
న ట్లొప్పుకొనవలయునని యాతఁడు మాకు [illegible]
బంపిన వార్త కాలపురుషుఁ [illegible]
చెప్పుము. [illegible] యాతనికి [illegible]
నప్పుడే యాతని మొగము జూతు నని చెప్పుము. [illegible]
కాతనియెడల జరిగించిన లోపమును క్షమింపుమని చెప్పుము.
త్వరలో రావలయునని చెప్పుము. తీసికొని రాఁదలఁచిన ము
ప్పదివేలభటుల నెన్నికవారినే తీసికొనిరమ్మని చెప్పుము.
మే మిప్పు డాతనిని వదలిపెట్టి ప్రాణరక్షణ [illegible]

యను దాక్షిణ్యము కాని కృతజ్ఞత కాని మాయందు లేశమైన లేకుండ మాతోఁ గ్రూరముగ భయంకరముగఁ బోరాడుమని చెప్పుము. ఇంతకంటెఁ జెప్పవలసిన పని లేదు. ఇఁకఁ బొమ్ము మంత్రి! నీ వాతనితోఁ బొమ్ము. మహారాజున కత్తరువు తాంబూలము నిచ్చి మా రాణి మీకు నమస్కరించినదని చెప్పుము. నీ వాయన నూరు బైటికి సాగనంపి యాంతనికి నమస్కరించి సెలవు తీసికొని రమ్ము. దుర్గా! నీవు నీ బసకుఁ బొమ్ము. త్వరలో నన్నియంశములు మాటలాడుదము.

(మందా, దానెమో, దుర్గ, నిష్క్రమించును.)

పద్మా — చపలా !

[నేపథ్యమున] అమ్మా !

పద్మా — వస్త్రశ్రీ మొనర్పుమని చెప్పుము.

[నేపథ్యమున] సిద్ధముగనే యున్నది.

పద్మా — అట్లైన వచ్చుచున్నాను.

(నిష్క్రమించును.)

ఇది చతుర్థాంకము.





శ్రీ

చూడామణి

పంచమాంకము.



ప్రదేశము:—శ్రీరాజ్యమునఁ గోట కెదుట.

[ప్రవేశము:—వికటుఁడు వామనుఁడను వినయాదిత్యుని భటులు.]

విక—ఇంతకాలమునుండి యుద్ధములు చేయుచున్నామన్నమాటయే కాని, దీనిసిగఁదరగ! యుద్ధమనఁగ నెప్పటికప్పుడే భయము కాని చొరవ కలిగినది కాదేమిరా?

వా—నిజమైన మాట విను. చొరవయన్నది యెవ్వరికిని లేదని నమ్ము. సేనాధిపతికిమాత్ర మున్నదనుకొన్నావా యేమి? వట్టిది. రాజుగారి కంతకంటె లేదు. మనలను ముందునకుఁ దోలిచి వారు దూరముగా నిలువఁబడుదురు. చావనఁగ నందఱకు భయమే. త్రాగుడుమత్తుచేతను రూకలమీఁది యాశ వలనఁ గలిగిన యావేశముచేతను ముందునకుఁ బోవుట కాని సాహస మెవరి కున్నదిరా?

విక—నామనస్సునకు నచ్చినట్లు చెప్పినావురా.

[నేపథ్యమున] అమ్మయ్యో! బాబయ్యో! నలిగిపోయితిమిరా! చచ్చితిమిరా! అదిగో పడెరా! పాషాణములు పడెరా! తప్పుకొనరా! అయ్యయ్యో! దేవుఁడా! దేవుఁడా!!

(గొప్ప ధ్వని లగును.)

వా—వికటా! చూచితివా? కోటబురుజులమీఁదినుండి వాళ్లు మన సేనమీఁదికిఁ బడఁద్రోయుచున్నారు. అయ్యయ్యో! ఎందఱు నలిగి చచ్చుచున్నారో!

[నేపథ్యమున] పద్మావతి రాజ్ఞీమణికి జయా! (జయఘంటలతో ధ్వని లగుచున్నవి.)

విక—వామనా! ఇక్కడకు మనసేనలో మఱిదుభాగ మందఱు కడ తేఱినట్లు శ్రీరాజ్యమువారు జయజయధ్వానము లిచ్చుచున్నారు.

[నేపథ్యమున] వెనుకవారు ముందునకుఁ బొందు ఇంకెఁ జూచెదరేమి? పొండు—క్రిందఁబడిన శవములను ద్రొక్కుకొని పొండు—పెట్టుఁడు కేకలుపెట్టుఁడు జయా! వినయాదిత్యమహారాజునకు జయా!—(జయా వినదిత్య మహారాజునకు జయాయను గొప్ప కేక లగును.)

వామ—ఇప్పుడు మనవారు తిరుగ ముందునకు విండ్లతో బురుజుల మీఁదివారిని గొట్టుచున్నారు.

[నేపథ్యమున] అద్దీ! అద్దీ! సెబాస్! బాగుగాఁ గొట్టినారు కొబ్బెర పుచ్చెలూడునట్లు బురుజులమీఁదివారి తలలు నేలను రాలుచున్నవి. వహవ్వా తలలవర్షము! జయా వినయాదిత్యమహారాజునకు జయా! (చప్పటలతో మహాధ్వని లగును.)

విన—ఇటుచూడు. కోటమీఁదివా రెందఱు కూలుచున్నారో!

[నేపథ్యమున] అరెరే! మంట-మంట-బాబూ మంట—చచ్చితిమిరా చచ్చితిమిరా! కాలిపోతిమిరా! అయ్యయ్యో! దాహము—దాహము—తాపము—తాపము! ఓ ఓ-ఓ-

(పెద్దమేడ్పులు.)

వామ—కాచినమానె గూఢచారులఁది స్త్రీరాజ్యమువారు క్రిందికి దిమ్మరించుచున్నారు.-మనవారెల్లఁ మూఁడిపోవుచున్నారో— అయ్యయ్యో!

[నేపథ్యమున] జయా! కాంతాశిరోమణికి జయా! జయరమ్యాసంగ్రహణవిశారదకు జయా! విరావతారమునకు జయా!

(జయఘంటలతో ధ్వానములగును)

వికట—వింటివా! స్త్రీరాజ్యమువారెల్లరు ఉత్సహించుచున్నారో!

వామ—మిట్టిపాటెంత—మిట్టిపాటెంత—రవంతసేపటికి వారియొప్పులుమాత్రము మనము వినకూడదుగా?

[నేపథ్యమున] ఉద్భటభట్టా! ఉద్భటభట్టా! సేనలు వెనుకకుఁ బోవుచున్నవి. పురికొల్పుము. (ఈలలతో మహాధ్వనియగుచున్నది.)

వికట—హా మనా! ఈలలు మ్రోగుచున్నవి. ఘంటలు పిరాపోయినను రుంజ లింక వాయించెదరు. నాకు రుంజలు వినఁగఁ బ్రొగులడఁజీపోవును దామోదరశర్మ యుద్భటభట్టును బ్రోత్సాహించుచున్నాఁడు. అదిగో ఉద్భటభట్టిక్కడకు వచ్చుచున్నాఁడు. మనలఁజూచినయెడలఁ గొట్టునేమో. పోవుదము.

(నిష్క్రమించిరి.)

[ఉద్భటభట్టుఁడు శంఖమును బూరించుచుఁ బ్రవేశించును.]

ఉద్భ—సీ. నేపాలదేశావ । నీపాలదోర్దర్ప
నిర్వాపణక్రియా । నిపుణులార!
ధారాధరాధీశ । ప్రవాసికసీ
విచ్ఛేదనకళాప్ర । వీణులార!
మాగధమానవ । భాగధేయాఖండ
వాహినీఖండన । పటులార!

సింధుదేశాధీశ । గంధసింధురకుంభ
దారణదారుణ । ధీరులార!
ఆఁడువారికంటె । నాఁడువా రైతిరే
తిరుగఁ డింక మరలఁ । దిరుగ నేల ?
నెచటనున్న నైన । మృతి తప్ప దాహవ
మందుఁ జచ్చి కీర్తి । నందరాదె?
ఆ. వె. విభునిప్రేమ నిట్లు । పెరిఁగిన దేహంబు
లతని యవసరమున । నతని కిచ్చి
ఋణము తీర్చుకొనక । యెచటి కేగెదరు. చీ!
ద్రోహులార! । పరమ తుచ్ఛులార!
ఆ. వె. స్త్రీలచేత నిట్లు । చెప్పుదెబ్బలు తిని
సిగ్గు లేక యిల్లు । సేర మీఁదు
మగువ లేవగించి । మొగముల నుమియరే
బడుగులార! పిఱికి । పందలార !

జయా ! వినయాదిత్యమహారాజునకు జయా !! యని కేకలు పెట్టుఁడు. (శంఖము పూరించును)

[నేపథ్యమున] జయా ! వినయాదిత్యమహారాజునకు జయా!! (యను ధ్వనులు.)

ఉద్భ—సెబాస్- రణయోధులారా ! తీవ్రపౌరుషమునఁ దిరుగఁ గోటపై దుముకుచున్నారా. వహవ్వా! వహవ్వా! ఎకర్కొన్నుఁడు. మీ రిప్పుడు మీతండ్రిల పుత్త్రులై ప్రకాశించుచున్నారు.

సీ. గంగాతరంగిణి । కడఘోరముగఁ బొంగి
ప్రక్కచేలను బాడు । కలచునట్లు

చండఘాటీయుక్త । ఘుర్ఘురానిలము రేగి
విపినపాదపముల । విఱుచునట్లు
భీకరోద్రేక మా । భూకంప ముదయించి
ద్వీపంబులను ముంచి । వేయునట్లు
ప్రళయాగ్నితుల్య మా । వహ్నిశైలము బ్రద్ద
లయి దేశములఁ గాల్చి । వయిచునట్లు
గొల్లుమని యొక్కపాక గ । గ్గోలు పెట్టి
కోటఁ గూలఁగటివేళ్ళతోఁ । గూడఁ బెకలి
వెలిచి విఱిచి బూడిద చేసి — । సింధువందు
వేగ కలుపరె వీరాధి । వీరులార!

[నేపథ్యమున] గునపములు గొడ్డళ్ళు- తెండు తెండు. చూడు — ఊఁ కోట ద్వారములు పగులఁగొట్టుఁడు. (గొప్పధ్వను లగును.)—

ఉష్ణ—వహావ్వా! మనవారు కోటద్వారములను దళిత్వ యత్నించుచున్నారు. అదిగో!

గీ. ద్వారవిచ్ఛేదకభటాలి । పైని ప్రక్క
జుమ్మనుచు స్త్రీలశరకోట్లు । క్రమ్మెకొనియెఁ;
తేనెపట్టును మనుజుఁడు । తీయఁబూన
మక్షికలు గుంపులై చుట్టు । ముట్టిరిగను.

రణయోధులారా! గునపములకు గొడ్డళ్ళకు సాధ్యమగునట్లు తోఁచదు. మందు తెచ్చి దట్టించి పగులఁగొట్టుఁడు. త్వరగఁ దెండు.

[నేపథ్యమున]- మందు మందు- త్వరగ- మందు త్వరగ- చూచెదరేమి? (అనుధ్వనులు)

ఉ—వహావ్వా-మందుతట్ట వచ్చుచున్నది. కాని యాహాహా! అదమి, అదేమి!

గీ. అలుగుచివరను గొరకచ్చు । వెలుఁగు మండ
బాణ మొక్కటి పైనుండి । వచ్చి యకట!
భటునితలమీఁదితట్టలో । పలను బడియె
పాఁధుతలపైని దాడిల్లి । పాముపలెను.

[నేపథ్యమున] అయ్యయ్యో - చచ్చితిమి. చచ్చితిమి. హా హా! ఇఁక నే మున్నది - మంటలు - మంటలు - (గొప్పధ్వనులు)

[మఱియు నేపథ్యమున] జయా! పద్మావతిరాజ్ఞీమణికి జయా! జయా! పురుషసేనావిచ్ఛేదనపరాయణకు జయా! (జయఘంటలధ్వను లగును.)

ఉ — ఇఁక నేమున్నది - ఎందఱో చచ్చినారు. నేను కోటముందు నకుఁ బోయి భటులను హెచ్చరించెదను.

(నిష్క్రమింపఁగ — వెనుక తెర యెత్తఁబడును.)

[కోటబురుజులపై మందాకిని, చపల, పద్మావతి, దుర్గ ప్రవేశింతురు. క్రింద కొందఱుభటులు కోటద్వారమును ద్రివ్వుచుందురు.]

1 భటు — వెనుకవారు ముందునకు రండు - త్వరగరండు. మే మిక్కడఁ బడి చావవలసినదా యేమి?

[నేపథ్యమున] వచ్చితిమి. మీరు ద్వారములు త్రివ్వుచుండుఁడు.

2 భటు — కొట్టు — గొడ్డలితోఁ గొట్టు —

3 భటు — ఊ - ఊ - ఊ ఉ (అందఱు గునపములతోఁ బొడుచుట నభినయింతురు.)

మం — రాజ్ఞీమణీ! కొఱకచ్చు మందుతట్టలో సరిగఁబడునట్లు మీ రెంతసూటిగఁ గొట్టినారు!

ప — అన్యోన్యస్తోత్రపాఠముల కిది యవసరము కాదు. దుర్గా! చపలా! మీరు పురుషవేషముల ధరించి పాతాళగుహలో దాఁచి యుంపఁబడిన యిరువదినాల్గువందలభటులలో మీరిద్దఱు

చెఱిమొకసగమును దీసికొని రహస్యగుహాద్వారము నుండి వెలుపలఁబడి కోటవెనుకనుండి యొకరు దక్షిణముగా నొకరుత్తరముగా వచ్చి, వినయాదిత్యునిసేనాపతులను డబ్బాటుగ నెదిర్చి కిక్కిఱిసియుఁ జేసి వధింపుఁడు. మే మీగోడలచాటున డాఁగి, మిగిలినసైన్యముతోఁ బైనుండి యవసరానుసారముగాఁ బలిచేయుచుందుము. నేను చెప్పినది తెలిసికొంటిరా ?

దు.ఘ.—చిత్తము.

వ—అటులైనఁ బొండు. (దుర్గ.చరులు నిష్క్రమింతురు)

మందాకినీ! అదిగో శత్రుసైన్యము. తిరిగి రుంజలరవముతోఁ గోట యొద్దకు వచ్చుచున్నది.

[పెద్దధ్వనులతో జయజయధ్వానములతోఁ గోటముఱుటికిఁ దాఁట భట్టు, దామోదరశర్మ సైన్యముతోఁ బ్రవేశింతురు.]

దామో—చమూయోధులారా !

ఆ. వె. అఁడువారిమీఁద । నధికధాటిని జూపఁ
దగదటంచుఁ గొంత । తగ్గుచుండ
మీరు భీరు లనుచుఁ । గేరలు తా మ్రుచు
నెగసిపడుచు నుందు । రింతు లెంతొ.
తరుణులందు మీరు । దాక్షిణ్యమును నేఁడి
ఱ్ఱిమ్మి చాపవలయు । గోటఁ జేర్చి
భల్లుకంబు పుట్ట । పైఁబడి పెకలించి
చెర్లఁ జీమగములఁ । జిమ్మునట్లు.

(కోటబురుజువంకఁ జూచి) ఓమందాకినీ! ఇదిగో చెప్పుచున్నాను విను. మా సేనలన్నియు సమకూర్చుకొని కోటను ముట్టడించినాము. మా మొండుదెబ్బచేత మీకోటలు త్రాగినవానివలె నూఁగియూఁగి నేలఁ గూలునట్లు చేయఁదలఁచినాము. ఇదివఱ కుపేక్షాభావ

మున నూరకుంటిమి. మీబుద్ధిహీనతవలన మీపెంకితనము వలన నెన్ని ప్రాణములో పోఁదలఁచి యున్నవి. ఎంతరక్తమీ నేలను దడుపవలసియున్నది. అనావశ్యమగుజీవనాశన మింక ముందుఁ గానీయవలదు. మీకోటను మాయధీనముచేసి మీ ప్రాణములను దక్కించుకొని మీసేనలను గాపాడుకొనుఁడు. నేను చెప్పినది వినఁబడినదా ?

మం—ఈకోటను మీరాజు నధీనమును జేయుమని చెప్పుచు న్నావు. దీనిని మేము నీకు స్వాధీనపఱచు నెడల నీ వెందులకు? నీ రా జెందులకు ? ఇంతసైన్య మెందులకు ? అన్నియు విడ నాడి నీరాజు కోటముందుకు వచ్చి "అమ్మా ! నే నీకోటను జయింపఁజాలను- బలహీనుఁడను- బుద్ధిహీనుఁడను-ఈకోటను నా కిమ్మని చేతులు జోడించుకొని మారాణిగారిని దైన్యమున యాచించు నెడల నా మెచిత్త మెట్లుండునో, నీరాజు భాగ్య మెట్లుండునో ?

దా—నీబుద్ధికిఁ దగినట్లు ప్రత్యుత్తర మిచ్చినావు. నీతో నట్లుపలుకుట మాదియే పొరపాటు.

ప—ఇట్టిపొరపాట్లు మీ ర నేకము లొనర్చినారు. ఇది మీకు మొదటిది కాదు. యుద్ధారంభపూర్వమునఁ బలుకవలసిన యీమాట లిప్పు డాడుదురు? కొంతయుద్ధ మైనతరువాతనా యీమాటలు! రోఁకలిబండలవలెఁ గోట కెగఁబ్రాకినవారు నేలఁగూలి పండ్లు విఱుగఁబడఁగా- మా కోటపైనుండి పడినజ్వాలచే వ్రలిగినవారు నలగఁగాఁ- గ్రాఁగిననూనెచేఁగాలినవారు కాలఁగా-మందుపొట కలు మంటచే భస్మమైనవారు భస్మముకాఁగా-గాయములచే నేడ్చినవా రేడ్వఁగా, నిప్పుడా సామగానకాలక్షేపము! ఇదివ అకుజరిగినపోరాటములో మీపరాక్రమ మేగో మాకుఁ దెలి

యనే తెలిసినది. బుద్ధిలేక యేల యిట్లు వెల్లడిపడుచున్నారు? తప్పు కాదా? చేతిలోఁ గత్తి భుజముపై విల్లు మూఁతిపై మీ-సము గలిగియుండియుఁ బావురకు జడియుట కేల? అబలలమని మీచేఁ దృణీకరింపఁబడిన మేమే పిచ్చుకగూఁడంతకోటలోఁ బెద్దపులులవలె మిమ్మెదుర్కొనుచుండఁగ— హాహాహా! దిగ్విజయయాత్రకై బయలుదేఱిన మీకు— ఏకచ్ఛత్రాధిపత్యము నపేక్షించిన మీరు— ఏ మొగము పెట్టుకొని యిట్లు పలికితిరి? భగవంతుఁ డిచ్చినపౌరుషము మీలో లేశమైన నున్నయెడల, బుద్ధిలేక స్త్రీలపై దాడివెడలితిమికదా వారిని గెలువకుండుటకంటెఁ జచ్చుటయే మంచి దన్నలజ్జ మీలో నేమాత్రమైన మిగిలియున్నయెడలఁ దిరుగఁ గోటపైఁ బడుఁడు. మమ్ముఁ జంపుఁడు. అటుపైని గోట స్వాధీనపఱచుకొనుఁడు.

దా—అభ్యంతర మేమి? అందుకు సిద్ధపడియే కదా వచ్చితిమి.

1 భటు—వింటివఁటరా! ఆఁడుదూఁతు రెంతబింకముగాఁ జెప్పినదో?

2 భటు—నేను చెప్పినమాట విను. మగముండకొడుకు మీఁదఁ దిరుగఁబడినతరువాత నిఁక వాఁడుకూఁతు రేమిటిరా నీమొగము.

3 భటు—అదికాదోయి వెర్రమ్మా. ఆఁడుది పుట్టుట యెందుకనుకొన్నావు. మగవానిమీఁదఁ దిరుగఁబడుటకే ఆమాట చెప్పవస్తా— కోటగోడచాటునఁ గూర్చుండి యెన్నిబింకములైన నాడవచ్చును. ఇంటిలోనున్న యాయువుపట్టిది. ఏదీ! కోటదిగి యొంటిగా రానీ! నాతమాషా! మిడుతకుడుమును మింగినట్లు మింగకపోయినయెడల గునపముతోఁ బొడు.

ఈ—భటుఁడా! నీ విప్పుడు పౌరుషవంతుఁడవై పరికాశించుచున్నావు. ఏదీ భటులారా! పొడువుఁడు- కోటద్వారము పొడువుఁడు. ఎక్కుఁడు—కోటగోడల కెక్కుఁడు. ముందు దట్టించుటకుఁ బ్ర

క్కలను గోతులను దవ్వుచుండు—పాటచే నుత్సాహ మధికమ
గును గావునఁ బాడుఁడు.

అంద—జయా వినయాదిత్యమహారాజునకు జయా !

[నేపథ్యమున రుంజలు మ్రోఁగును.]

అంద— గీతము.

పొడువరా - పొడువరా - గట్టిపోటు పొడువరా॥
మిన్ను విఱిగి పడిన సరియె - మన్ను కుంగి పడిన సరియె
కన్నుమూసి తెలివిలోన- నున్నయయ్యెఁ గోటయునుఁడు॥ పొడు॥
పడఁతిచేత దెబ్బఁ దినుచు - బిరిదికి విల్లు కట్టుకొంటె ।
మెడకుఁ ద్రాడు చుట్టుకొనుచు-గుడుకుమనుట మేలు మేలు॥పొడు॥
గరిటకాడఁ బట్టఁదగిన- కాంత కత్తి పట్టినపుడు
పురుషుమూతిమీసలెల్లఁ - బురుగు నాకిపోయినట్లు॥ పొడు॥
ఆఁడుదాన్ని జంపినాఁడు - ఆంజనేయుఁ డంతవాఁడు
కోడిగొంతు నులిమినట్లు - కొమ్మఁ జంపఁ బుణ్య మగును॥పొడు॥

[నేపథ్యమున ఢామ్మని ధ్వనియగుచున్నది.]

ఉ—మఱేమియుఁ దొందరలేదు. కోట నెగురఁగొట్టుట కాఁవైపునఁ
బనిచేయుచున్న మనవా రంటించిన మందుధ్వని గాని మఱియొ
కటి కాదు. వహావ్వా ! ఇంక నాల్గుదెబ్బలతోఁ గోట యూడి
పడును.

వ—మనము పంపిన దుర్గాచపల లింక సేనలతో శత్రుసేనాపతుముల
నింక నెదుర్కొనలే దెందువలననో ?

మం—ఏదీ ? ఇంక వ్యవధి చాలదు.

వ—నీ వాగోడచాటుననుండి బాణములను విడువుము. నే నీగోడచా
టుననుండి విడుతును.

(ఇద్దఱు బురుజులపైనుండి నిష్క్రమింతురు.)

[నేపథ్యమున నొకవైపున—హాహాహా! హాహాహా! యను మహాధ్వను లగును.]

ఉ—అదేమి? అదేమి? ఈకటకమున నింత హాహాకారము వినఁబడుచున్నదేమి? భటులారా! ఏమి యాయల్లరి; ఎందుల కాయాందోళనము!

[నేపథ్యమున] ఈపక్కనుండి యెవ్వరో మమ్ముఁ గొట్టుచున్నారు.

దా—కాశ్మీరదేశచమూభటులారా! ఆపక్కనుండి మిమ్ముఁ గొట్టువా రెవ్వరును లేరు. కోటపైనుండి పడుచున్న బాణములే మీకట్టిభ్రాంతిని గలిగించుచున్నవి

[నేపథ్యమున] పైబాణము లేవో పక్కబాణము లేవో మే మెఱుఁగమా? అదిగాక పక్కలలో బల్లెములుపుచ్చుకొని పొడుచుచున్నారు. కత్తులచేఁ దల లెగురఁగొట్టుచున్నారు.

ఉ—ఏమిది? ఏమిది? వింతగనున్నది. నేను వచ్చుచున్నాను. దరపడకుఁడు.

(ఉద్భటభట్టు నిష్క్రమించును.)

[నేపథ్యమున మఱియొకవైపున హాహాహాహా! యను రవములు పెద్దగోల వినఁబడును.]

దా—ఆహాహా! అదేమి! ఈవైపునఁగూడ నెంతో హాహాకారము వినఁబడుచున్న దేల? భటులారా! ఎందుల కాగోల?

[నేపథ్యమున] హాహా! హాహా! ఈబల్లెలతో గుచ్చుచున్నారు. గండ్రగొడ్డళ్ళతో నఱుకుచున్నారు. కత్తులతోఁ గొట్టుచున్నారు. హా హా!

దా—అదేమి?_అదేమి? ఆవైపున మీశత్రు లెవ్వరు లేరే! ఆవైపునన్నవా రందఱు మీవారే. ఎందుల కాయాందోళనము? మీనీడఁ గాంచి మీరే బెదరెద రేల?

[నేపథ్యమునఁ బెద్దగోల యగుచున్నది.]

దా—ఆహాహా! ఏమి యుపద్రవము! ఏమియుత్పాతము- ఏమి యీ మహాకలకలము! ఆహా! మనసేన యాప్రక్క నదిగో.

గీ. ఎగసి పరుగెత్తి వ్రాలుచు । నెగసిపడుచు
భోరునను ద్రాఁకి వెనుకాడి । ముందు కేగి
యుద్ధతోద్రేకమున నూఁగు । చుండు నదిగొ
యంబుధితరంగసంచయ । మనుకరించి.

ఆహా! ఈప్రక్క నదిగో-

ఆ. వె. కఱ్ఱకోఁతయందుఁ । గ్రకచంబులాగున
పాత్రమట్లు ఖల్వ । పుటమునందు
నాసుగోనికండె । యట్లు వాహిని యూఁగు
ళ్ళాడుఁ గాలిబంతి । యనుకరించి.

మాతో నిట్లు యుద్ధము చేయువా రెవ్వరు? కోటమీఁదివా రెప్పటి లాగున బాణములను గురియుచునే యున్నారు. కోటగోడలు దుమికి యెవ్వరు వెలుపలకు రాలేదు. ఏ రెక్కడివారు? స్త్రీ రాజ్యమునకు మఱి యేరాజ్యమైన సాహాయ్యము చేయుచున్న దనుకొన్నట కట్లు సాహసింపఁగల రాజ్య మేదియుఁ గానఁబడ దు. ఈయుద్ధ మేమో మాయగా నున్నది. శత్రువు లెవ్వరో తెలియదు. ఆవైపున బల్లెపుఁబోటులచే నీవైపున బాణఘాత ములచే నడకొత్తులోనివక్కలాగున సేన నలిగి పిండియగు చున్నది. ఉద్భటభట్టా! అచ్చటి శత్రువు లెవ్వరో తెలిసి కొంటివా?

[నేపథ్యమున] అందఱు మనవారలాగుననే యున్నారు

దా—అయ్యయ్యో! ఇది మఱింత మాయగా నున్నదే- మనవా రొ కరి నొకరు చంపుకొనుచున్నారా?

[నేపథ్యమున] దామోదరశర్మా! స్త్రీరాజ్యమువారు మనభటులవంటి దుస్తులను ధరించి మనలోఁ గలసి మనవారిని జంపుచున్నట్లు తోఁచుచున్నది మనవారి కెవ్వరో గుర్తించుట బహుకష్టముగా నున్నది. భద్రముగాఁ బ్రవర్తింపవలయును. ఉద్భటభట్టునితో సేనాభటులను బాగుగాఁ బరీక్షింపవలయు నని చెప్పుము.

దా—ఆహా! మామహారాజుగారు బాగుగానే కనుఁగొన్నారు. మహారాజా! భద్రముగనే ప్రవర్తించెదము.

[నేపథ్యమున] ఆవైపున కెవ్వఁడో పరుగెత్తుకొని వచ్చుచున్నాఁడు. వెంబడించువారి కందకుండ నున్నాఁడు. నీవు వాని కెదుటఁబడి పట్టుకొనుము.

దా—రానీ-రానీ-భటులారా! మీరుకూడ సిద్ధముగా నుండుఁడు. గొల్లలు రవంతసేపు వదలిపెట్టుఁడు. ఆపరుగెత్తుకొనివచ్చువానిని బట్టవలయును.

[నేపథ్యమున] పట్టుకో-పట్టుకో-అదిగో అక్కడ-అదిగో అక్కడ-దొరకకుండ నున్నాఁడు. పోడు పోడు.

దా—భటులారా! ఆతనిని బట్టుకొనుమని మహారాజుగారి యాజ్ఞయైనది. పట్టుకొనుఁడు. చంపుట కుత్తరువు లేదు. జాగ్రత్త-మీరు మీయాయుధములను దూరముగ నుంపుఁడు. ఎట్లైన నాతనిఁ బట్టవలయును గాని చంపఁదగదు. అదిగో వచ్చుచున్నాఁడు. అదిగో వచ్చుచున్నాఁడు. జాగ్రత్త. జాగ్రత్త.

అంప—ఏఁడీ-ఏఁడీ-రానీ-రానీ—(త్రోవలతో నటునిటుఁ బరిక్రమింతురు)

దా—భటులారా! కాసెలకుఁ గజ్జ లగ్గపెట్టుఁడు. బారలు చాఁచుకొని నిలువఁబడుఁడు ఎగసి పైఁబడి పట్టుకొనుఁడు. చాప్రభటు:

ము చేఁ బరుగెత్తుకొని వచ్చుచున్నాఁడు. ఆతనివిసరు చే వెను కకుఁ బడిపోవుదు రేమో- దట్టముగ రెండుపంక్తులుగా గోడల వలె నిలువఁబడుఁడు.

[తొందరతోఁ బురుషవేషమున్న చపలయు నల్వురుభటులుఁ బ్రవేశింతురు.]

పట్టుకో- పట్టుకో- (దామోదరశర్మభటులు శ్రీరాజ్య భటులను బట్టుకొనఁబోయి వారిచేఁ బట్టువడుదురు. దామో దరశర్మ చపలను బట్టుకొనఁబోవఁగఁ జపల యాతనిదాఁపై గట్టిగఁ గొట్టును.)

-హాహా! ఎంతదెబ్బకొట్టితివిరా! హాహా! (కన్నులు తిరుగఁగఁ గూరుచుండును.)

(దామోదరశర్మ చేతిలోనిశంఖము తీసికొని పూరించి) వినయా దిత్యమహారాజా! పరుగెత్తిపోవుచున్న శ్రీరాజ్యభటులను బట్టుకొంటిమి. తొందరయేమియు లేదు. మీరక్కడఁ బనిచూ చుకొనుఁడు. ఇక్కడ కెవ్వరును రానక్కఱలేదు. (అప) శ్రీ రాజ్యభటులారా! పర్వతములవలె నిలువఁబడి యెవ్వరి నిటకు రానీయకుఁడు. జాగ్రత్త. భటులారా! మీరుపట్టికొన్న దా మోదరశర్మభటులను ప్రక్కనున్న మనభటుల కప్పఁజెప్పి వేగ రండు. (వారు దామోదరశర్మభటులను దీసికొనిపోయి వెంటనే వత్తురు.

[నేపథ్యమున] శంఖపూరణధ్వని యగును.

చ—(తనలో) వినయాదిత్యమహారాజు సరేయనునట్లు శంఖమును బూ రించి ప్రత్యుత్తర మిచ్చుచున్నాఁడు. (ప్రకా) తల తిరుగుట తగ్గినదా? ఇఁకనైన లేవఁగలవా?

దా—(లేచి) ఓ వినయాది—

చ— నోరు తెఱచినయెడల నీనాలుకతో నీనోటిలోఁ బొడుతును. జా
గ్రత్త. ప్రాణముం దిచ్ఛకలవాఁడవైనయెడల నోరుమూసికొని
నేను చెప్పినట్లు చేయుము.

దా— నీవు చెప్పినట్లు నే నేలచేయవలయును? నీ వెవఁడవు?

చ— భటులారా! ఈమంత్రిని బట్టుకొని బాధింపుఁడు

(మంత్రిని బంధింతురు.)

దా— నాకీబంధ మేల? నీ వెవఁడవు?

చ— ఎవఁడనా? ఎవఁడనా? స్త్రీపురుషభేద మెఱుఁగవా? సుంగా
నీవు మంత్రిపదవి నిట్లే నిర్వహించుచుంటివఁటరా! భటులా
రా! వానిని దన్నుఁడు. (వారు తన్నుదురు.)

దా— అబ్బ- అబ్బ! ఉండుఁడు. నీవు కాంతవా?

చ— కానా? నా మొగమువంకఁ జూడుము. నా మొగములో మగ
తనపుమాలిన్యము మాంద్యము నెక్కైతనము. నెబ్బెట్టికము
నేమైన నున్నవేమో? చూడు: పండువెన్నెలగాచిన ట్లెట్లు ప్ర
కాశించుచున్నదో. నీవు కవివఁటే. ఏదీ నా మొగముపై నొ
క్కపద్యము చెప్పఁగలవా?

దా— నీ మొగము- కవిత్వమునా?

చ— నీకర్మ మింతవఱకు వచ్చుటచే నట్లంటివి. కత్తి యుపయోగపడ
నప్పుడింకఁ బనికివచ్చునది కలమే కాదా? ఇప్పుడు కవిత్వ
ప్రసంగ మేల యని యంటివా? పాపము- నిజమే- ఏడ్పుచు
న్నప్పుడు కవిత్వము చెప్పలేవు కాఁబోలు అట్లైన నీవు కవి
నామమున కర్హుఁడవు కావు. ఏడ్పుసుతిలోఁ గలపి కవితాగాన
మొనర్పఁగలవాఁడే కవి— కన్నీటిమంచుతోఁ గవిత్వపుకులాబుల
నెవఁ డలంకరించునో వాఁడే కవి— కడుపుమంటచే జనుల
యజ్ఞానము నెవఁడు కాల్చునో వాఁడే కవి— కర్పూర

ము; లై హరించిపోవుచు నెవ్వఁడు తనదివ్యసౌరభమును బ్రపంచమున విడుచునో వాఁడే కవి. ఇతరులను సంతోషపెట్టువాఁడు సంతతచింతాక్రాంతుఁడు. సర్వప్రపంచానందఘనసంధాన సమర్థ మగుకవిత్వము కలవాఁడు ముష్టివాఁడు—కడుపునిండు కాంతాసంపర్కమున కక్కఱకువచ్చును. ఇప్పు డీప్రసంగము నీవు వలదంటివి కావున మానెదను. నీవు దామోదరశర్మవని నే నెఱుఁగుదును. నే నెవతెనో నీ కిప్పటికైనఁ దెలిసెనా ?

స్త్రీరాజ్యములోనిదాన వని తెలిసినది. నీ వక్కడ నెవతెవో నా కెట్లు తెలియును ?

నేను నీవలె నట మంత్రిని గాను—పద్మావతిరాజ్ఞిగారి దాసిని—నాపేరు చపల—

ఆఁ. ఆఁ: దాసివే !

ఆ- దాసినే-దాసినని చెప్పుటకు గర్వపడుచున్నాను. కాశ్మీరదేశచక్రవర్తిమంత్రిమూఁతిపై సాగఁదీసి లెంపకాయకొట్టిన దాసిని—ఈగను బట్టినంతసులువుగ నాతనిఁ బట్టి బంధించిన దాసిని—అట్టిదాసిని—అవసరమునుబట్టియంతకంటె నెక్కువదాసిని—నావంటిదాసి నేయాస్థానముననైనఁ జూచితివా? రాష్ట్రమున కలంకారము నావంటి దాసియా? నీవంటి మంత్రియా? స్త్రీరాజ్యములోనిదాసియే సార్వభౌమునిప్రధానుని కంటె ఘటురాలని లోకమున కిప్పుడు వెల్లడి యైనదా? మొదట నీరాజును బంధించితిమి. అప్పుడే మీకు బుద్ధి రాఁదగినది. ఇప్పుడు నీవు బద్ధుఁడవైతివి. మీ మొగము ! బుద్ధిలేక కాని మీ కాఁడువారితో యుద్ధ మేమి ?

దా—(తనలో) ఆహా! కాలవిపర్యయము- ఎంతకఠినములైన మాటలు వినుచున్నాను. ఆహా! ఎట్టినీచకాంతచే బద్ధుఁడనైతిని.

గీ. బంధములు తిట్లు దెబ్బలు । పరిజనులకెల్ల
రకును గాలవశంబునఁ । బ్రాప్తమగును,
గాని కర్తను బట్టి యా । కష్టసమితి
ప్రబలమగు తారతమ్యంబు । పడయుచుండు
వీరుఁ జేసినసంకెల । భీరుఁ డొసఁగు
కట్టుతాఁ డంతకూ్రరమై । కానఁబడదు;
విభుచపేటంపుటరుణిమ । వేగ మాయు
భటుని చీకొట్టు మదినంత । వ్రణము చేయు
గొప్పవాఁ డేయుదెబ్బకుఁ । గొలఁదిబాధ,
కొలఁదివానిఘాతమునకు । గొప్పబాధ
పట్టెడగుపుట్టతేలిచ్చు । బాధ కొలఁది
చిమ్మటంతటితే లట్టి । చీల్చినైచు
పురుషువేటుచే శ్రమ లేక । పొలియవచ్చుఁ
దాఁచుకాటునఁ గునుకుచుఁ । దరలినట్లు
ఇంతి వేసినవేటు సహింపఁ దరమె?
కట్ట! పొడపాము కఱచిన । కాటులాగు
అంతుపై దాసి- హా దాసి- । యధమదాసి
తిట్టె నాడపైఁ గొట్టె; బం । ధించె నకట!
మహోషికమను జీపురుకోడ । మోఁది యట్లు
దాసి మూఁతికి కాల్వాను బడ । వేసినట్లు.

చ—ఏమి యోచించుచున్నావు? అటు నిటు చూచుచున్నావేల? నీకు సాయపడువా రెవ్వరు నిట లేరు క్రిందటిసారి యేవో మాయమాటలు మారాణిగారిసన్నిధిని బలికి నీరాణిను విడిపించు

కొనిపోయినావు; ఇప్పు డెవఁడువచ్చి నిన్ను విడిపించుకొని పోఁగలఁడో చూతము. భటులారా! ఆపెద్దగోతిలో నీతనిఁ బడవైచి పూడ్చిపెట్టుఁడు.

శ్ర—నడు-నడు- గోతిలోనికి నడు. ఊఁ రావయ్యా—(లాగును)

—ఉంచు. ఉంచు. చపలా!

.ఉండెదను. నే నుండ కేమి? పోవలసివాఁడవు నీవు. నీకు నాచేత నిట్టిమరణముండఁగా నెవఁడు తప్పింపఁగలఁడు? ఇంతగొప్పగా బ్రదికి తుదకు దాసిచేతఁ జావవలసి వచ్చెను గదా యని యేడ్చుచున్నావు కాఁబోలు! నీవు బ్రాహ్మణుఁడవై పుట్టుట నీప్రయోజకత కాదు నేను దాసినై పుట్టుట నాయప్రయోజకతకాదు. మనజన్మములపై మనకు స్వాతంత్ర్యము లేదు. కాని మననడతలపై మన కున్నది. మనఘనతలు మనప్రవర్తనములఁ బట్టియుండును గాని మనజన్మములఁ బట్టియుండవని విద్వాంసుఁడవైన నీవే యెఱుఁగనప్పుడు నీవు విద్వాంసుఁ డ వెట్లగుదువు?

గీ. శాంతి నెఱుఁగనిబ్రాహ్మణు । జన్నిదంబు
దాసిగా గరాబొందుకుఁ । దీసిపోవు ;
వికలుఁడగు రాజుతలమీఁది । ముకుటమునకు
దాసిసవరపుముడికున్న । వాసి లేదు ;
కాతరుం డగు సేనాని । ఖడ్గమునకు
కులటచుట్టపీకెకుఁ గల । విలువ లేదు ;
అర్హతనుబట్టి వస్తుల । కధికఘనత
కాని వస్తుజన్మముఁ బట్టి । కాదు నిజము.

రా—చపలా! ఈమాటలకేమి కాని, నాతో యుద్ధమొనర్చి నన్నుఁ జంపుట రణమర్యాద కాని యెట్లో దొరకితినిగదా యని చే

తులుకాళ్ళు కట్టిపెట్టి బ్రతికియుండఁగా గోతిలోఁబడవైచి పూడ్చిపెట్టుట కేవలము తుచ్ఛమైనపని కాదా? నీవు ధైర్యసాహసములు కలవాఁడవు కావునఁ జెప్పుచున్నాను. మీవా రైదుగురున్నారు. నే నొక్కఁడను. నాకట్లు విప్పి నాయుద్ధనైపుణ్యమును గాంచుము.

చ — నీప్రయోజకత్వము వేఱ చూచుటేల? అది యీసౌభాగ్యముగ నున్నది కాదా? నన్నుఁ గొట్టఁదలఁచి నాచేఁ గొట్టఁబడితివి. నన్నుఁ బట్టఁ దలఁచి నాచేఁ బట్టువడితివి. ఇఁక నీయుద్ధనైపుణ్యము చూచుట కేమున్నది? నోరుమూసికొని చచ్చుటకంటె నీవు గానఁబఱుపవలసిన నైపుణ్య మేమియు లేదు.

[నేపథ్యమున] చంపవలదు. చంపవలదు. ఆతనిని బంధించి మహారాజుగారియొద్దకుఁ దీసికొనిపోవలయును.

దా — (తనలో) అది ఉద్భటభట్టుని మాట - ఎవరినో చంపవలదనుచున్నాఁడు.

చ — (తనలో) ఆహా! ప్రమాదము సంభవించినదేమో కదా! మాసేనానాయక దుర్గ పట్టుబడినది కాఁబోలు! ఎందులకైన మంచిది; దామోదరశర్మ నిటనుండి పంపెదను. ఇప్పు డీతని జంపుట తగదు. కుండమార్పుచే మామర్గమ్మును దీసికొనవలసివచ్చునేమో? మీ రాతనికన్నులకు గంతలుకట్టి పాతాళగుహాద్వారమున గోటలోనికిఁ దీసికొనిపోయి మందాకినమ్మ కప్పింపుఁడు. నో రెత్తినయెడలఁ జంపుదుమని బెదరింపుఁడు. ఇంతేకాని చంపకుఁడు. వెంటనే తీసికొనిపొండు. ఒకఘడియలోమాత్రమిచ్చుట నుండినఁ జాలును. నీ వాచాటున నుండుము. నే నీలపై నీనప్పుడు వినలకు రమ్ము.

భటు—రావయ్యా-రావయ్యా-(లాగుకొని దామోదరశర్మను భటులు తీసికొనిపోవుదురు.)

చప—అదిగో! ఉద్భటభట్టు దుర్గమ్మను దీసికొని వచ్చుచున్నాఁడు. నే ననుకొనినట్లే యయినది. ఏమగునో చూతము.- నే నీచాటున నుండి వారిమాటల విందును. (ప్రక్కకొత్తిగిల్లును.)

[ఉద్భటభట్టు దుర్గచేయిపట్టుకొని ప్రవేశించును]

ఉ.—భటులారా! మీ రెవ్వరు నాసాహాయ్యమునకై రావలదు. నే నిప్పుడే వచ్చెదను. మీరు జాగరూకతతోఁ బోరాడుచుండుఁడు.—దుర్గా! మగవాఁడవని యొక్కటెప్పపాటనుకొంటిని జమా! ఆఁడుదానవే యైతివి—ఇఁక గావలసిన దేమి?

గీ. ప్రధననిస్సాణములు శుభ। వాద్యములుగ
ఘోటకధ్వానములు గాన। ఘోషములుగ
నాశుగజ్వాలికలు దీప। కావళులుగ
నబల! నీపాణిపీడన। మాచరింతు
పూలవ్రేటులచేఁ గంది। పోవు నీదు
తనువు వింటిపోటుల కేల। దార్తు వకట!
ఎండచే వాడు పొగడపూ। దండ నెవఁడు
జ్వలనకీలావళిని జేర్ప। సాహసించు?
వీణతీఁగలఁ బలికించు। వ్రేళ్ళ కకట!
కర్కశజ్యావికర్షణ। కలన గలిగె;
ముదురు లేరంగులను బాణ। ములను బోయు
కుచ్చుతో గోడకును వెల్లఁ। గొట్టఁదగునె?
వీరరసకేళి సోలి త। పించు నీకుఁ
జల్లనైన శృంగారర। సంపె తగును;

మండు వేసవి యెండలో । మరగి మరగి
తూలుప్రాణికిఁ బయ్యెర । గాలివలెను.

చ—(తనలో) వహావ్వా! గ్రద్దలాటకందడిలో మిస్టాలాట, సందడియా? మహాయోధుల బాహుపోటులలో మన్మథుని ప్రసవబాణములా? ఓ మన్మథుఁడా! నీకు మతిపోయినదా యేమి? ఉద్యానవనములందు- నదీసైకతసీమలందుఁ గ్రీడాశాలలందుండు వాఁడవు, చెఱకువిల్లుపుచ్చుకొని రణరంగమునకు సిద్ధపడితి వేమి? దేశకాలపాత్రజ్ఞానము మనుజులకు నశించినట్లే నీకుఁగూడ నశియించినదా యేమి? కాక, కాశ్మీరరాజ్యమునకు స్త్రీరాజ్యమునకు సంధి ప్రసంగించుట కింతకంటె మంచిమార్గము లేదని, నీవు మధ్యస్థుఁడవై వచ్చితివా? ఉద్భటభట్టా! నీవు మాసేనానాయికను వలచితివా! మహాపురుషుఁడవు. వీరవిటాగ్రేసరుఁడవు—ఏమీ! ఆముద్రరా లింక మాటలాడకుండ నున్న దేల?

ఉద్భ—దుర్గా! మాటలాడ వేల?

దు—మగవారి మాటలు నమ్మఁదగినవి కావు.

చ—ఓస్! నీచమత్కారము సంతకుఁబోను—మగవారి మాటలు నమ్మఁదగినవి కావా? ఆఁడుదాని మాటలు నమ్మవచ్చును గాఁబోలు! ఈయుద్ధములోఁ బొడిచి గెలిచెద నని ర్హాళోక్తిఁ జెప్పి మగమస్తుసింగారించి భుజమున విల్లుధరించి బయలుదేఱితివే! ఇంత కేమి చేసితివి! పరసేనాధిపతి ప్రక్క నొదిగి యొదిగి సిగ్గుచేఁ జివికి చివికి, యుబలాటముచే నుబికి యుంకో కదనపుమాటయే మఱచి గర్భాధానవార్తలు పలుకుచు వినుచుంటివా! ఏమాట కామాటయే చెప్పకొనవలయును. స్త్రీరాజ్యమునకుఁ బ్రబలవిరోధియైన కాశ్మీరరాజు కారాగృహా

మండుండ నే నాతనికై తహతహ పడలేదా? అతఁడు నన్ను పేక్షింపలేదు. అది నాకర్మము-మొత్తముమీఁద నాఁడు దాని వలనఁ గార్యమగునని నమ్మినప్రభుని కాశాభంగము తప్పదని మనచర్యవలన స్పష్టమగుచున్నది. రణరంగముకంటె శృంగా రరసవిచ్ఛేదకమైన దెచ్చటనైన నున్నదా! ఇందులోనే మన కితగులాటను తటస్థించినదే- మనపరిస్థితులు మహానుకూలము గనే యున్నయెడల నెట్లు మిడిసిపోవుదుమో?

శే—దుర్గా! ఏమంటివి? మగవారిమాటలు నమ్మఁగూడ దనియా? ఎవఁ డామగవాఁడు! ఆఁడుదానిచే జయింపఁబడినవాఁడు మగ వాఁ డెట్లు?

చ—(తనలో) ఛీ! నిర్భాగ్యుఁడా!

దు—అసత్యమాడుచున్నావు. నీవే నన్ను జయించి బంధించితివి కదా?

ఉ—నావింటివేటు నీవఆకు రాకమునుపే నీకంటివేటు నన్ను నీకు వశుని జేసినప్పుడు జయము నీదా నాదా? నిన్నుఁ బట్టుటకు నాచేయి చాఁపకుండనే నీవు నాచిత్త మాకర్షించి ముంగురు లచే బంధించినప్పుడు జయము నీదా నాదా? దుర్గా! నీవు నన్ను గెల్చితివి. నీవే నన్ను బంధించితివి. కాని యీబంధము శాశ్వతముగా నుండున ట్లనుగ్రహింపుము.

దు—(తనలో) నిన్నుఁ జూచుటతోడనే నేను గాటముగా వలచితిని. (ప్రకా) మనము శాశ్వతమా యేమి? మనబంధములు శా శ్వతముగా నుండుటకు.

చప—భేస్! నీబ్రహ్మజ్ఞానము బండలై పోను—ఇందులో నిదియొక సొగసా! సెబాస్!—రణరంగమునశృంగారమేవింతగా నుండఁ గా నీశృంగారములో రవంత వేదాంతపుమేళవింపా? బంధము

మట్టునకు సమ్మతమే నా ? శాశ్వతత్వముమట్టునకసత్యమా ?
నీకుశలత్వముగోడ గడ్డలుగాను మునుపు నీకీమాత్రపు నేర్పుయున్న
లేదే-ఇది రాగమువలనఁ గలిగిన మెఱుగేనా? రాగమే తనువు
నకు రంగు—కంటికిఁ గళ—మనసునకు వికాసము—వా
క్కునకు నెఱజాణతనము—బ్రతుకునకుఁ బట్టు. రాగమువల
ననే నాఁడుది కవయిత్రియగును; గాయనీమణియగును. చిత్ర
లేఖనసమర్థ యగును. రాగవతి తనతీక్ష్ణమైనకంటితోఁ బై
యూరనున్న భర్త పరకాంతతో నొక్కిగిల్లుచున్నఁడో చూ
డఁగలదు. ఆతఁడు దానినే పలుకులచే లాలించుచున్నాఁడో
వానిని వినఁగలదు. రాగమిచ్చినన్ని శక్తులు యోగమైన నీయఁ
జాలదు. దుర్గా! నీ కీరాగవశత నీవిశేషమునకే వచ్చియుం
డును గాని నీవు చేయుపని యెంతమాత్రము బాగుగా నున్న
ది కాదు. మనపై దండెత్తివచ్చిన పరరాజుసేనానితో నీవు
సేనానాయికవయ్యు నీలాగున నాకలోఁబెట్టిన పాపోఁటపుపువు
వలె మెత్తబడుట మంచిదికాదు. అది నీప్రతిష్ఠకుఁ దగదు.
రాణిగారి ప్రతిష్ఠకుఁ దగదు. నిన్ను నమ్మినరాణి నపకీర్తి
భాజనగాఁ జేయుట నీవృత్తికి, నీజాతికి, నీస్థితికిఁ దగదు. నీవు
నావంటిదాసివే యైన యెడల నీవెల్లు గట్టిగఱచినను నిన్న
నువాఁ డుండఁడు. నిన్నిప్పుడు నేనే యనవలసి వచ్చినది. నీ
కేమిపోఁగాలము ! నీకుఁ బెద్దభవనము లేదా ? విశేషధనము
లేదా? నీయిష్టము వచ్చినవానిని వరించి పెండ్లి యథాశీఘ్రగఁ
జేసికొనవచ్చునే—వాఁకిటిలో సొవఁ [illegible] ముగిలించి దరిఁజేరఁగ
వానిని బ్రక్కగదిలోని కాకర్షించు పణ్యకాంతవలెనే చేసి
తివే—స్త్రీరాజ్యసేనానాయికవు- నీవే యిట్లు చేయుట తగు

నా? ఇంక నేమున్నది? స్త్రీరాజ్యయుద్ధతంత్ర మనఁగఁ బున స్సాధారమాత్ర మనిపించితివే—చీ!

క—ప్రాణప్రియా!

సీ. చిన్నారిజాబిల్లి । జున్నుమీఁగడపాలు
తొగలపుప్పొడులతోఁ । దోడుపెట్టి
గండుకోయిలవాలుఁ । గంటికెంపులతాళిఁ
గొదమరాచిల్కము । ముక్కునను జేర్చి
పాలిపెట్టునఁ బూల । జాళువాలంగాకుఁ
బొడపాముకూనంబు । బొందుగట్టి
చిగురాకుగిన్నెలోఁ । జెంగల్వ తేనెచేఁ
బాగదేఁటిముద్దులఁ । బాగవుఁ బెట్టి

గీ. చెట్టువంగఁబూయు । శేఫాలికలనుంచుఁ
దోఁకచుక్కతోడఁ । దుడిచివైచి
మెఱపుతీఁగ గుచ్చి । విరిదండగాఁ జేసి
యిచ్చి సౌరభమున । నెగసిపోదు.

చ—(తనలో) అయ్యా అర్థములేని క్రొత్తకవిత్వము కట్టుచున్నాఁడు. పిచ్చిపట్టియున్నది. ఇక నోరుమూసికో! నీకవిత్వము చూచి రాజు నీకు సేనాధిపత్య మిచ్చినందుల కాతనికిఁ దగిన ప్రాయశ్చిత్తము చేసినావు. కవి తిన్ననిదారిలోఁ బోయినంతసేపే కాని వంకరదారిలోఁ బడినాఁడనఁగ నందులో మరల హద్దునవధియుం డునా? వేశ్యాపీడింబడిన కవిశిఖామణి చక్రవర్తికంటె స్వాతంత్రుఁడు. భిక్షుకునికంటె దీనుఁడు. పైవిటులను గఱచుటలో వెఱ్ఱికుక్కకంటె నున్మత్తుఁడుని వేశ్యచేఁ దిట్టుతినుటలో వేదాంతికంటెను శాంతిమంతుఁడు. వేశ్యలకుఁ గీర్తనలను గృతినిచ్చి వారివెనుకఁ దాళపుటంగుడునను సిద్ధపడును. అట్టిమం

డి గాలిపాటున నాతఁడు దేవాలయవీథిని బడినయెడల శ్రీకృష్ణనామామృతపానమున మైమఱచి తాండవించును. తాను రాధయై శ్రీకృష్ణునితో బాల్యక్రీడలాడును. మఱియొకగాలిపాటున నాతఁడు రణరంగమునఁబడినయెడల ఖడ్గచాలనముచేఁ గదనగీతికాగానముచే గాంధర్వాస్త్రసంభవవ్యామోహనమును గల్పించి శత్రువులఁ జిత్తరువులఁ జేయును. ఏపనిలోఁ గూడ నాతని కభ్యాస మావశ్యకము కాదు. అదివశ్యమ్మున కఖిలావశ్యమున కాతనికొక్కటే మంత్రము. కలముపట్టినను గత్తిబట్టినను నాతని కొకటే చాకచక్యము ఓ-చక్రబంధములలోఁ బద్మవ్యూహములు పద్మవ్యూహములలోఁ బరిరంభవిలాసములు; పరిరంభవిలాసములలో హఠయోగసాధనములు—అతనిమనస్సునకన్నిశక్తులున్నవి-కాని బుద్ధిమాత్రము లేదు బుద్ధిలేనివారిలలో నుద్భటభట్టుగ గణ్యుఁడు. లేకున్న యెడల నింతిబుద్ధిమతియైన భార్య దొరకునా?

ఉ—దుర్గా! మాటలాడ వేల?

దు—ఇఁక మాటల కేమున్నది—

ఉ—సెబాస్- లేదుకదా? ఇఁకఁజేష్టలవలననే సంతోషముకాదా? ఇఁక దరిఁజేర్చుకొందును. (మీఁద జెయివైచును.)

దు—ఓరి గాడిదా! నాయెడలుకూడ గగుర్పాటుచున్నట్లు చేసితివేమిరా? నోరుమూసినదుర్గ కావున సరిపోయినది కాని నా మీఁదనే నీవు చేయివైచి యుండినయెడలఁ గోటకందకములో—బడునట్లు నిన్నుఁ దన్నియుందును. రాగమనునది కంటికలకలా—గున నంటురోగము కాఁబోలు! నా కొడలు జలదరించుచున్నది. లోన గుబులుకలుగుచున్నది. ఇప్పుడు కాశ్మీరదేశాధీశునిపై మనస్సు దుముకుచున్నది. ప్రయత్నమున నడఁచుకొనవలయును

దుర్గానురాగముకూడ నాయనురాగమువలె నవ్యాజమైనది- గభీరమైనదేమో- ఎట్లు తెలియఁగలము? కాని రాణిని విడుచుటకు దుర్గకాని రాజును విడుచుట కుద్భటభట్టుగాని విచారింప రెందుచేత? ఆచింతయే వీరికి లేనట్లున్నదే!

ఉ—మా రాజును విడుచుట రవంతచింతాకరమైనను వదలి యెట్లైనఁ బోవుటకు నిశ్చయించుకొంటిని. నీవు నీరాణిని విడుచుటకు సిద్ధపడియుంటివా?

దు—పనికిమాలినస్త్రీరాజ్యము—నా కామాట నింకఁ జెప్పకుము. ఇంతప్రపంచమున మనకిద్దఱకుఁ దావే లేకపోవునా?

చప—ఆహా! దుర్గా! తుదకు మగముండకొడుకే రవంత నీతిగలవాఁ డనిపించుకొని నాఁడా! తల్లియని తండ్రియని సోదరియని రాగవంతుఁడైన మగవాఁ డెప్పుడైన రవంత స్మరించుకొనునుగాని యాఁడు దానిరాగావేశము పిశాచమువలె భయంకరమైనది త్రాఁచు పామువలె బహుక్రూరమైనది. ప్రళయమువలె సర్వనాశకమైనది. ఆఁడుదానితత్త్వ మాఁడుది యెఱుఁగును గాని మగవాఁ డెట్లెఱుఁగును? కొమ్మయని ముద్దులగుమ్మయని పైరంగులకు లొంగిపోయి వనితల వర్ణించు కవులు వట్టిశుంఠలు.

ఉ—దుర్గా! మన మిక్కడ నుండక యెట్లైనఁ బోవుదము.

చ—(తనలో) పోవుటే—సరేకానీ—ఉద్భటభట్టా! నిన్ను సాగదీసి యొక్కతన్నుఁదన్ని మాదుర్గను నే నింటికిఁ దీసికొనిపోఁగలను: కాని మీసఖ్యమును బ్రతిబంధించు పాపము నకొల్లను. పూర్వమున నేభార్యాభర్తల నెడఁబాపుటచేతనో నా కీబ్రహ్మచారిణిబ్రదుకు వచ్చినది.

దు—ఎక్కడకో పోనేల? మాధవవనముననే రహస్యముగఁ బోయి యచ్చటఁ గొన్నినాళ్ళవఱకు దాఁగియుందము. మనల నెవ్వరుఁ దెలిసికొనలేరు. రమ్ము.

(ఉద్భటభట్టు దుర్గ నిష్క్రమింతురు.)

చ—ఆహా! దుర్గా! భర్తవెంటఁ బోయితివా? నీ కిట నేమిపనియున్నది?

గీ. అరుణుఁ డుదయాద్రిపైఁ జేరు నంతలోన
యంధకారంబుతో రాత్రి యరుగునట్లు,
విపులదారిద్ర్యగతి సంభ వించునపుడు
గౌరవముతోడ లజ్జ క్రిక్కదలినట్లు,
గాఢరాగోదయంబగు క్షణమునందు
వెలఁది విభుతోడఁ బోవుట వింత యేమి?
రంగసీమను నాటకా రంభమందు
మొదటి తెర కట్టుతో లేచి పోవుఁగాదె?

(ఈలవైచును.)

[భటుఁడు ప్రవేశించును.]

చ—భటుఁడా!

భటు—ఏమి సెలవు?

చ—యుద్ధ మెట్లున్నదో కనిపెట్టితివా?

భటు—కడుపుగిట్టున నిండినతరువాతఁ గదలలేవని వింటి నున్నారు.

చ—ఎందు చేత?

[నేపథ్యమున] దామోదరశర్మా! ఉద్భటభట్టా! రణము నుపసంహరింపుమని యాజ్ఞాపించితిని. మీ రెచ్చట నున్నారో యుత్తరము రంపుము.

చ—ఆహాహా ! అది మహారాజుకంఠరవము. దామోదరశర్మశంఖ మును బూరించి రాజు నిటకాకర్షింతును. (శంఖమూఁదును)

[నేపథ్యమున] దామోదరశర్మా! నేనే యిటకు వచ్చుచున్నాను.

చ—భటుఁడా ! నీవు యథాస్థానమునకుఁ బొమ్ము. తిరుగ నీలవైచి నప్పుడు వెంటనే రమ్ము.

(భటుఁడు నిష్క్రమించును.)

మహా—ఆహా! కాశ్మీరదేశాధీశుఁ డిక్కడకే వచ్చును. ఆయనదర్శనము నా కిఁకఁ గలుగదేమో యని పరితపించితిని. తుదకు నాదర్శ నమునకే యాతఁడు వచ్చుచున్నాఁడు. హృదయమా ! అంత యలజడి నొందెదవేల ? నీ న్నాతఁడు వరింపఁడని యెఱిఁగియే యుంటివి కదా! నిన్నుఁ దిరస్కరించినను నీ కాతనియందే యింత మమకారమా ? హృదయమా ! యథార్థమైన యనురాగ ముచేఁ బ్రకాశించుచున్నావు. ఇచ్చిపుచ్చుకొనుటలో విశే షమేమున్నది. అది వంటపూఁటివ్యాపారముకంటె భిన్నమా? తిరిగిపుచ్చుకొనునపేక్ష లేకుండఁ గృతజ్ఞతయైన వాంఛింప కుండ నిచ్చినవాఁడే యథార్థప్రేమపరిపూర్ణుఁడు. నీవట్టిదానవు గ నున్నావు కావున నాతనిస్మరణముచే నావేగ మందుము. ఆ తనిమాటలు వినుటచే నుప్పొంగిపొమ్ము ఆతనిదర్శనముచే నెగిరి యెగిరి పడుము. ఆతనిస్పృశించుట కుబికియుబికి సాఁగి సాఁగి పగిలిపొమ్ము. ప్రతిఫలమున్నప్రేమ వ్యక్తితో నశించు ను గాని ప్రతిఫలములేనిప్రేమమున్నదే అతి యాచంద్రా ర్కము నిలుచునది.

[వినయాదిత్యుఁడు ప్రవేశించును.]

మహారాజా ! నమస్కారము.

విన—వెలుతురనుండి వచ్చుటచే నిన్ను గుర్తింపలేకున్నాను. నీ విక్కడ నుండనేల ?

చ—(తనలో) రాణిసేవచేయుచున్న నే నీయవకాశము వ్యర్థపోనీయఁగూడదు. అయ్యో! ఒక్కభటునే యుండుమని చెప్పితిని. మఱి యిద్దఱున్న యెడల బాగుగానుండియుండును. ఈతఁడు మహాబలాఢ్యుఁడు, మేమిద్దఱము పట్టగలమా ? నా కీతనియందను రాగమున్న నేమి పోషించుచున్న రాణికి ద్రోహముఁ జేయవచ్చునా ? ఉన్నవల పేదో ప్రాణముతోఁ గాని పోవునది కాదు. లేని సుఖమేదో చచ్చినదాక వచ్చునది కాదు. ఈమాత్రమునకు రాణిగారియెడల నవిశ్వాసముగాఁ బ్రవర్తించితినన్న పాపము మూట నా కెందులకు? [ఈలవేయును. భటుఁడు ప్రవేశించును]

విన—అదేమి ? అదేమి ?

చ—భటుఁడా! నేను నీకు సాయమొనర్తును. నీవాతని బట్టుకొనుము.

(భటుఁ డాతనిఁ బట్టుకొనఁబోవఁగ రాజు ఒక్క లెంపకాయ నాతని గొట్టెను. భటుఁడు పాఱిపోవును.)

చ—రాజా ! నాచేతికి నీ వందక పోయితివా? ... స్పృశించుభాగ్యము నాకు లభింపదయ్యెనా? నిన్ను ... డినయెడల నీ వాతనిని గొట్టినట్లు నన్నుఁగూడ ... పైఁ గొట్టియుందువే ! నేనుగూడ నిన్నుఁబట్టఁ ... నప్పుడు నీవాతనిఁ గొట్టి నన్ను ... ము తగునా ? మహారాజవే, ధర్మవిరుద్ధము... వా ? ఇదిగో దాడ— మొగముని ... మగవానిస్పర్శను స్వప్నమందైన నెఱుఁగనిదాడ —మఱికిరా పత్రలేఖనకర్తణమైన నెఱుఁగనిదాడ— అందించిన ...

పూవుగలదాడ—ఇదిగో—యీదాడపై- పరమభాగ్యరేఖా సమన్వితమైన నీయఱచేయి నైయెనువ్రేళ్ళు మన్మథుని పంచబాణమువలె బగ్గునని యంటుకొనునట్లు వేయరాదా? మహారాజా! దాడ నిచ్చి సిద్ధముగానున్నాను వేయరాదా? నీశంఖ చక్రచిహ్నములచే నాతనువు పవిత్రమగునే! నీదోహదమున నామనస్సు పుష్పించి ఫలించునే. ప్రాణప్రియస్పర్శమహౌషధముచేఁ బ్రాణము చల్లబడునే. మహారాజా! ఎందులకు సందేహించుచున్నావు? అర్థుల కోర్కెలు తీర్చుట కింత మీనమేషములు లెక్కపెట్టుచుంటివి. నీ వెక్కడిమహారాజవయ్యా! నీధనము నిమ్మంటినా! నీరాష్ట్రము నిమ్మంటినా! నీవలపు నపేక్షించితినా! ఈయలేనివాఁడవు కొట్టనైన లేవా? తీఱనివలపుచే నాప్రాణము నీకు బలినిమ్మని భగవంతుఁడు నానుదుట మూఁడుబంతుల లిఖించియుండ నిన్నవలసినపని యేమున్నది? మహారాజా! నాకింక సెలవు.

(పోఁబోవును.)

విస—చపలా! చపలా! ఆఁగుము.

చప—చపల యనుపేరు నీనోట నుచ్చరించితివా? చపల యనునదొకతె యున్నదని నీకు జ్ఞప్తియున్నదా? చాలును; నా జన్మమున కంతయేచాలును. మహారాజా! నీయెదుట నాకుద్రేకము హెచ్చుగానుండును. నే నిఁక నుండఁజాలను. (పోఁబోవును)

విస—చపలా! వెళ్ళకుము. రవంత శాంతిపడుము.

చ—శాంతిపడనా? నన్ను శాంతిపడుమని చెప్పుచుంటివా? పదునెనిమిదేండ్లదాననే- స్వైరవిహారముగల వంశములోనిదాననే. అనురాగాంబునిధినే- అంమెతో మొదటివలపే- నాప్రియుఁడు

నన్ను నిరాకరించెనే-నామనస్సీవిధముగా మండిపోయినను నేనే మి తొందరపని చేసితినని నన్ను శాంతిపఱుమంటివి ? ఈస్వార్థ సంకలితమైన మఱియొకతెయం దైనయెడలఁ—దుఃఖ దేహ సౌఖ్యమే ప్రధానముగాఁగల మఱియొకతెయం దైనయెడల—నీపై నీసరికిఁ బగఁదీర్చికొనియుండదా? చక్రవర్తిపైఁ బగఁదీర్చుకొనఁగలవా రెవ్వఁరుందురని గర్వింపకుము. చక్రవర్తి కుపకార మొనర్చుటకుఁ జాలముకాని యాతనిపైఁ బగఁదీర్చుకొనుటకుఁ జాలమా ? బొమ్మిడాయిలపులుసులోఁ బెట్టిన దమ్మిడి వత్సనాభి యార్గురు మహారాజులకు సరిపోవునే. అంతవఱకెందులకు ? కత్తిలోఁ బోవుచుండఁగా నొక్కబొట్టు వేసిన చాలునే. నే నట్లు చేయుట కేమైనఁ బ్రయత్నించితినా ? నీవు నాకు బారెఁడెడములో నున్నావు. ఒక్కబాకుపోటుతో నిన్నంతమొందింపలేనా ? నేను యుద్ధతంత్రమున గడితేఱిన జాణను గాని పిఱికిదాననుగానే. నన్నుఁ గొట్టుమని నన్ను హింసింపుమని నిన్నుఁ బ్రార్థించుచున్నదానను. నేను నీకేమి యపకృతి చేయఁగలను ? నన్ను నమ్మిన మారాణిగారియెడల నేను యుద్ధమున విశ్వాసహీనముగఁ బ్రవర్తింపలేను. శత్రువంచన లేకుండ నెందఱినో చంపితిని. తుదకు నిన్నుఁ [illegible]చుటకుఁ బ్రయత్నించితిని. అదేమికర్మమో కాని నాకు జయము సాఁగనైనలేదు. నేను రాణియెడలఁ గాని భగవంతునెడలఁ గాని యిప్పటికి ద్రోహముతోఁ బ్రవర్తింపలేదు. ఇఁకముందుఁగూడ నటులే. నీతో నాకు మాట లెందులకు ? పరోక్షముతో నేమాటయనఁబోయి యేమాటయందునో! ఈ యుపచారము నాకెందులకు? నే నిఁకఁ బోయెదను. (పోఁబోవును)

విన—ఉండు చపలా! ఊరక తొందరపడెద వేల? నేను మాటలా

పట కనకాశే మీయుకుండ నీ వొక్కఁడేచదువు చదువుచు న్నావు నీవు యుద్ధములోఁ దిగితి నని చెప్పితివి కాదా! మా దామోదరశర్మను నుద్భటభట్టును నీ వెక్కడనైనఁ జూచితివా?

చప — చూచితిని.

విన — వారిప్పు డెక్కడనున్నారు?

చప — వారికొఱకు నీవు దేవులాడుచు బయలుదేఱితివా? ఎట్టిమంత్రి నెట్టిసేనానాయకుని జాగ్రత్తపెట్టితివియ్యా! మంత్రులు సేనానాయకులు యుద్ధరంగమం దప్రమత్తులైయుండి రాజక్షేమము నరయవలసియుండఁగా నీవు వారిని దడుముకొనుటకై బయలుదేఱితివా? వారిలోపమువలననే వా రిట్టి నిరుపయోగులైరా? నీచేతఁగానితనముచే నైరా? అదికాక—

విన — చపలా! విశేషించి మాటలాడకుము. నీవు వారిని నిందింపవలదు. వారు సమరతంత్రకోవిదులు. అనేకరణములం దలవాటుపడిన నేను, వారిసాహాయ్య మపేక్షింపను. నాచేతనైనట్లు నన్ను నేను గాచుకొనఁగలను. వారిద్దఱను సమరము సంకులముగానున్నచోటికిఁ బంపితిని. వారు కనఁబడకుండ నున్నారు. వారిజాడ నీవలనఁ దెలిసికొన నభిలషింతును.

చప — వారిద్దఱిలో నెవ్వరిమాట ముందుచెప్పవలయునో చెప్పుము.

విన — ఎవ్వరైననేమి? ముందు దామోదరశర్మమాటయే చెప్పుము.

చప — దామోదరశర్మను నేను బంధించి మాకోటలోనికిఁ బంపితిని.

విన — ఆహాహా! చపలా! నీ వాతని బంధింపఁగలిగితివా? ఎంత ధైర్యసాహసములు కలదానవు! నీపరాక్రమమునకు శిరఃకంపము నర్పవలసినదే. వీరలోకము మెచ్చఁదగిన పని చేసితివి. ఎన్నెన్నిమహాయుద్ధములలో నెంతపౌరుషశాలియై ప్రవర్తించిన శూరాగ్రణి— అట్టి దామోదరశర్మను—

చప—ఆయుద్ధములలో నాఁడువా రుండిరా? వారు లేకపోవుట వలననే మీ కిన్నిజయపత్రికలు. మగవారు మగవారిని జయించుట పౌరుషము కాదు, ఆఁడుదానిని జయించినవాఁడే మగవాఁడయ్యా!

విన—చపలా! ఎందువలన?

చప—ఆఁడుది శక్తిస్వరూపిణి. పురుషయోధునకు స్త్రీయోధ రణమందుఁ దారసింపఁగనే విల్లు వంపకుండినన్, ఒరనుండి కత్తి తీయకుండనే ముందడుగునకుఁ బ్రయత్నింపకుండనే పురుషుని శక్తిలో సగము, స్త్రీ యాకర్షించుకొనును. ఆమిగిలిన శక్తి యుడిగినమగనిరుఁ డెట్లుగానునో చెప్పవలయునా? లఘునములు చేసి పథ్యముపుచ్చుకొన్న రోగివలెఁ బరధ్యానముగ, వెఱ్ఱిమొగముగ, మందమతివలెఁ జల్లకొట్టుకొనుచుఁ గుక్కిపాట్లు పడుచుండును. అంత స్త్రీయోధ యొక్కలెంపకాయఁ గొట్టి యాతని బంధించును.

విన—వీరవనితల నెదుర్కొనినపురుషయోధు లందఱట్లగుదు రని నీయభిప్రాయమా?

చ—అస్వాభావపుటసాధారణపుటనకలవక తత్త్వముగల నేవంటివా రెవరో తప్ప—

విన—చపలా! అట్టివానిని గూర్చి యింతనిష్ఠుర్యముగఁ బలుకుట తప్పు కాదా?

చప—నేను మొదటనె చెప్పితిని. స్వభావోద్రేకముచే నేమైన మోటుమాటలు వచ్చునేమో నను బోలెడవంటిని గాదా? అదిగాక మీయెడల నాకు భయ మెందువలననయా వశ్యకత యేమున్నది? మీవెట్టిపోఁతలలో నాకేమిలోపము కలుగునో యని భయమా? మీరిచ్చు నేఁడువారపుజీతములో నేమైనఁ

గోదవ కలుగునోయని భయమా? మీవలన నాకుఁ గలుగఁ బోవుపిల్లలు కలుగరేమో యని భయమా? ఏలోపము నాకుఁ గలుగునని భయపడవలసినది? రోదసీకుహరమంత పెద్ద లోప ముండ నేయున్నది. అది నాకర్మము.

విన—నీమాటలసందడిని నాసేనాధిపతి యగు నుద్భటభట్టుసంగతి నడుగుట యే మఱచిపోయినాను.

చప—నీ వాతనియెడల నంతదయతోఁ బ్రవర్తించుచున్నప్పు డాతఁడు నీయెడల విశ్వాసహీనముగఁ బ్రవర్తించిన తప్పేమున్నది?

విన—ఆతఁడు నాయెడల నవిశ్వాసి యయ్యెనా? చెప్పు- చెప్పు. ఆతఁ డేమిచేసినాఁడు; ఎక్కడనున్నాఁడు?

చప—ఆతఁడు మాసేనానాయిక యగు దుర్గచే బద్ధుఁడైనాఁడు.

విన—ఆఁ, ఆఁ, ఆతఁడుకూడ బద్ధుఁడయ్యెనా? బద్ధుఁడై మీదుర్గమునందున్నాఁడా?

చప—స్వర్గాశాసంబంధముం దున్నాఁడు.

విన—ఆ, ఆఁ, ఆతఁడు దానిని వరించెనా? ఎంతపనిచేసినాఁడు!

చప—నీచేతఁ గానిపని నాతఁడు చేసెనందుల కాతనిఁ గొనియాడఁ దగదా?

విన—(విసుగుకొని) సరే- సంతోషమే కాని యాతఁ డెక్కడున్నాఁడు?

చప—దానిని దీసికొని లేచిపోయినాఁడు.

విన—ఆహాహా! పోషకునెడల నెంతవిశ్వాసఘాతుకుఁడై ప్రవర్తించెను?

చప—ఆతఁడు విశ్వాసఘాతుకుఁడా? ఎవరికి? నీకా? విశ్వాసఘాతుకుఁ డెట్లు? ఆతని నీవు బానిసగాఁ గొంటివా? నీయొద్ద నాతఁ డుద్యోగి కాఁడా! ఆతనికి సమ్మతియగునంతకాల మాతఁడు నీయొద్ద నుండును. ఆతనిచేఁ బనిగొనకుండ నూరక కూడుచుం

డఁబెట్టి యాతని బోషించుచుంటివా ? నీ విచ్చుచున్న వేతనమున కాతఁడు నీకొలువు చేయుచున్నాఁడు. నీ వాతని వేతనమును దీసివైచినయెడల నీ వెంతవిశ్వాసఘాతుకుఁడవో యాతని యిష్టము ననుసరించి యాతఁడు నిన్ను వదలిపోయిన యెడల నాతఁ డంత విశ్వాసఘాతుకుఁడు. వెలబెట్టి కొన్నకొలువునందు విశ్వాసఘాతుకత యేమున్నది? పోషణము పోషణమని పెద్దపెద్దమాటలఁ జెప్పెదవేల? ఇష్టమైనకాంత నాతఁడు ననుగ్రహించుకొనిపోవుటచే స్త్రీయంత్రి మెర్పఱచి మగవానికి మేలు చేకూర్చిన సర్వలోకపోషకుఁడైన భగవంతునెడల నాతఁడు పరిపూర్ణవిశ్వాసయుక్తుఁడై ప్రవర్తించెనని యే నానమ్మకము.

విన—చపలా ! ఇక నాతనిఁగూర్చి చెప్పకుము. ఆహాహా! ఎంతపని జరిగినది? ఇష్టముఁగూడ లేకపోవుటచే సైన్య మొంటికలఁగుచు పడినదో!

చప—సైన్యముసంగతిఁగూడ నన్నుఁ జెప్పుమంటివా ?

విన—వినుటకు సిద్ధముగానున్నాను.

చప—నీసైన్యమునుగూర్చియు, నీమంత్రి సేనాపతులఁగూర్చియు నీవు నన్నడిగినదనుకఁ దెలియఁజేసినంత నస్థితికి నీవు వచ్చితివను మాట స్పష్టమైనదా? ఇందువలన నీకిం[illegible] [illegible] నిర్మూలమైనవని నిశ్చయమైనదా? స్త్రీరాజ్యముపై [illegible] వట్టి తెలివితక్కువయని తేలుపడినదా?

విన—ఈగోడవ యంతయు నీకెందులకు? నాసైన్యము[illegible] [illegible] చెప్పెదనంటివి కాదా ?

చప—అందులకే యిది యుపోద్ఘాతము. [illegible] సర్వావస్థలు [illegible] నీకు [illegible] నానాయకుఁ డొకదాని నెత్తుకొని రణరంగమునుండి లేచిపోవు [illegible]

సేనాభటులు పరకాంతలతోఁ బరిహాసమైనఁ జేయకుందురా? మీపురుషభటులు మా స్త్రీభటులఁ గాంచి క్రిమ్మకొనుట కవకాశము లేని స్త్రీలక్షణములు వారియందుఁ గనిపట్టి వారు స్త్రీలని నిశ్చయపఱచుకొనిరి.

విన—ఆ- ఆ- తరువాత ?

చప—తరువాత నింకేమున్నది? ధైర్యముతోఁ బాటు ధనుర్బాణములు జాఱిపోయినవి. ఒడళ్ళతోఁ బాటు మనస్సులు గగుర్పొడిచినవి. నిశ్వాసములతోఁ బాటాశలు దీర్ఘములైనవి. అంతట స్త్రీభటుల నెత్తిగుడ్డలులాగువారు కొందఱు, మెడలోని హారములలోని ముత్యములు మంచివో కావో యని పరీక్షించువారు కొందఱు, దాడలకు రాచినది కుంకుమపూవో రక్తచందనమో యని మూర్కొనువారు కొందఱు, బట్టలకు దుమ్మంటె నని రవంతయెత్తి దులుపువారు కొందఱునై- ఒక యాదరణమా- ఒక యాగడమా- ఒక్క కన్నుగీటా- ఒక చేతిపోటా? ఒక ప్రార్థనమా- ఒకబలాత్కారమా ?

విన—అబ్బ ! ఉండు ఉండు. స్త్రీభటు లెందఱున్నారేమి?

చప—ఎందఱోనా ? మహారాజా! ఇరువదినాల్గువందలే కాదా ? అంతవఱకుఁగూడ నెందులకు ? ఒకపెద్దసేనలో నొకపడుచుపిల్ల యుండునెడల సేన కంతకు నొకసారియే మతిపోవలసినప్పుడు నీసేన బ్రదు కింక నడుగఁదరమా? స్త్రీలయెదుట నీసైన్యమందలి వీరాగ్రేసరు లందఱుఁ దెలికపిండిపైచిన కుక్కలవలె—

విన—సరే- చాలులే- చాలు- ఒక్కటేధోరణియా ?

చప—మహారాజా ! నాసంతోషముకొఱకు నేను జెప్పుచున్నాను ఈగ్రామమునకు నీమూలమునఁగదా యింత యసాధారణ సౌభాగ్యసంపత్తి సంభవించినది! మగవారికొఱకు మొగము

వాడియున్న [illegible] పుష్పలతల [illegible] ఆకు రవంత సంసారసుఖానుభవము కలిగినదా? ఇదివఱకున్న ప్రపంచమున నెన్నియుద్ధము లైనవి! దేనియందైన [illegible] త్రివైభవ ముండెనని వినియుంటిమా? లోకములో [illegible] డబు లేదు? విటకత్తె లెందును లేరు? పడిపట్టణములకు [illegible] యినంత నగ్రామములో నొకనైదానమునం జేసి [illegible] నొక్కముహూర్తమున శృంగారకథాక్రియాకలాపములు ప్ర దర్శించుట ప్రపంచనాటకమున నేరంగమందైన నుండెనా? అప్సరసల నృత్తగానాదులతో దేవతలు పుష్పవృష్టి గురియుచుండగినంత మహాలోకకల్యాణ మిచ్చటనైన జరిగినదా? ఈపుణ్య మంతయు మీది.

విన—(తనలో) ఆహా! ఎంతయుప్రతిష్ఠ వాటిల్లెను?

గీ. భటులయోగ్యతచేఁ గీర్తి । ప్రభుని దగును
భటులదుష్టత నపకీర్తి । ప్రభుని దగును
తనయు లుత్తము లైనచోఁ । దండ్రికీర్తి
యధము లైనప్పు డాతని । కప్రతిష్ఠ;
సద్భటునిచేత నపకీర్తి । సంభవించు
దుర్భటునిచేత సత్కీర్తి । దొరకుచుండు
నొక్కయొకవేళ; యనుట కే । మున్న దింక
వానిఁ దిట్టనె? నుతియింప । నౌనె వీని?
యశము వచ్చిన నుప్పొంగి । యపయశంబు
వచ్చినప్పుడు దైన్యంబు । వడయఁ దగునె?
యన్నియు ననుభవింపఁగవలె । నలుకుగనక
యోర్పువంటిది నరుని కిం । కొకటి లేదు.

చ.—మహారాజా! ఏమి యాలోచించుచున్నావు? నీమంత్రి దామోదరశర్మగతి యేమగునో యని చింతించుచున్నావా?

వి.—నేను బద్ధుఁడనైనప్పుడు దామోదరశర్మ మీరాణిగారి దక్కన మొనర్చి నన్ను విడిపించినాఁడు. నే నాతనియుపకృతి మఱతునా? నాచేతనైనట్లాతని విడిపింతును. మీ రాతని నెచ్చట దాచిన సరే- నే నిట్లంటి నని మీరాణిగారితోఁ జెప్పుము.

చ.—ఆతఁడు తనబంధవిముక్తి కంగీకరింపకపోవునెడల నేమి చేసెదవయ్యా?

వి.—ఆఁ, అంగీకరింపకపోవుట కూడనా?

చ.—తిరుగ మొదటికి వచ్చితివా! మహారాజా! నీకు శృంగారరసములో నెక్కుడను చెలివితేటలు లేకపోయెనేమయ్యా? కొందఱుమగవారి కింకులో స్వయంజాతమైన యాగ్యతకల్పనాశక్తి యుండును. కొందఱు కల్పనాశక్తిశూన్యు లయ్యును సాధనబలమునఁ గల్పనాశక్తి కలవారివలెనే కొట్టుకొనిపోవుదురు. కొందఱు రవంతదూరము బలాత్కారమున నీడ్చుకొనిపోఁబడినతరువాత రాజమార్గమునఁబడి తప్పటడుగులు వైచుచునైన ముందునకుఁ బోవుదురు. నీ వెందునకుఁ బనికిరానివాఁడవైపోయితివే! లాగినను లేవు. ఈడ్చినను లేవు. గెంటినను లేదు. నాప్రాణములు తీయుటకుఁ గాని భూలోకమున నీ వెందుల కయ్యా? దిగ్విజయము చేయుచున్నానని ప్రతిజ్ఞ చెప్పుకొందువు కాఁబోలు! ఎందులకువచ్చినదిగ్విజయము! వింటిబద్ధ భుజమునఁ దగిలించికొని వీరాధివీరుఁడ నని బయలుదేఱితివా? ఆఁడుది ముట్టుకొనుసరికి మొఱ్ఱో యన్నవాఁడవు నీవే వీరుఁడవా? నీవంటివారేకదా నిక్షేపములాగున గువ్వపిట్టలవలెఁ గులుకుచున్నారు! ఒకరినిజూచి నేర్చుకొనవయ్యా; ఒకరు

చెప్పిన నేర్పులెల్లనసయ్యెను; నీకుఁ దోఁచనేలేఁచదయ్యెను; తలలో మన్నయ్యెను; మనసులో మంచుగడ్డయయ్యెను; - చేతి లో విల్లయ్యెను—ఎందులకువచ్చిన వేసమయ్యా!

విన—చపలా! నీమాటలవలన నాకు నవ్వువచ్చుచున్నది.

చ—నామాటలు నీకు బాగుగా నచ్చుటచేత నవ్వువచ్చుచున్నది సెప్ర మహావిద్వాంసుఁడవంటే- ప్రపంచచరిత్రములో నొక్కపంక్తి యైనఁ జదివినవానికిఁ బ్రపంచమంతయు శృంగారరసమయమని తెలియకుండునా? అట్టిశృంగారరసము నిన్ను స్పృశింపకుండు ట వింతగ నున్నదే!

గీ. ఉషను వెన్నాడురవిఁ గని । యులికిపడవె?
మొయిలునను మించుఁ గని గగు । ర్పొడువలేదె?
హిమకరుఁడు పట్టలేక రో । హిణి కొసంగు
వెచ్చనగు ముద్దులను విని । వికృతిఁ గనవె?
పద్మినీముఖ బు ముద్దాడి । భ్రమరుఁ డట్టె
సారఘము గ్రోల నీకు నో । రూరలేదె?
లీలఁ బైకప్పు సడలించి । గాలి కుసుమ
గుచ్ఛముల నంటఁ బుట్టదే । గుబులు మదికి?
కులికి ముద్దులఁ జిలుకుగు । వ్వలను గాంచి
ప్రణయగీతంబు హృద్వీణ । పాడలేదె?
మెడను మెడఁ జుట్టి పరవశ । పడినకోక
ములను గనఁ బ్రాణ మెచటికో । పోవలేదె?
పర్వతంబైనరాతిరి । ప్రక్కఁ గౌఁగి
ఔషధిని ముద్దుగొని హాయి । నొందునంబ్రు
ప్రకృతి నెటఁ జూడ శృంగార । రసమె సర్వ
సృష్టికిఁ బ్రధానసూత్రమై । వెలుఁగుఁగాదె?

అట్టిశృంగారరసమున । కలరి పొంగి
యుడికి మతిచెడి కడఁద్రొక్కి । వడఁకి కరఁగి
తన్మయుండయి రసలీనతను స్వరూప
నాశ మెనయువియోగాంతఁపు । నరుఁడు కాఁడు.

విన—అయినదా నీయుపన్యాసము? కాకున్న మొదల నంతటితోఁ గట్టి పెట్టుము. ప్రపంచము శృంగారదృష్టిఁ జూడఁగ శృంగారమయ ముగ నుండును. వైరాగ్యదృష్టిని జూడ వైరాగ్యమయముగ నుండును. ప్రపంచము సుఖమయ మనుకొన్నవానికి సుఖస్వరూపమున నుండును. దుఃఖమయ మనుకొన్నవానికి దుఃఖమయమై యుండును. "నీబుద్ధి ననుసరించి ప్రపంచమున నిన్ను నీవే చూచుకొని ప్రపంచము నీవంటి దనుకొనుచున్నావు. ప్రపంచము నాకక్కఱ లేదనుకొన్నవానికడ దూరముగ నుండును. కావలయునన్నవాని నెత్తిమీఁది కెక్కును. అంటిముట్టనట్లున్న వానికడ యట్లే యుండును. అదినిన్నుఁ బట్టియుండును గాని, దానినిబట్టి నీ వుండవు. ప్రపంచమున్న దనుకొన్నవాని కున్నది. లేదనుకొన్నవానికి లేదు. నీమనసునుబట్టియే దానిరూపము. కవికడ గీతము. గాయకునికడ రాగము. సాలికడ మగ్గము. ముచ్చికడ పటము.

చప—మట్టితలకడ మట్టిముద్ద—అంతేనా? నీపాండిత్యము గట్టిదని నే నెఱుఁగుదునయ్యా! ఖండనశక్తిలో గొప్పవాఁడవే - కాని ప్రపంచమునఁ గావలసినది సంధానశక్తి కాని ఖండనశక్తి కాదు. హృదయములో రస మున్నవానికిఁ గాని యెదుకుటిలోఁ జాకచక్యము కలుగదు. అది నీకు సున్న యని మనవి చేసితిని.

విన—చపలా! పనికిమాలిన గొడవతోఁ గాలమును వృథచేయు

చున్నావు. నాకు ముందివి చెప్పుము. నామంత్రి బంధవిము
క్తి నంగీకరింపఁ డుంటివి. ఎందుచేత?

చ—అందుమీఁద నే యింత ప్రపంచపరీప బయలుదేరినది. ఇంత రాద్ధాంతపూర్వపక్షము లైనతరువాతఁగూడ నుఁ తెలియక పోవుట వింత! స్పష్టముగాఁ జెప్పనా? మీమంత్రి యగు దామోదరశర్మను మామంత్రశాకినమ్మ మంత్రినో ...మక ట్టించుట కిటుల బంధించితిని. ప్రభువుగారికి నిప్పుడు విశద మైనదా? ఆక్రియలన్ని యిక్కడ నిలిచిపోవును జనుగుమి సేయుం డును. ఎవరిని పట్టుకొనువారు వారికిఁ దగిన సుఖమును గ్రొత్తిపెట్టికొన్నారు. నీవు నేను మాత్రము మిగిలితిమి. నీవు నన్ను ... అదిగో యింతలో మొగము చిట్లించితి వయ్యా! నామాట విని నన్నుఁ బట్టుకొని దూరముగ త్రోసివేక నీవు రచియించిన యీనవీననాటకమునకు భరతవాక్యము చెప్పి కాశ్మీరమునకు—

విన—నరకహేతువులైన యీమాటలు లింకఁ గట్టిపెట్టవేల?

చ—నరకము నాకా నీకా? నాకు లేదు. ఇంక నీమాట: నన్నా రించిన యెడల నీకు నరకమువచ్చునని సందేహించుచున్నావు కాఁబోలు! అనరింపకున్నయెడల నీకు స్వర్గము వచ్చు నన్న నమ్మి ర్యమున్నదా? రాచకార్యముచేసిన యయ్యవారికి నరక ...ప రికిఁ దప్పినదో చెప్పుము. ధర్మరాజునకుఁ దప్పినదా? నీకు మాత్రము తప్పునని యెట్లు చెప్పుచున్నావు? ... నీకు నరకము తప్పదప్పుడు నన్నుఁ గట్టుకొనుటవలన? ఈమడికట్టుకొను బాధకూడ నెందులకు? తిన్నది ... గూడ బహునానాబాధ తప్పనప్పుడు కోడిపిల్లావు ... నోరుకట్టుకొనుట యెందులకు?

విశ—ఆయంశమునుగూర్చి మాటలాడవల దని చెప్పితిని గాన దయ యుంచి మానుము.

వ—నేను నీతో మాటలాడఁదగిన దాయంశమే కాక మఱి యే మున్నది? నీవు వలదనుటచే నోటి నాఁపఁగలను గాని మనస్సు నాఁపఁగలనా? దేవునియందు లగ్నమైన భక్తుని చిత్తమువలె నీయందు నామనస్సు లగ్నమైనది. నే నల్పురాల నని నీ వింతగా సందేహించుచున్నావు. దేవునియందు భక్తుఁ డల్పుఁడు కాఁడా? భక్తునకు దేవుఁడు ప్రసన్నుఁ డగుట లేదా? నీవు రాజవగుటచే నాకంటె హెచ్చువాఁడ ననుకొనుచున్నావు కాఁబోలు! హెచ్చుతగ్గుల భేదమును దెలిసికొనుట యట్లు కాదు. దేవునియందు నీకు నాకు నేమైన భేద మున్నదేమో చూచుకొనవలయును. అది యున్న దని నీవు చెప్పఁగలవా? ప్రధానమైన దొకమాట చెప్పెదను. ఇదివఱకుఁ జెప్పియే యుంటిని. ప్రీతి యీవలపు నాస్మృతికే వచ్చియుండును. మన సూడఁబట్టలేక యేదో యీమాట నీమాట యనుటకాని యంతకంటె వే ఱేమున్నది? నే నేమిచేయఁగలను? నీవంటివానితో నన్ను బారసింపఁజేసిన భగవంతు ననవలయును. నాకు సెలవు.

(నిష్క్రమించును.)

[illegible]—నేను నిరాకరించితి నని యెంతయో యిబ్బందిపడుచున్నది. బుద్ధదేవా! కాసంతజ్ఞానము దానికిఁ బ్రసాదించి రక్షింపరాదా? సాయంకాల మైనది. త్వరగ శిబిరమునకుఁ బోయి భటుల నందఱఁ జూచుకొని రేపటియుద్ధ మెట్లు నడుపవలయునో యోచించుకొనవలయును. (నిష్క్రమించును.)

ఇది పంచమాంకము.

శ్రీ

చూడామణి

షష్ఠాంకము.

ప్రదేశము:— కోటవెలుపలి యుద్యానము.

[ప్రవేశము:— రాముఁడు, లక్ష్మణుఁడు.]

ల—రామన్నా! అట్టి చదువుచదువక యెవరు గెల్చిరో స్పష్టముగ రెండుముక్కలలోఁ జెప్పు.

రా—నే నెప్పుడుచెప్పినను సూటిగ రెండుముక్కలలోఁ జెప్పువాఁడనే కాని సోది పెట్టువాఁడను గాను.

ల—ఏదో కానీ—

రా—వీరిని వారు కొట్టినారు, వారిని వీరు కొట్టినారు. వీరిని వారు చంపినారు, వారిని వీరు చంపినారు. వారు వీరిని గన్నుఁగిటినారు, వీరు వారిని గౌఁగిలించినారు. వారు వీరిని లేవఁదీసికొని పోయినారు, వీరు వారిని లేవఁదీసికొని పోయినారు. వారు వీరిని గెల్చితిమన్నారు, వీరు వారిని గెల్చితిమన్నారు. ఆమాటనే నిజమని కొందఱన్నారు, ఈమాటనే నిజమని మఱికొందఱు అన్నారు.

ల—అది యిదివఱకు వినినదే కదా! ఆరాజుగారి యభిప్రాయ మెట్లున్నదో, యీరాణిగారి యభిప్రాయ మెట్లున్నదో, నీ వెవరివలననైన వింటివా ?

రా—వినకేమి? మాభటు లందఱు మంచివారే యని రాజుగా రన్నారు. మాభటు లందఱు మంచివారని రాణిగా రన్నారు. ఆఁడువాండ్రిచేత మాభటులు చెడిపోయినారని రాజుగారన్నారు. మగవాండ్రి పోద్బలముచే మాభటులు చెడిపోయి నారని రాణిగా రన్నారు. ఆఁడువాండ్రు తొందరచేసి నంత మాత్రమున నేమి రవంత బుద్ధి నిలుపుకొనఁ గూడదా యని రాజుగారు తమ భటులను విసుగుకొన్నారు. మగవాండ్రెంతె మీఁదికివచ్చిననేమి కాసంత తప్పుకొనలేకపోయి నారా యని రాణిగారు తమభటులను విసుగుకొన్నారు. ఆఁడువారున్నచోట నింక యుద్ధము చేయఁగూడ దని రాజుగా రన్నారు. మగపురుగుమీఁద విల్లెత్తఁగూడ దని రాణిగా రన్నారు. మహావీరుఁడైన నాసీనానిని దీసికొని దుర్గమ్మ లేచిపోయినదని రాజుగారు విచారించినారు. దుర్గమ్మ నుద్భట భట్టు మీుండకొడుకు లేవఁదీసికొనిపోయినాఁ డని రాణిగారు విచారించినారు.

ల—ఒక్కటే పోవెయా? నీగొంతుకఁ గోయ! తరువాత నేమి జరిగినది?

రా—టక్కుటిక్కు చెప్పుచుండఁగానే తొందరపడెద వేల? త్రాసు చిప్పలలాగునఁ గావడికుండలలాగున యుద్ధ ముండుటచే మ. రల యుదయమున యుద్ధ మొహర్తు నని రాజుగారు రాణిగారికి వార్త నంపినారు. ఎంతకాలము యుద్ధముచేసినను నీలాగుననే యుండును గాని ఫేల దని రాణిగారు రాజుగారికి వార్తనంపినారు. అందుమీఁద నేమైన సరే కాని యుద్ధము నేను మాననని రాజుగా రన్నారు. అటులైన నేనఁతక్కంటె మానననని రా

ణిగా రన్నారు. మీాయుద్ధ మేలాగని రాజుగారు రాణిగారికి వార్త నంపినారు మీాయుద్ధ మేలాగని రాణిగా రన్నారు.

ల—నీపిండకూడు. తర్వాగ నేడువరాదా? తుద కేమి తేలినది?

రా—ఆమాట నడిగినయెడల చెప్పకుందునా? నాభటులను నేను నమ్మనక్కఱలేదు. నీ భటులను నీవు నమ్మనక్కఱలేదు. నీవు నేను మాత్రమే పోరాడుదము. అందులో నెవరు గెల్తురో వారిది జయ మని రాణిగారు రాజుగారికి వార్త నంపినారు.

ల—అదిగో-అది పద్ధతి-ఆలాగునను దెమల్చి చెప్పుము. అందుపై రాజుగా రేమన్నారు?

రా—నాభటులను నేను నమ్మనక్కఱలేదు; నీభటులను నీవు—

ల—చి! వెనుక నిది చెప్పితివికాదా? రాజుగా రాద్వంద్వయుద్ధమున కంగీకరించినారా?

రా—ఆమాటయే చెప్పుచున్నాను. నేను నీతోడను నీవు నాతోడను బోరాడవచ్చు నని వార్త నంపిరి. ఆయుద్ధము కోటలో జరుగవలె నని రాణిగారు తిరిగి వార్త నంపినారు. కోటలోనికి నేను రా నని రాజుగా రన్నారు. నేను మీాశిబిరమునొద్దకే వచ్చెదనని రాణిగా రన్నారు.

ల—ఆయుద్ధ మెప్పుడు?

రా—ఇప్పుడే!

ల—మనముకూడ నక్కడకుం బోయి చూతమా?

[నేపథ్యమున] సెబాస్! వీరనారీమణీ! సవ్యసాచివలె గుడియెడమల భేదము లేకుండ బాణమోక్షణ మొనర్చుచున్నావు.

రా—యుద్ధ మారంభమై కొంతసే పైనట్లున్నది. త్వరగం బోవుదము రా.

ల—సరే- నడు. (ఇద్దఱు నిష్క్రమింతురు.)

ఇది విష్కంభము.

ప్రదేశము:—రణరంగము.

[ప్రవేశము:—వినయాదిత్యుఁడు ధనుర్బాణములతో.]

విన—సెబాస్! వీరనారీమణీ! సవ్యసాచివలెఁ గుడియెడమల భేదము లేకుండ బాణములను గురిచేయుచున్నావు! ఈసారి కాచికో—

గీ. సవ్యదర్వీకరాభ బాణత్రయంబు
వింట సంధించి కర్ణాంతముంట లాగి
పావకార్చిఃకీల లంబకము గ్రమ్మ
వేసెదను గాచికో...............

హా హా! ఏమిది? నేను కొట్టుటకింక నారి లాగుచుండగా నీకుడిచేతినే కొట్టినదే! హా హా! దీని నీవల కూడఁ బెనుబలోపలఁ దిరుగవామైచిన బాణము కంఠమునకుఁ దగులునేమో? వీరకాంతాశిఖామణీ! చేతినిఁ గ్రుచ్చుకొనిన బాణముఁ దీసికొను దాఁకే నొక్కత్రుటికాల మాఁగవా?

[పద్మావతి ప్రవేశము.]

ప—నీ వశక్తుఁడవైనప్పు డొకత్రుటికాలమే యేమి? ఒక్కజా మాఁగుమనినఁ గూడ నాఁగుదును.

విన—రాజ్ఞీమణీ! నీ వెంతదానవు! ఇంతవిద్య పుట్టి నేర్చుకొంటివో! పుట్టకయే నేర్చుకొంటివో! నీవయస్సున కాశ్చర్యముగా నున్నది. ఎందఱురాజులతోడనో పోరితిని. ఇంతతక్కువవ్యవధిలో నిన్ని దెబ్బ లెవ్వరును గొట్టియుండలేదు. ప్రప్రధానమైన దక్షిణకరతలమునే కొట్టితివే! కంఠమును గొట్టినయెడల నీకు దిగ్విజయపత్రిక నిచ్చి యీపాటికి వీరస్వర్గమున నుందునే! ఈచేయి యక్కఱకువచ్చునట్లు లేదు. బాణ మూడిరాకుండ నున్నదే!

శ—నన్ను స్తుతింపవలదు. నేను నీకరమునే కొట్టనెంచితిని. అప్పటికి నీచేయి నాగుఱ్ఱికడ్డువచ్చుటచేత బాణము నీచేతికిందగిలినది. దీనిని సులువుగ నే నూడఁదీసెదను. నీయెడమచేతితోఁ గుడియఱచేతిని గదలకుండఁ బట్టుకొనుము. నేను నీచేతి నంటఁదగదు.

విన—అటులే గట్టిగఁ బట్టుకొంటిని

శ—కన్నులు మూసికొనుము. (నిమ్మళముగనూడ దీసి) రాజా! బాణ మూడివచ్చినది చపలా! నీరమును గాయపునూనెసీసాను దెమ్ము.

[చపల ప్రవేశించును]

చ—చపలా! మహారాజునకుఁ జేయి గడగి యానూనె రాచియాతని చేరుమాలును జేతిఁ గట్టుము.

విన—వలదు వలదు. నేనే కడగి కట్టుకొందును.

చ—(అప) మహారాజా! ఇప్పుడైన నిన్ను స్పృశింపనీయవా? ఆహా! ఎంతకఠినాత్ముఁడవయ్యా! నేను ముట్టుకొనినంతమాత్రమున నీ కేమి మునిగిపోయినదయ్యా! నీకు రాఁదలఁచిన పరమపద మెక్కడ భగ్నమగునయ్యా! "నీకీయుద్ధము వలదు ఇంటికిఁ బోవయ్యా! నీకిచ్చటఁ బ్రాణాపాయమువఱకు వచ్చునయ్యా" యని నేను చిలుకకుఁ జెప్పినట్లు చెప్పితినే. ఏసుఖముగూడ నాకు లేనే లేదు సరేకదా! నాప్రాణప్రియుఁడు నాగురుఁడు నా దైవము నెచ్చట నైన సుఖముగా నున్నాఁడన్న సంతోషమైన నాకు లేకుండఁ జేయ సంకల్పించుకొంటివా? ఇప్పటికైనఁ దొందర లేదు. కాశ్మీరమునకుఁ బోవయ్యా—నీకాళ్లకు మ్రొక్కెదను.

విన—(అప) చపలా! నీయంతఃకరణ మాకాశమువలె నమేయముగ నున్నది. నీప్రేమరసము సముద్రమువలె నగాధ మని నే నెఱుఁగుదును. కాని నేను నీతిబద్ధుఁడను. నాపైఁబఱపిన యనురాగ మాబుద్ధదేవునం దుపయోగపఱచునెడల నీవు కృతార్థురాల వగుదువు. నామాట వినుము. వెఱ్ఱిపడకుము. మనుజునకుఁ గావలసినది నిర్వాణము కాని యిహసుఖము కాదు.

చ—రాజా! కట్టు కట్టుకొంటివా?

వి—పూర్తిగావచ్చినది. రాజ్ఞీమణీ! నీదయవలన బాధ రవంతతగ్గినది. ఇంతదెబ్బకొట్టిననిన్నుఁ గఠినాత్మురాలా యని పిలువనా? బాణ మూడఁదీసి బాధ తగ్గించినందులకుఁ గరుణాత్మురాల యని పిలువనా? బాణ మింతసూటిగ నేసినందులకు నీధనుర్విద్యామహిమను గొనియాడనా? వ్రణచికిత్స చేసినందులకు నీవైద్యవిధానమును స్తుతింతునా?

చ—చపలా! నీ విట నెందులకు? పొమ్ము. ఏమిపనివచ్చునో సమీపముననే యుండుము. (చపల నిష్క్రమించును.)

మహారాజా! నన్ను స్తుతింపవల దని యిదివఱకుఁ జెప్పియుంటిని గాదా ?

విన—అట్టు లనఁదగదు.

గీ. ఇంద్రచాపముఁ గని కేకి । నృత్యమాడు
నది ముఖస్తుతికై యాడె । ననుట తగునె?
అరుణరుచిఁ గాంచి పాడెను । భరతపక్షి
తరణినుతి యన నేమియో । యెఱుఁగు నొక్కొ?
మనసు నానందరసమున । మునుఁగఁజేయు
వస్తు వెదియైనఁ గని మది । పట్టలేక
బాగు బా గంట మనుజస్వ । భావ మ్మతె

కాని స్తుతియింప దోషము । దాన లేదు.
సరసకవితాసుమంబుల । పరిమళములు
గానజలధిసుధాతరం । గములరుచులు
బొమ్మలో వంకగీతల । పొంకములును
మంచినడపడిలోఁ గల్గు । మధురమహిమ
లెంతమోదంబు సరసుల । కీయఁగలవొ ?
వీరుఁ జేసినబాణంపు । విసరుఁ గను
లంతయానందవము కొలు । నాత్మ మెచ్చి
యంటినే కాని స్తుతియింప । నబల ! నిన్నుఁ.

రాక్షసీమణీ ! నాచేయి బాగుకఱచి నన్నుఁ దిగి యుద్ధమున కనర్హుని జేసితివి. నేత్రపర్వసకల నీవు చూపిన యుదారమనస్కత నేను మహానంద మొందితిని.

వ—అంగవలసినయెడల నింక రవంతసే పాఁగెదను. చేయి యింకను బాగుగాఁ గుదురకపోవుటచే నీ వోడిపోయితి వను సందేహము నామనస్సునకుఁ దగులనీకుండమాత్రము చేయుము.

విన—(వికటముగ నవ్వి) నేనే యోడిపోవుదు నని నీ కింతనిశ్చయజ్ఞాన ముండవచ్చునా ?

వ—ఈమాత్రపుమాటయే నీకుఁ దప్పుగాఁ దోఁచె నేమి ? నీవు నీరాయబారిచే మొదట నేమని వార్త నంపితివో యప్పుడే మఱచితివా ? నీవు మఱచిన నేను మఱవఁగల ననుకొంటివా? అది యిప్పటికిని బల్లెపుఁబోటువలె నెప్పటికప్పుడే కలుకు మనుచున్నదే ! "దిగ్విజయయాత్రకు నేను బయలుదేఱి యనేక రాజ్యముల జయించితిని. ఏచిన్నదైనను మీ దొక రాజ్యము కావున దానిఁగూడ జయింప నెంచితిని. మీరు మా యొద్దకు రానక్కఱలేదు. మే మోడిపోయితి మని మీ రొప్పు

కొన్నయెడల నేను మఱియొక రాజ్యముపైకిఁ బోయెదను.” ఇవేకావా నీమాటలు! మీరు మాతోఁ బోరాడకుండనే మేమోడిపోయితి మనవలయునా? మేము పరాజయముందుట సిద్ధాంతమా? మీరు గెల్చుట శిలాశాసనమా? ఈమాట మీరు కఠోక్తిగాఁ బలికినఁ దప్పు లేదు కాని, నేను సూచనగాఁ బలికినఁ దప్పా? మేము శక్తిహీనలము మీరు శక్తిమంతులా? మేము విద్యావిహీనలము-మీరు విద్యావంతులా? మేము పరాక్రమరహితలము మీరు పరాక్రమసహితులా? మే మాత్మగౌరవము లేనివారము మీరు కలవారా? మేము మీకు బానిసలమా? మీరు మాకు స్వతంత్రప్రభువులా? మేము మీయిష్టమువచ్చినట్లుపయోగించుకొను నాటవస్తువులమే యనుకొంటివా? కాంతనుగూర్చి యింత తుచ్ఛమైన యభిప్రాయము నీకుఁ దగునా? నీవు కాంతకుఁ బుట్టినవాఁడవు కావా? నీభార్య కాంత కాదా? స్త్రీలోకమునే పరాభవించినప్పుడు నిన్ను నీవే పరాభవించుకొంటి వను జ్ఞానమైన లేదా? స్త్రీజాతిని బరాభవించిన నిన్నుఁ జిత్రవధ మొనర్పఁ దగదా? కాని మా చేతిలోని కవలీలగ దొరకిన నిన్నుఁ జంపుటయే నాయుద్దేశ మగునెడల నీ వింతవఱకు నిల్చియుందువా? నిన్ను విడిచిపెట్టినప్పుడైన స్త్రీహృదయ మెంత యుదారమైనదో గ్రహించుకొనలేకపోయితివా? నీతో బహిరంగముగఁ బోరాడుటకై నిన్ను విడిచిపెట్టితిని. నేను గెల్తు ననునాస నాకు లేదు. ఆఁడు దింతశక్తి కలదనిలోకమునకుఁ బ్రకటించుటకు నీతోఁ బోరాడుచున్నాను. ఈయుద్ధము నీకు నాకుఁగాదు, మగజాతికి స్త్రీజాతి కని నమ్ముము. ఆఁడుదానిమర్యాద యాఁడుదాననైన నేను నిలువఁబెట్టుట విధి కావున నేను

నాజాతిపక్షమున నిలువఁబడితిని. నీకు నాకు ద్వేషము లేదు. ఇప్పుడైన నీతో నీమాట లేల చెప్పవలసివచ్చినదో నెఱుఁగుదువా ?

విన—కాంతామణీ! పురుషరాజ్యములవారికిఁగూడ మీకుఁ బాపి నట్లే రాయబారిచే వార్త నంపితిని. మీ రాఁడువారగుటచే మిమ్ముఁ బరాభవించుటకుఁ బాపియుండలేదు. అది మీ రింత తప్పుగాఁ బట్టుకొని యింత యిబ్బందిపడుదురని నేననుకొన లేదు. స్త్రీలఁ బరాభవించు నభిప్రాయము లేశమును నాకు లేదు. నన్నన్యథా భావించినందులకు విచారించుచున్నాను. "ఈమాటలు నీతో నిప్పు డేలచెప్పవలయునో యెఱుఁగుదువా" యని యడిగితివే? ఏల చెప్పవలయును ?

ప—ఈసారి పోరాటమున నేను నీబాణఘాతమునఁ బ్రాణములు విడుతునేమో యని యిప్పుడే చెప్పవలసివచ్చినది. మఱి యింకొక్కమాట!

ఆ. బానిసీలవలెను । బచ్చడంబులలాగు
తోలుతిత్తులట్లు । తోయజాక్షు
లెచటఁ జూడఁబడుదు । రచట దారిద్ర్యంబు
బహులహేయగతులఁ । బ్రబలియుండు.

ఆ. జ్వరము బొబ్బలమ్మ । కఱవు స్ఫోటకమును
మారి చురుకులమ్మ । మరిడిదేవి
యెల్లకాల మచట । నిల్లుగా నివసించి
ప్రజలరక్త మొడిచి । త్రావుచుండు.

ఆ. మత్సరములచేత । మతకలహములచే
నంటరానితనపు । సొంటుచేత

నచటిజాతిత త్త్వ । మ్మాత యథాయథ
లగుటఁ బయలఁ గొల్లు । రశనమునకు.

ఆ. అధమగతిక మైన । యార్యనారీజాతి
యింకఁ గొంతకాల । మేగుపిదపఁ
దనదుగతికి వగచి । తనయంతఁ దా నభి
వృద్ధి నొందు దైవ।కృపను బొంది.

ఆ. శాంతబుద్ధిచేత । శ్రద్ధాదికముచేతఁ
జనులెల్ల నేర్చి । సుదతు లెంతొ
దీనబంధు లగుచు । దేశభక్తాగ్రణు
లగుచుఁ బ్రబలకీర్తి । నందఁగలరు.

ఆ. కావ్యపీఠములను । గదనరంగములందు
శాసనము లొనర్చు । సభలయందు
మంత్రశాలలందు । మాధ్యస్థ్యములయందుఁ
గొంత నిల్చి భువికిఁ । గాంతి నొసఁగు.

ఆ. స్త్రీలభావిగతి గుఱించి స్త్రీ నగు నేను
తీవ్రవేదనాప్రదీప్తివలన
నుడివినట్టి యిట్టి । పొడిపొడిమాటలు
విసుగు నయ్యా! బుద్ధి । నెఱుఁగు మయ్యా!

రా[illegible]ందరి! మఱియొకయావృత్తిలో నేను మరణించుటయే సిద్ధించు నెడల నాయీ నీరసపుమాటలను గవివైన నీవు రసపుష్టిఁ గలిగించి భరతదేశమున కంతకుఁ బ్రకటింతువు కాదా?

విన—తప్పకుండఁ బ్రకటింతును.

రా—ఆఁడువారియం దసత్యముగూడవచ్చునను మతములోనివాఁడ నే మో— ప్రమాణ మొనర్చును.

వి—బుధాచార్యుని పాదములతోడు

ప—మేము బౌద్ధులము కానప్పటికిని, నీ ప్రమాణము నాకు సమ్మతమే. రాజా! చూడుము. దురవస్థపాలైన స్త్రీజాతి మర్యాదను గాపాడ నెంచి రణరంగమున నిలువఁబడి పద్మావతి యనునొక యోధుడి చేత బాణముతోఁ గంట నీటితోఁ గడుపు మంటతో నిట్లు పలికినదని నీవు గెల్చినదేశములందు శిలాశాసనములు చేయింతువా? నామాటల కింత ప్రఖ్యాతి నాగౌరవముకొఱకు కాక వారీమణులకు హెచ్చరికకై కోరుచున్నానని నీవు తెలిసి కొంటివా? లేక దుర్భ్రమపడుచుంటివా?

విన—ఆఁ. ఎంతమాట—కాని నాబ్రదుకు స్థిరమైనప్పుడుకదా!

ప—అయినప్పుడే—రాజేంద్ర—నీ వాసమప్రదేశమునకు నడువుము. నేనుగూడ నిప్పుడే వచ్చెదను. నాబ్రదుకో నీబ్రదుకో యిప్పుడే తేలనై యున్నది.

విన—(తనలో) ఈకాంతను జూచి నమస్కరింప బుద్ధిపుట్టుచున్నదిగదా! ఈమెతో నెట్లు యుద్ధ మొనర్చెదనో? (ప్రకా) రాజ్ఞీమణీ! సెలవు. (నిష్క్రమించును.)

ప—చపలా! ఇటు రమ్ము.

[చపల ప్రవేశించును]

చపలా! వచ్చితివా? నేను వినయాదిత్యునితో నచటఁ బోరుచుందును. ఏదైనఁ బనివచ్చునేమో నీ విచ్చటనే నిలువఁబడి యుండుము.

చ—అమ్మా! చిత్తము.

ప—(నిష్క్రమించును.)

చ—ఈమె రౌద్రమూర్తియై రణరంగమునకుఁ బోవుచున్నది. ఈసారి నాప్రాణప్రియుని జంపునేమో— అయ్యయ్యో! నేనిప్పుడు నాభర్త కేమైన సాహాయ్య మొనర్చినయెడల విశ్వాస

ఘాతుకత యగునుగాదా? నావెఱ్ఱి కానినాసాహాయ్య మాతఁడంగీకరించునా? ఎందులకు నక్కఱకురాని యీపణిని సర్వాంగకముగా వదలిపెట్టవలయునన్నబుద్ధి నాకుఁ బుట్ట దేమి? నిరాకరించి నన్నవమానించినను గాసంత యుసుకుఁబోతుతనమైనఁ గలుగ దేమి? తొంగిచిపాలవైచినను జీను జిలాబిపళ్లెరము ను జేసినట్లు నిరాకరించినను నే నాతనివలపునే యపేక్షించుచున్నాను అనిర్వాచ్యమైన యొకశక్తి నన్నాతనిమీఁదికి గెంటుచుండ నే నేమిచేయఁగలను? ఆతని ననవలసినమాటలన్నియు నాడితిని. ఆతనికి నాపై దయరానప్పుడు నే నేమిచేయఁగలను? నేను రాజును వలచితి ననుసంగతి మహారాణి యెఱుఁగనేయెఱుఁగదు—ఆమెతో నిప్పుడు చెప్పినవిని యోగమేమున్నది? వెల్లడిపఱుటతక్క లాభము లేదు. ఈమంట యేదో నామనస్సులోనే మండి నన్ను దహింపఁజేయవలసినదే కాని యింతకంటె వేఱుగతి లేదు. వా రక్కడ జయమో జయమో యని బాణము లెగయుచుండ నే నిక్కడ మగఁడో మగఁడో యని చేతులు నులుముకొనుచున్నాను. ఈప్రపంచమున నెవరిదేవులాట వారిది—కాని అమ్మయ్యో! వినయాదిత్యుఁడు నేలపైఁ బడినాఁడు. నేను బోవుదునా! (ముందునకుఁ బోయి) అక్కఱలేదు. వెంటనే లేచి విల్లు చేతఁబట్టుకొని యుద్ధ మొనర్చుచున్నాఁడు. ఇఁక భయములేదు. ఆహాహా! మహారాణి యెంతభయంకరముగఁ బోరుచున్నది! కాని, అయ్యో— అదియేమి? ఆమెనుదిటికిఁ దెబ్బతగిలినదికాఁబోలు! అమ్మ. అమ్మా. వచ్చుచున్నాను.

(ముందునకుఁబోయి పట్టుకొనఁ బోవును.)

[పద్మావతి నుదిటిరక్తమ్ముతోఁ బ్రవేశించును.]

ప — వలదు వలదు. దూరముగఁ బొమ్ము. నాశరసంధానమునకే కాదు. రాకుము. వీఁడే వినయాదిత్యుఁడు? రాజా! రమ్ము. రమ్ము. - ఇన్నిసారి యమపురి కంపుదును గాచికో — (ముందునకుఁ బరుగెత్తును)

చ — అమ్మా! నుదుట దెబ్బ తగిలినది. రక్తము కాఱుచున్నది. తొందర లేదు. రవంతశాంతించి పోవచ్చును.

ప — నాకు దెబ్బ తగులలేదు. ఏఁడీ రాజు? నన్నేల యడ్డపెట్టెదవు? రాజా! వచ్చుచున్నాను. జాగ్రత్త. (ముందునకుఁ బోవును.)

చ — అమ్మా! మీకు దెబ్బచే దిగ్భ్రమము కలిగినది. వినయాదిత్యుఁడు మీముందువైపున లేఁడు. వెనుకప్రక్క నున్నాఁడు.

ప — నావెనుకప్రక్క యెక్కడనో నా కావైపునకు దారి చూపుము.

చ — అమ్మా! అటు అటు- (త్రిప్పును.)

ప — హాహా! చంపెదను. చంపెదను. (పరుగెత్తును)

చ — అయ్యయ్యో! నాపట్టు తప్పించుకొని యిట్టె పరుగెత్తినది.

[నేపథ్యమున]

ఆహా! ఏమి యీరౌద్రస్వరూపము! కాళికాదేవియా? రణదేవతయా? నోటివెంట మంటలు వచ్చుచున్నవే — హా హా!

[మఱియొకరవమున] ఇదిగో- ఈదెబ్బ వహావ్వా- అయినదా?

[నేపథ్యమున]

[మఱియొకరవమున] హాహా హాహా! బుద్ధాచార్యా! నమస్తే.

చ — అయ్యయ్యో! నాభర్తకు బాణము భుజముపై గుచ్చుకొనినది. అయ్యయ్యో- ఇఁక నేమున్నది! ఇఁక నేమున్నది? నేనాతనిఁ గలసికొందును. (ముందునకుఁ బోవును.)

[విజయాదిత్యుఁడు ప్రవేశించును.]

వి—అన్నియుఁ దిరుగుచున్నవి. ఈరక్తసముద్రమున నన్నియు నీఁదుచున్నవి.

—మహారాజా! కన్నులు మూసికొనుము.

వి—(కన్నులు మూసికొని) వహ్వా! కాంతాశిరోమణీ! గెల్చిన నిన్నే గెలువవలయును. చచ్చిన నీచేతనే చావవలయును.

ప—(ప్రవేశించి) చపలా! మహారాజునకు విసరుము. ఆయువుపట్టున నాతనికి దెబ్బ తగులలేదు; కావునఁ బ్రాణభయము లేదు.

విన—నా కెవ్వరును విసరనక్కఱలేదు. నే నిప్పుడు కొంత స్థిమితత నొందియున్నాను.

ప—రవంతసేపు సేదతీర్చుకొనుము.

విన—అక్కఱలేదు. (లేచి) నారీమణీ! ధనుర్విద్యలో గట్టివాఁడ నను గర్వము నీమూలమునఁ బరిహరింపఁబడినది.

ప—ఏదీ? జయాపజయము లింకఁ దేలనిదే! నే నొకసారి గాటముగాఁ గొట్టఁబడితిని. నీ వొకసారి కొట్టఁబడితివి. ఇంతమాత్రమున నీగర్వపరిహరణమునకుఁ గారణ మేది? ఇట్లు మనము సాయంకాలమువఱకుఁ బోరాడినను నేను గెలువను. నీవు గెలువవు. అందుచే నే నొక్కమాట చెప్పెదను విందువా?

వి—అభ్యంతర మేమి?

ప—చాపయుద్ధము మానివైచి మనము బల్లెములతోఁ బోరాడుదము. ఒక్కత్రుటికాలములో నేదియో యొకటి తేలును.

చ—(అప) రాజా! ఒప్పుకొనకుము. ఆమె కుంతయుద్ధమున మహానిపుణ. భీమునకు గద యెట్లో యర్జునునకు గాండీవ మెట్లో యామెకు బల్లె మట్టిది. నీమృతి నిశ్చయము- నిశ్చయము.

ప—మహారాజా! ఏమి యాలోచించుచున్నావు?

విన—యుద్ధమునకుఁ బిల్చినప్పుడు వెనుదీయుట క్షాత్రధర్మము గాదు.

ప—చపలా! రెండుబల్లెములను దెమ్ము.

చ—నా కేమో కాని కాళులు వణఁకుచున్నవి. నన్ను క్షమింపుఁడు.

ప—సేవకా! రెండుబల్లెములఁ దెమ్ము.

[నేపథ్యమున] చిత్తము.

చ—(అప) అమ్మా! భల్లవిద్యలో మీ కీనడుమ నభ్యాసము లేదు. గుఱి తప్పిపోవునేమో? ఏల సాహసింతురు? అమ్మా! నాపార్థనవిని యుద్ధము మానుఁడు.

[సేవకుఁడు బల్లెములఁ దెచ్చి యొసఁగి నిష్క్రమించును]

ప—(కొంత సంతసించి) రాజా! నీ కేది కావలయునో కోరుకొనుము.

విన—నీయిష్టమైనదాని నొసఁగుము.

ప—(తిరిగి చూచి.) చపలా! నీ వాపక్షి సంపుము. రాజా లేచి సిద్ధముగ నుండుము.

విన—(అట్లు చేయుచు.) ఇద్దఱు నొకరి కొకరు పొడుచుకొనుటకు సిద్ధముగ నుందురు)

ప—చపలా! ఒకటి—రెండు—మూఁడనుము. మూఁడని నీ వను నోడనే మేము పొడుచుకొందుము.

చ—ఒకటి—రెండు—(వారియిద్దఱి నడుమకు వచ్చి) హర ఓం హర హర మహాదేవ శంభూ—మూఁడు. (రాజును రాణియుఁ దెల్లఁబోయి నిలువఁబడియుందురు)

చ—విక్రమాదిత్యమహారాజా! పొడువక యూరకుంటి వేల? పిఱికివైనయెడలఁ గానిమ్ము. నన్నుఁ జంపకుండనే మా రాణిని జంప దలఁచితి వేమి? అది నీతర మగునా? నీతరము కాదు సరే కదా! నీకాశ్మీరదేశము నెత్తిమీఁద నున్న కైలాసము నెత్తిమీఁద నున్న యీశ్వరుఁడు త్రిశూలముతో వచ్చినను నాప్రాణ

ముండఁగా మారాణి చెవియందలి శిరీషకుసుమములో నొక్క కేసరమైనఁ గదల్పఁగలఁడా? మారాణికి నుదిటిమీఁద దెబ్బ తగిలినప్పుడే నేను నీశిరశ్ఛేదనమును జేయుట కుద్యమించితిని. కొంచెపుదెబ్బ యగుటచేతను మారాణి యంగీకరింపక పోవు టచేతను నన్నప్పు డూరకుంటిని. మహాప్రభువు లగువారు బుద్ధి ప్రకటనమునకుఁ జతురంగఖేలన మాడుకొనువప్పుడు శౌర్య ప్రకటనమునకు ధనుర్యుద్ధము రవంతసేపాడుకొనినప్పుడును నే నింతవఱ కూరకుంటిని గాని మీ రొకరినొకరు సామాన్య భటులవలెఁ జంపుకొనుటకు సిద్ధమైనప్పుడు నే నూరకుందునా? ఎట్టిబలవంతులను దింపకుము. నన్నుఁ బొమ్మనకుము. అమ్మా! నీజన్మ మింతటితో సరి.

వ——చపలా! నావిజయమునఁ గడ్డువచ్చి నన్నిట్లవమానింతువా? పో. అవలికిఁ బో.

చ——నీకింజయముమీఁద కడ్డురాలేదమ్మా—— నీసీచదాసియే కాశ్మీరదేశ చక్రవర్తిని భల్లయుద్ధమున గెల్చెనని వెల్లడించి నీవిజయమును మనసార్థ ప్రభువనములఁ బ్రకటించుటకే నే నిట్లు చేసితిని. నిన్నవమానించుటకుఁ గాక బహుభంగుల బహుమానించుటకే నే నిట్లు చేసితిని.

వ——నన్ను నీవు బహుమానింపనక్కఱలేదు. నే నీమహారాజుతో యుద్ధమొనర్చెదను. నేను నీసాహాయ్యమును గాని యభ్యంతరమును గాని సహించుదానను గాను. నే నీతనితో ద్వంద్వయుద్ధమొనర్తు నని యిచ్చినమాట చెల్లించుకొన వలదా——నీవు పో——

చ——ఆమాటప్రకారమే కాదా యింటితో ద్వంద్వయుద్ధము జరిగినది. తిరుగ యుద్ధ మెందులకు? ఈభల్లయుద్ధ మనవసరముగ నవాంతరముగ వచ్చినది. మొదట నీమహారాజు రాయబారిచేఁ

బంపిన లఘువాక్యములవలన స్త్రీలపక్షమున నాకు [illegible] గోపము కలిగినది. ఆకోపమును దీర్చుకొన [illegible] తిరుగ విడిచితివి. అంతటితో వైరము మాఁగిపోవలసినది. తరువాత జరిగినయుద్ధమున మీసేనాపతిని వారు పట్టుకొనిరి. వారిమంత్రిని మీరు పట్టుకొంటిరి. అనగ మనకొ[illegible] లాగికొనినారు, వారిబుద్ధిని మన మనవారలాగికొంటిమి. అంతటి తోనైన యుద్ధము మాఁగిపోవలసినది. అటుపైని [illegible] ముగ మీవింటియుద్ధము కలిగినది. ఆతనిచేతికి [illegible] డే నీవు మఱియొక్కవ్రేటుచే నాతనిఁ జంపియుండవలసినది— చంపుట నీకిష్టముకాక కదా యూరకుంటివి? ఆతఁడు నిన్ను నుదుటఁ గొట్టినాఁడు, నీ వాతని బాహువునఁ గొట్టితివి. ఇద్దఱు సమముగా విద్యను బ్రకటించిరి. కావలసినది పరాక్రమప్రకటనము కాని ప్రాణహరణము కాదే! అంతటితోనైన యుద్ధ మాఁగిపోవలసినది కాదా? అది మూఁడవసారి; ఇఁక యుద్ధము పెంచుట బుద్ధిహీనత—అమ్మా! యుద్ధము కేవలము జూదమువంటిది. మూఁడుపందెము లైనవి. అదృష్టదేవతను మూఁడు సారులకంటె నెక్కువ పరీక్షింపఁ దగదు. అయినను నీవే యీ భల్లయుద్ధమును గల్పించితివి. భల్లములఁ డెమ్మని నీవు నన్నుఁ గోరఁగ నే నంగీకరింపలేదు. అమ్మా! నీ విఁక యుద్ధమొనర్పఁ దగదు. యుద్ధమొనర్చుటకు మీ కంతమహావాంఛ యుండెనా కానిమ్ము. కాని నన్నుఁ జంపినతరువాతమాత్రము యుద్ధమొనర్పవలసినది. నేను జచ్చినపిమ్మటఁ గొంతసేపు విచారించి నాయొడలు పూర్తిగాఁ జల్లఁబడినట్లు నిశ్చయపఱచుకొన్న తరువాతే యుద్ధ మారంభింపవలయును. ఎందుల [illegible]

చెప్పనా ? నీమాత్రిపు వేడి నాశరీరమందు నిల్చియున్నను, నే నెగిరి నిరాబల్లెముల కష్టతలుంట నిశ్చయము.

—నసలా ! నీ కంత పట్టెందులకు ?

చ—(అపవారించి) అమ్మా ! అడుగకుండనే చెప్పవలసియుండఁగా నడిగినతరువాత మానుదునా ? నాది తప్పుపనిలోఁ బట్టు కాదు- న్యాయమందు దీక్ష. మీరు కొంతకాలమునుండి యెంత సాధనము లేకుండనున్నారు. మీ రెంతచాకచక్యముకలవారై య్యును నెటుపోయి యెటువచ్చునో!.మీరు యోగినులవలెఁ గాలక్షేపము చేయుచున్నారు. స్త్రీల యున్నతదశ నపేక్షించి మీ రీరాజ్యమును బాలించుచున్నారు. మీరు లేకున్న యెడల స్త్రీరాజ్యపుగతి మాట యటుండుఁడు. స్త్రీల గతి మాట యేమి ? ఎన్ని కోట్లస్త్రీల యభ్యుదయము మీక్షేమమున నిమిడి యున్నదో యోజించుకొంటిరా ? ఇంతకుఁ బ్రాణము పోఁగొట్టుకొనవలసిన మహావసర మేమి వచ్చినది? ఈ పాపము మీకంటకుండ నిమ్ముగా గాపాడుట నావిధి. నే నిందున నెంతపట్టుపట్టినను దప్పులేదు. అదిగాక మీరు వైరాగ్యసంపన్నలే- భవవాంఛాదూరలే- కాంతాదశాభివృద్ధివాంఛ తక్క- నేవాంఛయు మీకు లేదే—అట్టిచో నీమహారాజును జంపవలయుననికాని యాతనిచేఁ జావవలయుననికాని దుష్టమైన సంకల్ప మేమిటులకు ? ఇది తప్పులన్నిటిలోఁ దప్పు. మీపట్టు మీరు విడిచి మిమ్ము రక్షించుకొని కాంతాలోకమును రక్షింపవలయును.

—అలెఁ జేయుదునో!

చ—ఆతనితో నేను మాటలాడుదును. (అప) నేనిట్టు లడ్డురాకుండు నెడల నీ పీనుఁగ కి వైతరణి దాటుచుండుడుపు. సామాన్య జీవులు వైతరణిని బడవవినమునఁగాని దాటరని చెప్పుదురు కాని

మా రాణిగారి బల్లెపుఁబోటు నిన్నుఁ బనినిముసములలో నే యక్కడ కెగురఁగొట్టఁగలదు. నీప్రాణము నేను గాపాడినదనని చెప్పినట్లు కాపాడితినా? ప్రాణప్రియా! నీ విక్కడ నెందులకు? క్షత్రియుఁగఁ గాక్షత్రియునకుఁ గాయున్న ఇంక నిషప్రియ ధర్మమునకైన కష్టమున్నది కాని ము [illegible] [illegible] కష్టు లేదు. నీవిచ్చుటకు వచ్చినవేగ [illegible]. మా స్త్రీలు [illegible] కాన బడకపోవుటచే [illegible] గుచున్నారు. సేనాధిపతి తెచ్చియోపోయినా [illegible] బద్ధులైయున్నారు. [illegible] [illegible] లేదు [illegible] [illegible] దరి [illegible] మహాచక్రవర్తి స్త్రీచేఁ జచ్చినా [illegible] యప్రియ [illegible] తేనగ నేల విముక్తుఁడు?

విన— ఆహాట కేమి లే! ఎవ రెవరిచేఁ జత్తురో యొకరు చెప్పఁగలరా? కాని [illegible] చెప్పుట నా [illegible] [illegible] గినపిటయుద్ధమున నామె మహాపరాక్రమను [illegible] [illegible] కే దెలిసినది. మిక్కిలి సంతోషించితిని.

పప— నీవు పరమయోగ్యుఁడ వని పరాక్రమము [illegible] మిగుల సంతోషించుచున్నది. మీరు సఖ్యము [illegible] సర్వ [illegible] ము కాదా?

విన— నా కభ్యంతరము లేదు.

చ— అమ్మా! మీ సఖ్యమును మహారాజ [illegible] చుచున్నారు.

ప— సంతోషమే. (ముందునకు వచ్చును.)

విన— రాజ్ఞీమణీ! నేను స్త్రీలనుగూర్చి రాయబారమునఁ బలికిన మాటలు మన్నింపుఁడని యిదివఱకే యంటిని. ఇప్పుడు [illegible] కోరుచున్నాను.

ఉ—చెవులు పవిత్రములగునట్లు నీయోగ్యతనుగూర్చి వినియుంటిని నీపరాక్రమమును బరీక్షించి పరమానందభరిత నైతిని నన్ను నీ మిత్రగణములోఁ జేర్చుకొనినందులకుఁ గృతార్థ నైతిని.

చ—ఇట్టి యత్యంతసుఖావసరమున నేవైన శుభము లాచరించుట యుంచిది కావున, దుర్గమ్మపెండ్లి మందాకినమ్మపెండ్లి యిచ్చట మీారు జరిగించెదరుగాక!

వ—దుర్గ వెడలిపోయినది కాదా? మంధాకిని దామోదరశర్మను బెండ్లి చేసికొనునా?

చ—అతఁడుదానికి మగవాఁడు వసఁగఁ జేదా అమ్మా!

వ—ఇష్టమైనయెడల నటులే కావచ్చును. కాని దుర్గ యెక్కడ నున్నది!

చ—అదె యుద్భటభట్టుతోఁ దనయింటఁ బ్రచ్ఛన్నస్థలమున నున్నది.

వి—అల్లాగా! సేవకా! నీవు దుర్గయింటికిఁ బోయి యోద్ధము నిలుపై నదనియు నీకోరికప్రకారము జరిగింతు ననియు నే నంటి నని చెప్పి దుర్గను దానిభర్త నుద్భటభట్టు నిటకుఁ దీసికొని రమ్ము.

[నేపథ్యమున]చిత్తము.

విన—చపలా! దామోదరశర్మ వివాహమున కంగీకరించినాఁడా?

చప—మహారాజా! అతఁడు మగవాఁడు.

[దుర్గ—ఉద్భ—ప్రవేశింతురు.]

ఉద్భ—మహారాజా! నమస్కారము. క్షమింపవలెను.

విన—ఉద్భటభట్టా! తుద కిట్లు చేసితివా?

ఉ—సీ. కమ్రకవితాసమర్థతఁ గరుణతోడ
నా కొసంగిన బుద్ధవిజ్ఞానమూర్తి

యిట్టిచాపల్యమును గూడ నే నిచ్చినాఁడు
శ్రీమహారాజ! నే నేమి చేయఁగలను ?

చ—సిగ్గుమాలినవాఁడా! సన్న్యాసియైన బుద్ధదేవుఁడు నీకుఁ జాపల్య మిచ్చినాఁడా?

వ—దుర్గా! సిగ్గుపడనక్కఱలేదు. దగ్గఱగ రమ్ము.

చ—అమ్మా! పెండ్లికూఁతురు గాదా? దాసి పట్టుకొనితీసికొనివచ్చిన నుగాని రాదమ్మా! (దుర్గనుబట్టుకొని) అమ్మా! ఇంతకాలము నుండి నేర్చిన యుద్ధతంత్ర మొక్కటియు సమయమునకు నాకేరఁగొట్టితివా? నిన్న నీసరికిఁ గోటచుట్టు పరగడలుదొక్కినదాన నీవు కదా! ఇంతలో నీముద్దరాలితన మెక్కడవచ్చినదమ్మా?

దు—అమ్మా! నమస్కారము.

వ—కళ్యాణమస్తు.

[నేపథ్యమున]

మందాకినమ్మతో దామోదరశర్మవచ్చుచున్నాఁడు.

మం—రాజ్ఞీవతంసమా! నమస్కారము.

వ—మందాకినీ! నన్ను వదలిపోవుదువా?

మం—అమ్మా! దామోదరశర్మను బంధించి చపల నాయొద్దకుఁ బంపినది— అందుచేత—

చ—పంపితిని గాని నీ వతనితో గుటగుట లాడుచుంటివా?

మం—అమ్మా! అయిన దేదో యైనది. ఆఱునెల లట యేఁడునెల లుందును.

చ—మిగిలినయాఱునెలలపాపముమాత్రము రాణిగారి కెందులకు?

వ—దామోదరశర్మా! సందేహింపనక్కఱలేదు. దగ్గఱకు రమ్ము.

చ—(అప) సిగ్గుచేటుగదయ్యా! నేను దిరుగ లెంపకాయ కొట్టుదు నేమో యనుభయముచే సంశయించుచున్నాఁడు.

దా—మహారాజా! నమస్కరించుచున్నాను.

వి—మంత్రీ! నీవు నన్ను రాణిగారి కారాబంధమునుండి తప్పించిన పుణ్యాత్ముఁడవు. నీయభీష్టమును నే నభ్యంతర పెట్టుదునా? రాజ్ఞీమణీ! మీతో యుద్ధము మా కిట్లు పరిణమించినది.

చ—ఇంతకంటె నెట్లనుకొంటివయ్యా!

వ—యుద్ధమున మీకుజయము కలుగలేదని సందేహ మక్కఱలేదు. మాపిల్లలను మీతోఁ దీసికొనిపోవుచుండుటచే మీకే జయమని భావింపవలయును.

వి—జయమున కేమి యపజయమున కేమి కాని, నీవంటికాంతాచూడామణిని జూచుటచే నాజన్మము కృతార్థ మైనది.

వ—మహారాజదర్శనమున నేనుగూడ నట్లే భావించుచున్నాను.

విద—గీ. వసుధ నెందఱో నన్నుఁబోలు । ప్రభులు కలరు
కన్యా! నీవంటి రాజ్ఞీవ । తంస మొకతె
యైన నుండఁగావచ్చును । గాని జగతి
నింతదాసినిమాత్రిమీ । క్షింపలేదు.

చ—(అప) ధనమీయలేని కృపణప్రభువు లర్థులకు బిరుదము లిచ్చినట్లు నా కీయఁదగిన దేదో యీయలేక వ్యర్థమైన యోగ్యతా పత్రిక నిచ్చితివా. నీవే తీసికో.

వ—మహారాజా! శుభము లాలసింపనేల? త్వరగఁ గల్యాణమండపములోనికిఁ బోవుదము. సకలవైభవములతోఁ గల్యాణములు జరుగునట్లు భగవంతుఁ డనుగ్రహించునుగాక!

చె—ఊరిలోవారు కాక కోటలోపట్టునకు మూఁడువేలముత్తైదువలు మంగళపుటారతిపళ్ళెరములయొద్ద సిద్ధపడినప్పు డింతకంటె సౌభాగ్యము మఱియొకటి యేమున్నది.

వ—ఇప్పు డిక్కడఁ గావలసిన దేదియు లేదు గదా !

వి—ఏమియు లేదు. అయిన నిట్లు, కావలయును.

గీ. ధరణి యీతిబాధలు లేక । తనరుఁగాక
ప్రజల యన్యోన్యవైరముల్ । పాయుఁగాక
కవిత రాజపోషణమునఁ । గ్రాలుఁగాక
నీతిపాలనమున రాజు । నెగడుఁగాక.

అంది—తథాస్తు.

ఇది షష్ఠాంకము॥ సర్వము
సంపూర్ణము.



సాక్షి

అచ్చుపడి సిద్ధముగ నున్నది ! కొలది ప్రతులు మాత్రమే గలవు !!

ఇదియొక యపూర్వగ్రంథరాజము. కథ కాదు, ప్రబంధము కాదు, నవల యంతకన్న కాదు. తెలుగుభాషలో నిదివఱ కెన్నడు నిట్టిగ్రంథరాజముం జూచియుండరు. జంఘాలశాస్త్రి, కాలాచార్యులు, బొఱ్ఱయ్యసెట్టి, వాణీదాసుడు, సాక్షి అను నలుగురు సంఘము. ఈసంఘముచే చర్చింపబడు విషయములు బహు చమత్కారముగ, మనోహరముగ, హృదయానందకరముగ నుండును. మొదటినుండి చివరవఱకును కడుపు చెక్కలగునట్టుల నవ్వు వచ్చుచుండును. మనోహరమును ప్రౌఢగంభీరమునగు శైలి. చదువుచున్నంతటను విద్యార్థుల కింతకన్న నుపయోగకరమగు గ్రంథము లేదు. జంఘాలశాస్త్రి యుపన్యాసధోరణి [illegible] దాసు బంధురప్రబంధరచనాశక్తి, కాలాచార్యుల రచనానైపుణి, సాక్షి విషయనివేదనావైఖరి, అభిప్రాయసమంజసత చదువదగినవి. ఒకయెడ సంభాషణచాతుర్యము—ఇంకొకయెడ పాత్రవిలసనవైఖరి, మఱియొకయెడ అపూర్వవర్ణనాగాంభీర్యము చదువరుల కెంతయో సంతసమొసంగును. ఆంధ్రపత్రిక సారస్వతానుబంధమునందలి "సాక్షి" సాదరముగ, సామోదముగ, [illegible] యందలి యపూర్వభావకల్పనాచమత్కా[illegible] ర్యము, ఆ[illegible] ఆహ్లాదజనకమైన [illegible] నందించు ఆంధ్రలోకము, జంఘాలశా[illegible] యెడల పొందెడి పరితాపము వర్ణనాతీత[illegible] వాఙ్మయమునకు నవీనము. నానావిషయ[illegible] డిన వ్యాసములు ఈవ్యాసములు [illegible] [illegible] పికలుగద్దు. ఒక [illegible]